# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

A Literary Magazine fro
The Telugu Fine Arts Society Inc.

తెలుగు కళా సమితి వారి
సారస్వత మాస పత్రిక




పాఠకులకు

శివరాత్రి మరియు హోలీ

శుభాకాంక్షలు





పద్మశ్రీ గ్రహీత
శ్రీ యస్.వి రామారావు
గారికి అభినందనలు


Visit TFAS Home Page http://www.tfas.net ✿ February 2001 – March 2001


[redacted]

Bulk Rate
US Postage
PAID
[redacted]

Address Correction Requested

# ABSON IMPORTS, INC.

1628 Oak Tree Road, Suite #4
Edison, NJ 08820 (opp. Burger King)

TEL: (732) 205-1515; FAX: (732) 205-1516

email: absil@aol.com

On other days by appointment only

నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన

మా షోరూమును సందర్శించండి

మీ సలహాలు మాకు అత్యంత ప్రీతికరం

**We carry Freshwater Pearls, Coral, Goldstone, Jade & Semi-Precious Beads, Readymade Semi-Precious Stone Necklaces ... and much, much more! You are invited to come and visit our new showroom and**

## TAKE ADVANTAGE OF OUR GOOD QUALITY & PRICES

*On Other Days By Appointment Only*





1096/997

## From the Presdident: Feb. - Mar. 2001

తెలుగుజ్యోతి పాఠకులకు,

నమస్కారములు. ప్రపంచ తెలుగు సమాఖ్యవారి చతుర్థ తెలుగు మహాసభలు డిసెంబరు 27,28,29 తేదీలలో విశాఖపట్టణంలో అత్యంత వైభవముగా జరిగినవి. సారస్వత సదస్సులు, సాంస్కృతిక కార్యక్రమములు మన తానాసభలవలె నున్నప్పటికీ, రాజకీయ ప్రభావం హెచ్చుగా ఉన్నదని ప్రాతికేయుల విమర్శ. ఫ్రాన్సు, మలేషియా, అమెరికా, మారిషస్ తీరాలనుండి తరలివచ్చిన ప్రవాసాంధ్రులందరూ వివాహభోజనంకన్నా గొప్పస్థాయిలో వున్నదని ఆంధ్రభోజనమును ప్రశంసించారు. విశాఖపట్టణపు వింతసోయగాలను చూచి అతిథులందరూ అచ్చెరువొందారు.

తెకస సభ్యులు శ్రీ గుత్తి వరప్రసాదరావు, శ్రీ మతి పార్వతి కుమారుడు చి. శ్రీ నివాస ప్రసాద్ విశాఖలోనూ, రవీంద్రభారతిలోనూ చేసిన కూచిపూడి నాట్య ప్రదర్శన అద్భుతంగా ఉండి ప్రేక్షకులనాకట్టుకున్నది. శ్రీ కలశపూడి శ్రీ నివాసరావు, వసుంధరల పుత్రిక చి. భారతి విశాఖలోని కళాభారతి ప్రాంగణంలో కూచిపూడి నృత్య రంగప్రవేశముచేసి శహభాష్ అనిపించుకునింది. అమెరికా ఆంధ్రుల సంస్కృతి ప్రతీకలైన చిరంజీవులిద్దరికీ తె.క.స. అభినందనలను తెలుపుతున్నది.

ప్రముఖ గాయని రాజాలక్ష్మి పురస్కార గ్రహీత శ్రీ మతి భానుమతీ రామకృష్ణ గారికి పద్మభూషణం ఇచ్చి గౌరవించారు. అలాగే మన చికాగోలోని ప్రఖ్యాత చిత్రకారుడు శ్రీ యస్. వి. రామారావు గారికి పద్మశ్రీ బిరుదు నిచ్చారు.

పోయిన సంవత్సరం వచ్చిన ఒరిస్సా వరదల భయానకదృశ్యాలు మరుగున పడకముందే యిప్పుడు గుజరాతులోని భూకంపపు విధ్వంసాలు. అమెరికాలోనున్న మన తెలుగువారందరూ సోదరభావంతో ముందంజవేసి శక్తికొలదీ విరాళాలు అందజేయడం గర్వకారణం. తె.క.స. 1500 డాలర్ల విరాళాలు సేకరించగా, శ్రీ సీతల రామకృష్ణ ద్వారా మరో మ్యాచింగ్ గ్రాంట్‌తో మొత్తం మూడువేల డాలర్లు రొక్కం భూకంపబధితులకందజేయడమైనది.

జనవరి 14వ తేదీన పిల్లలకని నిర్వహించిన తెకస సంక్రాంతి కార్యక్రమం జయప్రదమైనా పండుగరోజున బంధుమిత్రుల సమక్షంలో భోగిపళ్ళుపోసి, బొమ్మలకొలువులతోనూ, గుడి పూజలతోనూ అలసిపోయిన అమ్మలక్కలెందరో కార్యక్రమమునకు రాలేకపోయినందుకు విచారించిరి. అనాలోచితంగా పండుగరోజున తెకస కార్యక్రమం నిర్ణయించడం మా కార్యవర్గం చేసిన పొరపాటు. మున్ముందు యిటువంటివి జరగకుండా జాగ్రత్త వహించగలం.

మార్చి 10వ తేదీన బ్రిడ్జివాటర్ దేవాలయం, తెలుగు సాంస్కృతిక కేంద్రమువారి తె.కస. సంగీతమూర్తిత్రయ దినోత్సవం జరుగనున్నది. దాదాపు యిరవై సంవత్సరాలు అవిరామంగా ఈ ఉత్సవాన్ని నిర్వహించిన శ్రీ మతి ప్రభారఘునాథ్‌గారు విరామం కోరగా, తెకస వారి అభ్యర్థన నంగీకరించి ఈ సంవత్సరం సంగీతకార్యక్రమ నిర్వహణ బాధ్యతను శ్రీ మతి కౌతా సీమంతినిగారు స్వీకరించి కార్యక్రమవిధానంలో చేసిన మార్పుల మూలంగా ఈ సంవత్సరం మూర్తిత్రయదినోత్సవం మరింతగా రంజిల్లగలదని ఆశిస్తున్నాము.

తెకస ఉగాది కార్యక్రమం ఏప్రిల్ 7వతేదీన నిర్ణయించడమైనది. తెలగువారి ఏకత్వంలో భిన్నత్వానికి నిదర్శనగా అదేరోజున డెలవేర్‌వ్యాలీ తెలుగువారు కూడ ఉగాది కార్యక్రమం జరుపనున్నారు. మున్ముందుగా వారు ఏప్రిల్ 28వ తేదీ యని నిర్ణయించిరి. అదేరోజున హోలీ పండుగ సంబరాలు జరుపుతున్నారనీ, దానికి ముందువారం స్థానిక సభ్యుల జన్మదినోత్సవమనీ తేదీని మార్చి ఏప్రిల్ 7వ తేదీనని నిర్ణయించిరి. సోదర సంస్థ తెకస వారి కార్యక్రమం కన్నా మిగతాకార్యక్రమాలకు విలువనివ్వడం గమనించదగ్గవిషయం. గతంలో డెలవేర్ వారి కార్యక్రమములకన్నింటికీ తెకస సభ్యులు చేదోడు వాదోడుగా నిలబడి సాయపడడమేగాక, వారి కార్యక్రమపూరణకే పెక్కుమార్లు తెకస నాటికలు ప్రదర్శించడం కూడ సభ్యులందరికీ విదితమే.

దీపావళి కార్యక్రమంతోల జరిగిన పొరబాట్లన్నింటినీ సవరించి చక్కని విందుభోజనంతో బాటు, అతి చక్కని సాంస్కృతిక కార్యక్రమం రూపకల్పనచేసి మీ ముందుంచబోతున్నాము. ఈ కార్యక్రమాలన్నీ మీ కొరకు - మన సభ్యులకొరకు కష్టించి సమకూర్చడం మావంతు - ఆనందించడం మీ వంతు. మీ ఆనందాన్ని చూచి గర్వించడమే మాకు మిగిలే తృప్తి. తప్పక మీరందరూ వీలుచేసుకొని వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాము.

ఈ సంవత్సరం న్యూయియర్‌డే ఇండియాలో గడిపాను. అమెరికాలో షాంపైన్ టోస్ట్ చేసినట్లు, డిసెంబరు 31వ తేదీన అర్థరాత్రి కేకులు తరగడం ఇండియాలో కూడా రివాజని యిపుడే తెలుసుకున్నాను. వైకుంఠ ఏకాదశి రోజున అనుకోనివిధంగా తిరుమల వేంకటేశ్వరున్ని దర్శించాను. రంగురంగుల దీపాలతో, పూలతో గుడిప్రాకారములన్నీ దేదీప్యమానంగా అలంకరించారు. వైకుంఠ ఏకాదశి అని, నూతన సంవత్సర శుభాకాంక్షలు అని వ్రాశారు. లోపలి ప్రాంగణంలో ''Season's Greetings" అనీ, లోపల "Happy New Year 2001" అనీ వ్రాశారు. ప్రాచీనుడు సనాతనధర్మస్వరూపుడైన వేంకటేశ్వరునికీ పాశ్చాత్యపోకడలా ఆంగ్ల సంవత్సరాదికీ వున్న సంబంధం తెలియక ముందుగా ఆశ్చర్యపోయినా, అమెరికా వచ్చిన అంతర్యామి కదా, పశ్చిమ సాంప్రదాయాలన్నీ వంటబట్టినవని సర్దుకున్నాను.

అమెరికాలో పుట్టిన మా అమ్మాయి, "I love you mom" అంటూ వాలెన్టైన్ గ్రీటింగు పంపింది. ప్రక్కింటి స్నేహితురాలు ఎర్రగులాబీ నిచ్చింది. కానీ భారతంలో యువతరం 'లవర్స్‌డే' అంటూ వాలెన్టైన్ దినం వేలంవెర్రిగా జరుపుకొంటున్నారు. తెలిసీ తెలియని అయోమయులివేనేమో!

ఆంధ్రదేశంలో లోపించిన ఆంధ్రత్వం ప్రవాసాంధ్రులందరికీ నేడు కొట్టవచ్చినట్లు కనిపిస్తుంది. పిల్లలెవ్వరికీ తెలుగు చదువను, రాయను చేతకాదు. కన్నతల్లిని మాతృభాషలో పిలిచేందుకు నోచుకోని ప్రారబ్ధం వారిది. ఉచ్ఛారణలోపంతో ఇండియన్ ఇంగ్లీషు ముక్కలను అవసరానికి వాడుకుంటూ, తెలుగులాంటి మరోభాష వినిపిస్తారు. అమెరికాలోని పిల్లలే నయం. అమెరికన్ ఇంగ్లీషు కలిసిన తెలుగు మాట్లాడుతున్నారు. ఆంధ్రదేశంలో పుట్టి 'అమ్మా' అనేముందు అమెరికా అంటున్నారు. అమెరికా వెళ్ళేవారికి తెలుగుభాష అనవసరమని వారి అపోహ. అలాగని షేక్స్పియర్ నవలు చదవరు. పోతనగారింట కొలువుతీరి నివాళులందుకొన్న తెలగుభారతి వీణియ తీగలు సడలి, శారదాదేవి శృతితప్పి, గతి తప్పి అపస్వరాల, అపార్థాల పాలవుతున్నది. 'ఎవరో రావాలి, నా తీగలు సవరించాలి, నా వీణను శృతి చేయాలి, నాలో రాగం పలికించాలి' అంటూ పాడుతున్న ఆ తల్లి మూగరోదన చూచి కన్నీరు కార్చాను. అజ్ఞానంతో సంస్కృతాన్ని దూరం చేసుకున్నాం. వేదవిజ్ఞానానికి దూరమైనాం. మనకంటూ ప్రత్యేకించి మిగిలినది తత్సమమైన తెలుగు భాష. తెలుగు సంస్కృతికి ప్రతిరూపం, నిర్వచనం తెలుగు భాష. అమెరికాలో తెలుగుభాషకు భవిష్యత్తు వుందానని తర్కించేముందు తెలుగుదేశంలో రెపరెపలాడుతున్న తెలుగుభాషను విధిగా కాపాడడం మన కర్తవ్యం.

... జనని.

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**

(A tax exempt and not for profit corporation)

10, Taylor Run, Holmdel, NJ 07733

# తెలుగు జ్యోతి

సంపుటి : 16 సంచిక : 9

ఫిబ్రవరి 2001 - మార్చి 2001



**Board of Trustees 2000 &2001**

**President**
*Dr. Janani Krishna*
10, Taylor Run,
Holmdel, NJ 07733
(732) 957-0404
president@tfas.net

**Vice-President**
*Mr. Neppalli Prasada Rao,*
(732) 251-8326
vicepresident@tfas.net

**Secretary**
*Mr. Patri Raghava*
16 Fela Dr.
Parlin, NJ 08859
(732) 525-3156
secretary@tfas.net

**Treasurer**
*Mr. Thoga Viswam*
826, Inman Ave,
Edison, NJ 08820
(732) 396-4860
treasurer@tfas.net

**Annual Events**
*Dr. Satyaveni Rao*
(973) 335-7671
annualevents@tfas.net

**Membership Services**
*Mr. Seethala Ramakrishna*
(609) 936-9195
membership@tfas.net

**Community Affairs**
*Mrs. Avatipalli Seetha*
(609) 275-2802
communityaffairs@tfas.net

**Youth Affairs**
*Mrs. Kasinadhuni Radha*
(973) 366-2177
youthaffairs@tfas.net

**IT Services & Special Projects**
*Mr.Chilumula ShanthiKumar*
(732) 389-3008
info@tfas.net

**Advisor**
**Mr. Dama Venkaiah**
P:(718) 762-7173
F: (732) 886-7007
vdama@aol.com



**Editor:** **Kidambi Raghunath,** 1 Woodlake Drive, Piscataway, NJ 08854
Phone: (732) 463-0876 Fax: (732) 463-1221 Email: kidambi1@aol.com



**Editorial Committee:** Dr. Murty P.Bhavaraju, Mrs. Bharati Bhavaraju, Mr. Bose Bethanapalli, Mr.Ramakrishna Chalikonda, Mr. Shanthikumar Chilumula, Dr. Prasad Chodavarapu, Dr. Janani Krishna, Mr. Diwakar Peri, Mr. Rao Potharlanka, Mrs. Prabha Raghunath, Dr. K.V.rao, Dr. Devarakonda Srinivasa Rao, Dr. Kalasapudi Srinivasa Rao, Dr. Pemmaraju Venugopala Rao, Dr. Satyam Upadrahta, Mr. Anantha Sudhaker Uppala


## మా మాట

ఈ సంవత్సరం మకుటాయమాన పద్మభూషణ్ బరుదు శ్రీ మతి భానుమతిగారికి, పిట్స్‌బర్గ్ వాస్తవ్యులు డా. సి.ఆర్. రావుగారికి, పద్మశ్రీ బిరుదు చికాగో వాస్తవ్యులు శ్రీ యస్.వి. రామారావుగారికి లభించాయి. వారికి తెలుగు జ్యోతి, తె.క.సల తరఫున అభినందనలు. గతంలో రెండు దశాబ్దాల క్రితం అమెరికాకు వలసవచ్చిన వారు ఆసుపత్రులకు ముఖ్యంగా పుట్టిన పిల్లలను చూడటానికి, ఆ పిల్లల పిల్లలను చూడటానికి వెళ్ళేవాళ్ళం. కానీ ఈ మధ్య మనవారికి కనీవిని ఎరుగని రుగ్మతలు సంభవిస్తూంటే విచారించడానికి వెళ్తున్నాం. అంటే ఒక తరం మారుతున్నదన్నమాట. ఈ తరంతో బాటు మనం అనుకున్న సంస్కృతులు స్వభావాలు కూడా మారుతున్నాయి. ఇంతవరకు ఇక్కడ పుట్టినవారిని ABCD (American Born Confused Desi), ఇప్పుడేమో ఇంకో తెగ BBCD (Bharat Born Confused Desi) తయారైంది. వీరు అమెరికాలో ఉండటమంటే మన తీరు, బొట్టు, కట్టు, భాష, సాంప్రదాయాలు అన్నీ మరిచిపోవాలని, ఇక్కడివారి అలవాట్లనే అలవరచుకోవాలనే అపోహలతో సతమతమవుతున్నారు. మొన్న మనవారింట్లో జరిగిన విందుకు ఇక్కడ పుట్టిన ప్లిల్లలు చక్కగా బొట్టుపెట్టుకుని చీరలతోనో, సల్వార్ కమీజ్, జుబ్బాలతోనో వస్తే ఈ రెండు మూడు సంవత్సరాలలో వచ్చినవారు బొట్టలనే మాటే మరచిపోయి, బాయ్స్ కట్‌తో టీషర్ట్, జీన్స్, షార్ట్స్‌తో రావటం చూస్తూంటే తమాషాగా అనిపించింది. అందులో ఒకరు వారింటిలో జరిగిన విందుకు కేవలం అమెరికన్ స్టైల్ బట్టలనే వేసుకరావాలని కోరారట! మరి వీరు BBCD లు గాక మరేమిటి? మీరేమంటారు???

ఇట్టు, మీ నేస్తం....... కిడాంబి రఘునాథ్

## విషయ సూచిక


| | |
|---|---|
| 1. అధ్యక్షుని తొలి పలుకు........ | 3 |
| 2. మామాట...... | 4 |
| 3. తె.క.స. వార్తలు ....... | 5 |
| 4. సంగీత త్రిమూర్తులు..... చల్లా సత్యవతి ............... | 8,9 |
| 5. A lover letter to New York.. Lakshman..... | 9 |
| 6. పద్మశ్రీ యస్వీ రామారావు... శారదాపూర్ణ.... | 10,11 |
| 7. అద్దంలో బింబం.. కథ.. వేదగిరి రాంబాబు..... | 14,15 |
| 8. సంస్కృతి కాలవాహినిలో... సాయిలక్ష్మి........ | 17-19 |
| 9. తానా 2001 మహాసభల వివరాలు..... | 21-24 |
| 10. ఆనంద్ మహరాజ్ కథ...వంగూరి చిట్టెన్‌రాజు | 25-27 |
| 11. అడవి... గేయం.... ఉదయభాస్కర్..... | 27 |
| 12. ధర్మం-అధర్మం... బోస్ బేతనపల్లి..... | 29-31 |
| 13. కోరిక... గేయం.. యం. లక్ష్మణాచార్యులు.... | 31 |
| 14. ఎనుబది..పద్యరచన..వేమూరి వేంకట రామనాథం.. | 33 |
| 15. మెఱపులు.. వేమూరి వేంకట రామనాథం....... | 34,35 |
| 16. హైదరాబాదు లేఖ.... ముదిగొండ శివప్రసాద్..... | 35 |
| 17. శంకరపార్వతీభ్యాం.... చల్లా సత్యవతి....... | 36,37 |
| 18. Matriomonials...... | 37 |
| 19. Application Form.... | 37 |
| 20. రాజాలక్ష్మి పురస్కార నివేదిక...... | 39 |
| 21. నివేదికలు...... | 41 |


*PLEASE PATRONIZE OUR ADVERTISERS*.

**Cover page painting is by Padmasri S.V. Rama Rao, Chicago, IL**

2001 తానా మహాసభలలో ప్రచురింపబడే ప్రత్యేక సంచికకై రచనలు తెలుగు, ఇంగ్లీషు భాషలలో, అచ్చులో మూడు పేజీలకు మించకుండా మార్చి 31, 2001 లోగా కిడాంబి రఘునాథ్, 1 Woodlake Dr. Piscataway, NJ 08854, కు పంపించండి.


**ADVERTISEMENT DONATIONS:** Inside Full page: $300 Half page: $175 Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.

The articles published and the views expressed are those of the of the authors only and not necessarily reflect the opinions of either the editors or TFAS


We acknowledge with thanks Mr. Kanuri Jagadish Prasad, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V.Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines - TFAS & TJ Committees.

1. అక్టోబరు 19, 2000 మన సంఘ సభ్యులు డా. తాడేపల్లి దాసు, మనోరమ దంపతుల కుమారుడు వివేక్, అపర్ణ దంపతులకు 'మిలింద్' పుత్రోదయ సందర్భంగా తె.క.స. శుభాకాంక్షలు.

2. డిసెంబరు 25, 2000: ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక కేంద్రపు ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో జ్ఞానపీఠ్ పురస్కార గ్రహీత, పద్మభూషణ్ డా. సి. నారాయణరెడ్డి గారి ఆధ్యక్షతన జరిగిన అమెరికా యువత కూచిపూడినృత్యప్రదర్శనలో చిరంజీవులు గుత్తి శ్రీ నివాసప్రసాద్, సరిపల్లి యామిని, కలపటపు సాగరికలు పాల్గొన్నారు. శ్రీ నివాసప్రసాద్, యామినులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు లభించగా, వారు డిసెంబరు 27-29, 2000 లలో విశాఖపట్టణంలో జరిగిన ప్రపంచ తెలుగు సమాఖ్య చతుర్థ మహాసభలలో ప్రదర్శనలిచ్చి మన్ననలందుకున్నారు.

3. జనవరి 6, 2001 న మన సంఘ సభ్యులు, మాజీ అధ్యక్షులు శ్రీ శ్రీ కొండ సత్యం, శాంతి దంపతుల కుమారుడు సుశీల్, సూసన్ దంపతులకు 'రైనా' పుత్రికోదయ సందర్భంగా తె.క.స. శుభాకాంక్షలు.

4. జనవరి 8, 2001మన యావజ్జీవ సభ్యులైన డా. గుత్తి వరప్రసాదరావు, డా. పార్వతి కుమారుడైన శ్రీ నివాసప్రసాద్ హైదరాబాదులోని రవీంద్రభారతిలో నృత్యప్రదర్శనగావించి ప్రేక్షకులను ముగ్ధులను గావించిన సందర్భముగా తె.క.స. అభినందనలు.

3. జనవరి 20, 2001 న తె.క.స. యావజ్జీవసభ్యులు డా. సన్నుతి పెద్దపుల్లయ్యగారి షష్ఠిపూర్త్యుత్సవం బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా జరిగింది. శ్రీ పెద్దపుల్లయ్యగారికి ఆయన సతీమణి శ్రీ మతి సుశీలగారికి తె.క.స. శుభాకాంక్షలు.

4. జనవరి 27, 2001 ఏటేటా జరిగే నయా అందాజ్ బృంద నృత్య పోటీలలో మన తె.క.స. సభ్యురాలు శ్రీ మతి దేవులపల్లి సుధ గారి శిష్యురాండ్రకు జూనియర్‌లకు ప్రథమ బహుమతి, సీనియర్ లకు ద్వితీయ బహుమతి, సీనియర్ దుస్తులకు ద్వితీయ బహుమతి వచ్చిన సందర్భంగా తె.క.స. అభినందిస్తున్నది.

ఇంకా జరిగిన ఉత్సవాలను గురించిన నివేదికలను ఈ సంచికలో ఇతరత్రా చదువగలరు.

**తెలుగు కళాసమితి** సమర్పించు — The Telugu Fine Arts Society presents

***వృష ఉగాది సంరంభాలు VRISHA UGADI CELEBRATIONS***

కన్నులపండువగా నృత్యాలు, లలిత సంగీత కార్యక్రమాలు విందుభోజనాలు, ఇంకా ఎన్నెన్నో

With spectacular dances, light music by professionals etc, and dinner with sumptuous food. Please mark the date.

April 07, 2001, Saturday at 5 PM

Middlesex Co. Voc. Technical High School
112 Rues Lane East Brunswick, NJ 08816



# అజో-విభో ప్రతిభామూర్తి పురస్కారం

తెలుగువారంతా మెచ్చుకోవలసిన, ఎంతో ఆనందించాల్సిన అంతకన్నా ఎక్కువగా అభినందించాల్సిన మంచిపని చేస్తున్నది అప్పాజోస్యుల విష్ణుభొట్ల ఫౌండేషన్. తెలుగు భాషా కళాసంస్కృతులపట్ల తమకుండే అభిమానంతోనూ, అంకితభావంతోనూ సేవాతాదాత్మ్యంతోనూ, తమ సంపాదన, పేరుప్రతిష్ఠలతో ఊరుకోకుండా, ఏ భాషతో, ఏ ప్రాంతీయసంస్కృతితో తమ బాల్యకౌమార్యయవ్వనాలు ముడిపడి యున్నాయో, ఆ భాషా సంస్కృతులలో జీవితకాలం కృషిచేసి ఆయా రంగాలలో తమ పేర్లను సుస్థిరం చేసుకున్న మహనీయులను సత్కరించాలనే ఉద్దేశ్యంతో శ్రీ అప్పాజోస్యుల సత్యనారాయణ, శ్రీ విష్ణుభొట్ల రామన్న, లక్ష్మన్న గారలు ఈ ఫౌండేషన్ వ్యవస్థీకరించారు. ముందు యాభైవేల రూపాయలనగదు, ప్రశంసాపత్రంతో ఈ సత్కారాన్ని ప్రారంభించగా, ఇప్పుడీ సంవత్సరం 75 వేల రూపాయల నగదు, అభినందన సంచికలతో ఈ పురస్కారం రూపుదిద్దుకుంటున్నది. నాలుగురోజులీ ఉత్సవాలు ఆంధ్రదేశంలోని ఒక ప్రధాననగరంలో జరుగుతాయి. మూడురోజులు నాటికా ప్రదర్శనలు, సాహిత్యసదస్సులుంటాయి. నాలుగోరోజున ప్రతిభామూర్తి పురస్కారోత్సవం తెలుగువారిని ఎనిమిది సంవత్సరాలుగా ఆకర్షిస్తున్నది.

ఫౌండేషన్ అనే మాటకు తెలుగు లేదా? మనపూర్వులు ఇలాంటి సత్కారాలను 'ఇష్టపూర్తములు' అనేవారు. సప్తసంతాన ప్రతిష్ఠ అనే సంప్రదాయం మనకుండేది. శ్రీ కృష్ణదేవరాయలు పెద్దనగారితో ప్రస్తావించిన సంప్రదాయమిదే. సప్తసంతానాలలో కృతిస్వీకరణం చాలా చాలా ప్రతిష్ఠను స్థిరీకరిస్తుందని. ఆలయ తటాక, భూదాన, ప్రతిష్ఠాపన, కృతి స్వీకరణ ప్రక్రియలు సప్తసంతానాలలో కొన్ని. కాలాంతరాన తక్కినవన్నీ నశించినాక, కృతి ఎప్పటికీ నశించేది కాదు కాబట్టి కృతినియ్యవయ్యా మహానుభావా అని పెద్దనగారిని కృష్ణరాయలర్థించాడు. ఇదేవిషయాన్ని గువ్వలచెన్న శతకకారుడు చెప్పాడు. 'గుడి పడును, నూయి పూడును, వడినీళ్ళకు చెరువు తెగును, వనమిల ఖిలమౌ, చెడనిది పద్యము సుమ్మీ, కుడియెడమలు చూడకన్న గువ్వలచెన్నా' అని. కాబట్టి ఫౌండేషన్ అంటే ప్రతిష్ఠ అనవచ్చునేమో! ప్రతిష్ఠాన్ అంటే హిందీలాగా ఉందంటారు.

గత ఏడేళ్ళనుండి తెలుగునాట హైదరాబాదు, విశాఖపట్టణం, విజయవాడ, తిరుపతి, రాజమండ్రి, గుంటూరు, నెల్లూరులలో ఈ ప్రతిభామూర్తి పురస్కారాలు ధారా రామనాథశాస్త్రి, పీసపాటి నరసింహమూర్తి, మధురాంతకం రాజారాం, మహీధర రామమోహనరావు, నండూరి రామమోహనరావు, రావు బాలసరస్వతీ దేవి, తిక్కవరపు పట్టాభిరామిరెడ్డి పొందారు. ఈ సారి భీమవరంలో శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావుగారు అందుకున్నారు. అరవై ఏళ్ళుగా తెలుగువారి ఆధునిక సంగీత సాహిత్యాలకు సుపరిచితుడు. రెండింటా ప్రజ్ఞావిభవుడు రజని. 300 లలితసంగీత గేయాలు, 18 సంగీతరూపకాలు రచించినవారు. ఆంధ్రవాగ్గేయకార చరిత్ర అనే ప్రశస్తగ్రంథం రచించారు. ఆకాశవాణిలో మూడు దశాబ్దాలు పనిచేశారు. అన్నమాచార్య ప్రాజెక్టువంటి సంస్థలను తన ప్రతిభతో సంపన్నం చేశారు. క్రొత్త శతాబ్దం క్రొత్త సహస్రాబ్దం ఒకేసారి ఆగమిస్తున్న ఈ శుభవేళ సరస్వతీ తనయుడైన రజనీకాంతరావును అజోవిభో సత్కరించడం అత్యంత సముచితం.

---- డా. ఆక్కిరాజు రమాపతిరావు (మంజుశ్రీ)

(నివేదిక సంక్షిప్తీకరించబడింది........ కి.ర.)

# IMMEDIATE CARE PSYCHIATRIC CENTER



## What is ICPC?

It is a psychatric outpatient facility, which provides immediate psychiatric treatment for children, adolescents, adults and geriatrics with psychiatric disorders. ICPC services are provided by expert psychiatrists who are ready to assist you promptly. Let us help you explore what is keeping you from enjoying life.

## Feel the difference!

Crisis stabilization.
We have a 24-hour answering service in the event of an emergency, Referral Services Our competent billing department can assist you with insurance reimbursement and payment schedules.
WE CARE!

Telephone: (973) 335-9909
Fax: (973) 335-9910

www.DrToPatient.com/DrSRao

## Services

CHILD, ADOLESCENT, ADULT, GERIATRIC
PSYCHIATRIC EVALUATION
&
PHARMACOLOGICAL MANAGEMENT

TREATMENTS/THERAPY

OBSESSIVE COMPULSIVE
MANIAC DEPRESSIVE (BIPOLAR)
PHOBIAS
PANIC DISORDERS
GENERALIZED ANXIETY
POST-TRAUMATIC
POSTPARTUM DEPRESSION
AFFECTIVE DISORDERS
ALZHEIMER/DEMENTIA

Srinivasa K. Rao M.D.,
Psychiatry
Immediate Care Psychiatric Center
24R Hill Road
Parsippany, NJ 07054

**The Telugu Fine Arts Society Inc**

**And**

**Hindu Temple and Cultural Society of USA Inc**

**In Co-operation with**

**The Telugu Cultural Center**

**Cordially Invite You to**

**Celebrate**

# Sangeetha Murthythraya Dinothsavam



## Sangeetha Gnanamu Bhakthivina Sanmargamu Galade Manasa

**On Saturday March 10, 2001**

At Sri Venkateswara Temple and Community Center
780 Old Farm Road, Bridgewater, NJ 08807

| | |
|---|---|
| 8:30 a.m. | **Puja** |
| 9:00 a.m. | Group Singing of Trinity Compositions<br>Vathapi Ganapathim Bhaje, Pancharathna Kritis, Kamakshi (Swarajathi) |

### Sri Syama Sasthry Compositions

| | |
|---|---|
| 10:30 a.m. | Individual Group Singing |
| 11:30 a.m. | Concert by Raju Soundararajan (Vocal)<br>K. S. Mani, (Violin) and Narendran Jagadeesan (Mrudangam) |
| 12:30 p.m. | **Lunch** |

### Sri Saint Thyagaraja Compositions

| | |
|---|---|
| 1:15 p.m. | Concert by Prabha Raghunath (Vocal)<br>K.V.S. Vinay (Violin) and Kumar Kanthan (Mrudangam) |
| 2:15 p.m. | Individual Group Participation |

### Sri Muthuswamy Dikshithulu Compositions

| | |
|---|---|
| 3:30 p.m. | Individual Group Participation |
| 4:30 p.m. | Concert by Kamala Ramamurthy (Vocal)<br>Arun Ramamurthy (Violin) and Mysore Venkatesh (Mrudangam) |

**For More Information Please Call:**

| | | | | | |
|---|---|---|---|---|---|
| Simanthini Kauta | (908) 234-1360 | Prabha Raghunath | (732) 463-0876 | Janani Krishna | (732) 957-0404 |
| Krishna Pamidimukkala | (201) 262-1658 | Ramakrishna Chalikonda | (732) 873-3773 | Radha Kasinadhuni | (973) 366-2177 |
| Krishna Vanguri | (732) 249-5664 | Bharati Bhavaraju | (973) 334-4586 | Seetha Avatapalli | (609) 275-2802 |
| Manu Das | (732) 463-8832 | Sankar Rao Polepalle | (732) 264-7422 | Jyothi Rao | (718) 886 4647 |

**For directions call the temple at (908) 725-4477**

**Visit temple web site @ www.venkateswara.org or TFAS web site @ www.tfas.net**

# సంగీత త్రిమూర్తులు

-చల్లా సత్యవతి, **Matawan N.J**

*"త్రివర్గ ఫలదాః సర్వే యజ్ఞదాన తపః క్రియాః*
*ఏకం సంగీత విజ్ఞానం చతుర్వర్గ ఫలప్రదం"*

యజ్ఞ దాన తపాదులు ధర్మార్థకామములను త్రివర్గ ఫలములనిస్తాయి. సంగీత విజ్ఞానం మాత్రం చతుర్వర్గ ఫలమైన మోక్షాన్ని కూడా ప్రసాదిస్తుందని ఆర్యోక్తి. కర్ణాటక సంగీత చరిత్రలో శ్రీయుతులు త్యాగరాజస్వామి, ముత్తుస్వామి దీక్షితులు, శ్యామశాస్త్రులు త్రిమూర్తులుగా వర్ణింపబడి, వారి నామధేయములు స్వర్ణాక్షరములతో లిఖింపబడినవి. మూడు శతాబ్దముల పూర్వం వీరు రచించిన అమూల్య కీర్తనలు, నేటికీనీ నిత్యనూతనంగా ఆదరింపబడి, గానంచేయబడుటకు వారి అనన్య భక్తియే కారణం.

సంగీత త్రిమూర్తులకు అనేక విషయాలలో సామ్యత గమనించదగినది. వీరు పదునెనిమిదవ శతాబ్దంలో తంజావూరు జిల్లాలోని తిరువైయ్యారులో జన్మించారు. సాక్షాత్తు నారద మునీంద్రులటువంటి మహాజ్ఞానుల వలన ఉపదేశాలు పొందారు. పరమ భాగవతోత్తములై, వారి వారి ఇచ్చానుసారం బ్రహ్మసాయుజ్యాన్ని చేరుకున్నారు.

శ్రీత్యాగరాజు పరమపదించిన పుష్యబహుళపంచమీ తిథి యావత్సంగీత వాగ్గేయకారులను స్మరించదగిన పుణ్యదినంగా భావింపబడుతోంది. ఈ సందర్భంగా ప్రతిసంవత్సరం తిరువైయ్యారులో అయిదు రోజులు బ్రహ్మాండమైన సంగీత సభలు నిర్వహింపబడుట సాంప్రదాయమైనది. ఆమహాయజ్ఞంలో పాల్గొనుటకు అన్ని ప్రాంతముల విద్వాంసులు, గాయకులు అమితోత్సాహంతో వచ్చి , వారి కీర్తనలు గానం చేసి, తమ భక్తి శ్రద్ధలు తెలియజేస్తారు. ఆ పవిత్ర దినాలలో తిరువైయ్యారు ఒక దేవాలయంగాను, కళానిలయంగాను భాసిస్తుంది. కొద్దిగానైనా సంగీతాభిరుచి, ప్రవేశం గల మావంటి వారు ఆసభను దర్శించే భాగ్యం కోసం ఎదురు చూస్తారు.

త్యాగయ్యచే ఘనరాగములైన "నాట, ఆరభి, గౌళ, వరాళి, శ్రీరాగము" లలో రచింపబడిన అపూర్వ కీర్తనలు - "జగదానంద కారకా, సాధించెనే దుడుకుగల, కనకనరుచిరా, ఎందరో మహానుభావులు" - ఇవి పంచరత్న కీర్తనలుగా ప్రసిద్ధిపొందాయి. త్యాగయ్య వర్థంతి రోజున గాయకులు ఈ కీర్తనలను బృందగానం చేసి, ఆ మహా భక్తుణ్ణి, ఆయన అర్చించే సీతారాములను పూజిస్తారు. ఈ పూజనే పంచరత్న సేవగా భావిస్తారు.

తిరువైయ్యారులో జరిగే పద్ధతిలోనే మన భారతదేశంలోను, అమెరికాలోను కూడ చాలా చోట్ల త్యాగబ్రహ్మోత్సవాలు నిర్వహింపబడుతున్నాయి. సంగీతానికి ఆటపట్టయిన కాకినాడలో సుమారు 50 సంవత్సరముల నుండి సరస్వతీ గానసభ, విద్వత్సభల ద్వారా, శ్రీమునుగంటి శ్రీరామమూర్తివంటి గానకళాభిమానుల సహకారంతో జయప్రదంగా జరుగుట ముదావహం.

న్యూజెర్సీలోని సంగీత సంస్థలు, స్థానిక విద్వాంసులు కలిసి "సంగీత త్రిమూర్తి" దినమును అత్యంత భక్తి శ్రద్ధలతో జరిపిస్తున్నారు. ఆ మహనీయులకు ఒకే వేదికపై శ్రద్ధాంజలి ఘటించి, వారి రచనలను గానం చేయడం ప్రశంసనీయం. శ్రీమతులు ప్రభారఘునాథ్, కాతాసేమంతిని, ఇతర ఆంధ్ర తమిళ సంగీత ప్రియుల ప్రోత్సాహంతో కార్యక్రమాలు జనరంజకంగా జరుగుతున్నాయి.

ముందుగా ముత్తుస్వామి దీక్షితులవారి గణపతి ప్రార్థన "వాతాపి గణపతిం భజే" అను హంస ధ్వని కీర్తనతో ప్రారంభించి, త్యాగరాజ సంకీర్తనలు, శ్యామశాస్త్రి రచిత స్వరజతి కామాక్షి (భైరవిరాగం) బృందగానం చేసి మంగళాచరణం చేస్తారు. ఈ సభలో ఉత్సాహవంతులైన గాయకులు, గాయనీమణులు, కావ్యకారులు పాల్గొని విజయవంతం చేస్తారు.

శ్రీత్యాగరాజస్వామి ప్రశస్తిని తెలియచేసే చక్కని శ్లోకం:

*వ్యాసోనైగమ చర్చయా మృదుగిరా వల్మీకి జన్మామునిః*
*వైరాగ్యే శుక ఏవ భక్తి విషయే ప్రహ్లాద ఏవస్వయం*
*బ్రహ్మా నారదయోః ప్రతిమయోః సాహిత్య సంగీతయోః*
*యో రామామృత పాననిరతం శ్రీత్యాగరాజంభజే.*

భావం : వేద విజ్ఞానంలో వ్యాసమహర్షికి, మృదుకవిత్వంలో వాల్మీకి మునివరునికి, వైరాగ్యంలో శుకమహర్షికి, భక్తిలో సాక్షాత్తు ప్రహ్లాదునికి, సాహిత్యంలో బ్రహ్మదేవునికి, సంగీతంలో నారదమునీంద్రునికి సమానమైన త్యాగబ్రహ్మను భజిస్తాను.

తెలుగు బ్రాహ్మణ దంపతులైన కాకర్ల రామబ్రహ్మం, సీతమ్మగారల వరపుత్రులు శ్రీత్యాగయ్య. వీరు తండ్రి ప్రోత్సాహం వలన పిన్న వయసులోనే తిరువైయ్యారు చేరి, మహా పండితులైన శ్రీ శొంఠి రమణయ్య వద్ద సంగీత విద్యనభ్యసించారు. సాక్షాత్తు నారద మునీంద్రులు వీరి భక్తికి మెచ్చి "రామనామ మంత్రము" నుపదేశించి "స్వరార్ణవము" అను గ్రంథరాజమును దయజేసిరని ప్రతీతి. వీరి ధర్మపత్ని "కమలమ్మ" పతికి తగిన ఇల్లాలు. ప్రతినిత్యం ఆ దంపతులు వారి ఇష్టములైన "సీతారాములను" షోడశోపచారములతో పూజించి, కీర్తనాసుమములనర్పించేవారు.

ఆ కాలంలో కొందరు తమిళ విద్వాంసులు తమ విద్యా ప్రతిభను ప్రదర్శించు నిమిత్తం, కీర్తనలలోని సాహిత్యమును నిర్లక్ష్యం చేసి గానం చేశారట. ఒకనాటి పండిత సభలో త్యాగయ్య తమ సహజ భక్తి భావం తొణికిస లాడునట్లుగా "ఎందరో మహానుభావులు అందరికీ వందనములు" అనే కీర్తన ఆశువుగా గానం చేసి, పండితవర్యులను ముగ్ధులను చేసిన ప్రజ్ఞావంతుడు. వారి అపూర్వగానమును గురువులు శ్రీ వెంకట రమణయ్య గారు విని, తమ శిష్యుని గానంలోని రాగ, తాళ భావములను ప్రశంసించి, ఆశీర్వదించారు.

శ్రీ త్యాగయ్య భగవంతుని కీర్తిస్తూ, అనేక అపూర్వ రాగములలో (24,000) ఇరవై నాల్గు వేల కృతులను రచించినట్లు తెలుస్తున్నది. ఇవన్నియు అతిమధురములై పండిత పామరులందరినీ రంజింప చేయడం వలన, వీరి కవిత్వము ద్రాక్షాపాకంగా వర్ణింపబడి ప్రజలలో బాగా ప్రాచుర్యం పొందాయి. తంజావూరు ప్రభువులు త్యాగయ్య కీర్తి విని, తమ వైభవములను గానం చేయడం వలసినదిగా కోరుతూ, వారికి విలువైన ధనరాశులను కానుకలుగా పంపి, తమ ఆస్థానానికి ఆహ్వానించారు. ఆ భాగవతోత్తముడు అందులకు ఆనందింపక "నిధి చాల సుఖమా" అనే కీర్తన ద్వారా తమ ఆర్తిని తెలియజేసుకుని, చివరకు తమ మనస్సాక్షి పలుకులకే విలువనిచ్చి రాముని సన్నిధియే తనకు సుఖమని గ్రహించి కానుకలను తిరస్కరించిన మహా వైరాగ్య సంపన్నుడు.

త్యాగయ్యకు తన జీవితంలో ఎన్ని కష్టనిష్ఠూరములు ఎదురైనా "సంగీత జ్ఞానము, భక్తివినా సన్మార్గములేదు" అని నిర్ధారించి ప్రజలకు బోధించిన ధన్యుడు. చివరి ఘడియల వరకు దైవాన్నే స్మరిస్తూ శ్రీరామ గుణ గానం చేస్తూ, ఎనభై (80) సంవత్సరాలు జీవించి, కావేరినది తీరాన తిరువైయ్యారులో పరమపదించారు.

త్రిమూర్తులలో రెండవ వారు శ్రీముత్తుస్వామి దీక్షితులు. తంజావూరు

జిల్లాలో వెలసిన "ముత్తు కుమారస్వామి" అనుగ్రహం వలన జన్మించారు. వీరి తండ్రి రామదీక్షితులు సంగీత సాహిత్యాలలో మహా పండితులు, ఉత్తమ వాగ్గేయ కారులు. తమ కుమారునికి గల సంగీతాభిమానాన్ని గ్రహించి, ఉత్తమ గురువుల వద్ద శిక్షణ నిమిత్తమై పంపారు. ఒకనాడు "చిదంబరనాథయోగి" యను సంగీతవిద్యాంసులేతెంచి ముత్తుస్వామిని ఆశీర్వదించి, "శ్రీవిద్యా ఉపాసనా మంత్రము" నుపదేశించి ఒక దివ్యవీణను దయచేసిరి. అప్పటి నుంచి ముత్తుస్వామికి సంస్కృతంలోను సంగీత కవిత్వంలోను అపార విజ్ఞాన ముదయించినది. అధిక విద్వత్తు, ఉత్తమ సాహిత్యంతో కూడినవి అయిన కృతులు 300కు పైగా సంస్కృతంలో రచించారు. వీరి శైలి నారికేళ పాకముతో పోల్చదగినది. వీరి కృతులు విలంబిత కాలంలో భావయుక్తంగా పాడదగినవగుటచే బహుళ ప్రచారం పొందలేదు. పండితవర్యుల ప్రశంసలను అధికంగా అందుకుంటాయి.

దీక్షితుల వారి కృతులను శ్రీమతి పట్టుమ్మాళ్ స్వచ్ఛమైన సాహిత్యంతో, అర్థవంతంగా గానం చేసిన విదూషీమణి. షోడశ గణపతి కీర్తనలు, నవగ్రహ కృతులు, తిరువైయ్యారులోనే వెలసిన త్యాగరాజ స్వామిపై రచించిన సామూహిక రచనలు ప్రసిద్ధములు. కమలాంబ నవావరణ కీర్తనలలోనే ప్రతిభ పతాక స్థాయినందుకున్నది. ఈ కీర్తనాగుచ్ఛము శ్రీచక్రస్వరూప వర్ణనతోను, రాగభావముతోను నిండి సంగీతసరస్వతి గళమున మణిరత్నమాలగా శోభిస్తుంది. ముత్తుస్వామి కీర్తనలలోని దేవతామూర్తులు వారి వైభవాలతో ప్రత్యక్షమౌతారు. "మామవ పట్టాభి రామా" అనే మణిరంగు కీర్తనలో రామచంద్రుని పట్టాభిషేక దృశ్యం మన నిదుటనే నిలుస్తుంది.

"శ్రీ వరలక్ష్మీం నమస్తుభ్యం" అను శ్రీరాగ కీర్తన వినగానే, చారుమతీదేవి అర్చించిన ఆ వరలక్ష్మి మన ఎదుట సాక్షాత్కరించినట్లు అనుభూతి చెంది, పదేపదే నమస్కరిస్తాము.

దీక్షితుల వారి అంత్య గడియలలో వారి శిష్యులు "మీనాక్షి మేముదందేహి" అను కృతి పాడుతుండగా "మీనలోచనీ పాశమోచనీ" అను చరణం తాముకూడ వారితో కలిసి పాడుతూ "శివేపాహి" అని జగన్మాతను స్మరిస్తూ ఆమెలో లీనమైన ధన్యాత్ములు.

త్రిమూర్తులలో మూడవవారైన శ్రీశ్యామశాస్త్రి, విశ్వనాథయ్య గారి పుత్రులు. వారి వంశంలో అనేక పండితులుండేవారు. చిన్నతనంలో తన మామ గారి వద్ద సంగీతం అభ్యసించి, అచిరకాలంలోనే అందు నిష్ణాతులైనారు.

ఒక శుభదినాన వారింటికి "సంగీతస్వామి" యను యతివర్యులేతెంచి శ్యామశాస్త్రి ప్రతిభను గుర్తించి తన శిష్యునిగా ఆదరించిటమే కాక, అనేక గాంధర్వ విద్యా గ్రంథములనిచ్చిరి.

శ్రీశ్యామశాస్త్రి దేవీ ఉపాసకులు. సుమారు మూడు వందలకు ఎక్కువగానే తెలుగులోనే రచించారు. మధురమీనాక్షిని కీర్తిస్తూ "నవరత్న మాలిక" అనే కీర్తనా మణిమాలతో ఆమెను అలంకరించారు. వీరి రచనలు కదళీపాకంలో భక్తి భావం నిండుగా కలిగి చౌకకాలంలోనే పాడదగినవి. వీరు జగన్మాతను తల్లిగా భావించి, ఆర్ద్ర హృదయంతో, కరుణ రసం తొణికిసలాడునట్లుగా ప్రార్థిస్తారు. "ఓ జగదాంబ" ఆనంద భైరవి కీర్తన "అమ్మా అని పిలిచితే" ఆహిరరాగ కీర్తన, "పాలించు కామాక్షి" అనే మధ్యమావతి కీర్తన శ్రోతలను ముగ్ధులను, ఆనందపరవశులను చేస్తాయి.

శ్యామశాస్త్రి తమ ఇష్ట దేవత జగదేశ్వరిని కీర్తిస్తూ 65 సంవత్సరాలు జీవించి గానకళకు అపార సేవలందించిన మహాభక్తుడు.

ఈ పుష్యబహుళ పంచమి పుణ్యదినమున భాగవతోత్తములైన సంగీత త్రిమూర్తులను స్మరించుకొని నాకు తెలిసిన కొద్ది విషయాలు అందించడం నా అదృష్టంగా భావిస్తున్నాను.

## A LOVE LETTER TO NEW YORK

Bulusu Lakshman, Edison, NJ

I love you, New York, purely!
The city of e, a feeling of @home.
The face of letters,
'Mc-Graw Hill', Simon & Schuster'
on the 'Avenue of the Americas',
and reach 'Harper Collins' a little way ahead.

The subways, a story of their own
The 'Poetry in Motion' puts everyone in emotion!

The nightfall, a wilderness of lights.
The shimmer flows as placidly as
love in a lyric song.
And the mirrored skyline!
The lights, the love, the lush, the lust – as the night grows!

My impressions of you, New York
Unfading, unlike thumb impressions.
The ambience of the city,
an ambient spell on me.

I love you, New York, purely!

NIRMALA AKKAPEDDI, MD

Board Certified Internist

**855 ROUTE 10 EAST, Suite#102**
**Randolph, NJ 07869**
**(973) 927-7800**

Evening & Weekend
Appointments Available

*Most HMOs are Accepted*

On Staff at
**Morristown Memorial Hospital**

# చిత్రశిల్పి - పద్మశ్రీ యస్.వి రామారావు

- శ్రీమతి డా. శారదాపూర్ణ శొంఠి, Flossmoor, IL

పద్మశ్రీ బిరుదు నిచ్చి శ్రీ యస్.వి రామారావు గారి ప్రతిభను సముచితంగా గౌరవించిది భారత ప్రభుత్వం ఈ సంవత్సరం జనవరి ౨౬న. శ్రీ యస్.వి రామారావు గారు అమెరికా తెలుగు వారందరికీ మూడు దశాబ్దాలుగా పరిచితుడు. ఆత్మీయుడూ కూడా! వ్యక్తిగా తెలిసినంతగా ఆయన చిత్రాలు అందరికీ తెలియవు. ఆ చిత్రాల గురించి వినడమే కానీ చూసిన తెలుగు వారు బహు తక్కువ. ఆలోటు తీర్చుకోవలసిన అవసరం మనందరికీ ఉంది. ఆయన చిత్రాల ప్రదర్శనల ఏర్పాట్లు చేసి చూడవలసిన బాధ్యత కూడా మనకుంది. మన కళను, మనవాడుగా చిత్రించిన కళను, చిత్రించిన రామారావుగారి చిత్రకళను మనం ఆదరించకపోతే ఆనందించకపోతే మనకే లోటు! ప్రపంచంలో ఎన్నోఎన్నో దేశాలలో మ్యూజియములలో వీరి చిత్రాలున్నా తెలుగు వారికి పరిచయం కాకపోతే అది తీరని లోటు! ప్రపంచ పత్రికల్న్నీ ప్రముఖ చిత్రకారునిగా శ్లాఘించిన యస్వీ రామారావుని మరోసారి తెలుగు మిత్రులకి పరిచయం చేసే ప్రయత్నం ఇది!

ప్రాక్పశ్చిమ భావసంఘర్షణల ఆటుపోట్లకి నిలిచి మెరుగ్గై పదునై పైకి తేలి క్రొత్తవెలుగుని పంచిన చిత్రకారుల్లో "యశస్వి యస్వీ" ఒకడు. నాకు మిత్రుడు. ఆపైన సన్నిహితుడు. ఈయన చిత్రరచన మొదట వ్యక్తిగత సమన్వయం పొందింది. మరుక్షణం విశ్వజనీన స్థాయికి దూసుకుపోయింది.

ఈ సమయంలో ఆంగ్లకవి T.S. Eliot మాటలు గుర్తుచేసుకోవాలి. ఆయన మాటల్లో (Tradition and Individual Talent అన్న పుస్తకంలో)

"The Progress of an artist is a continual self sacrifice, a continual extension of personality ... It is in this depersonalization that art may be said to approach the condition of science.."_

ఈ విశ్వాసాన్ని తనుకూడా ఆలంబన చేసుకున్నాడు యస్వీ. అందువల్లనే తిరుపతి గిరులు రంగుల్లో మన కందాయి. శైవాన్ని వైష్ణవాన్ని చిత్రిచబోయి అచ్చంగా దైవతాన్నీ అదైవతాన్నీ జగద్గురువుల మల్లే వర్ణమయం చేశాడు. భవిష్యత్తుని వర్తమానంలోకి శాస్త్రాన్ని కళలోకి లాగి కూర్చోబెట్టి ఒక విలక్షణమైన విశిష్టమైన పద్ధతిలో చిత్రాలు అందించాడు. దీనిని మనం అత్యాధునిక చిత్ర రచన అంటున్నాం! రంగులు ఆధునికమైతే ఈ పేరు సమంజసం. ప్రకృతి-రంగులు రెండూ సమ వయస్కులని నా ఉద్దేశం!

పంచుకుంటే ప్రతీ ఆలోచనా ఒక ఉద్గ్రంథం అవుతుంది. ఒకప్పుడు గీతలుగా వేరొకప్పుడు రంగులుగా మరొకప్పుడు అక్షరాలుగా రూపొందుతాయి. కళాకారుడు నిరంకుశుడు, శాసిస్తాడు. భావాలన్నీ సేవకులవుతాయి. ఆనందాన్ని సామ్రాజ్యం చేసి అందాన్ని రాజధానిని చేస్తాడు. ఇది కళాకారుని ప్రపంచం!

విశిష్టమైన జీవన సూత్రం లీలా మాత్రంగా అందరిలోనూ ఉంటుంది. గాఢమైన భావనతో చిత్రరచన చేశాడు యస్వీ. స్వభావం చేత నిత్యసంతోషి. కానీ లోకాన్ని చూస్తే ఆయనకి అసంతృప్తి. కళ్ళకి కట్టే ప్రతీదీ అడ్డు అయి కూర్చుంది. ఏదో నవనిర్మాణం చెయ్యాలను కున్నాడు. ఎందరెందరికో ఈ మహత్వాకాంక్ష ఉంది. ఈయనకీ ఉంది. అక్కడితో ఆగలేదు. తానో రంగం ఎన్నుకుని సోపానాలు ఎక్కుతూ ఒక ప్రత్యేక స్థానం చేరి conscious artist గా మిగిలాడు.

దశబ్దానికోమాటో పుష్కరానికో ఉధృతంగా వరదలా చిత్రాలు చిత్రిస్తాడీయన. మధ్యనుండే నిశ్శబ్దాని కర్థం అంతర్ముఖత్వం. నిర్విరామ పఠనం. తన భావాలని అనేకమైన విషయాలతో పదునెక్కిస్తాడు. సారస్వతం ఈయన కత్యంత ప్రీతికరం. వ్యక్తి అర్థం కావాలంటే ఆవ్యక్తి భావనలోని ఆనందాన్ని విశ్లేషించాలి. యస్వీకి ఉన్న వ్యసనాలు రెండు, రంగులతో ఉద్గ్రంధాలు సృష్టించడం, అక్షరాలతో నైరూప్య చిత్రాలు చిత్రించడం. వేళచూడక వట్టినేల మీద సాగిలబడో లేదా కూర్చునే కుదురు లేక తిరుగుతూ పుస్తకం చేతిలోనూ, విస్మయం కళ్ళలోనూ, భావోద్రేకం మనస్సులోనూ నింపుకుని పచార్లు చేసే భావకునిగా ప్రత్యక్ష మవుతాడు. సాధారణంగా ఈయనని చూడడానికి వెళ్తే పుస్తకాలు చదవడంలో గ్రంధస్థ విషయాలమీద దృష్టి ఉండదు.శాస్త్రం అందుకోలేని లోతుల్లోకి పోయి కవులతో సంభాషిస్తాడు. అన్నీ అభూత కల్పనలుగా తోస్తాయి. చిత్రరచన చేసేటపుడు కళని ఉపాసించబోయి శాస్త్రచర్చ చేస్తాడు. అందువలన నైరూప్య చిత్రాలు వెలుగు చూసాయి. ఈయన తార్కికుడయాడిక్కడ! రచనలు చేసేటపుడు వ్యాసాలైనా ఉపాన్యాసాలైనా గేయాలైనా ఆర్ద్రతతో కరిగి నీరవుతాడు. ఇదో విలక్షణ స్వభావం.

నిరంతరంగా ఆలోచిస్తాడు. ఆత్మీయులకి మాత్రం పరిచయం ఈ వ్యక్తి. తన ఆత్మ లక్షణమైన నిర్మలత్వాన్ని చాలా భద్రంగా కాపాడు కుంటూ వచ్చాడు. ఆతని కన్నీ అద్భుతంగా కనిపిస్తాయి. అవిరామంగా భావాలను చెక్కుతూ ఉంటాడు. అందాన్ని గురించి ఆనందాన్ని గురించి ఊపిరి విలువ గురించి ఎవరికీ అంతుబట్టని ఉదంతాలు ఈయన గీతలు గీతాలు చెప్తాయి. సామాన్యంగా మనమంతా చూసే దృశ్యమానమైన కళలో మనంపొందే ఆనందం విషయంలో మనస్సు బహిర్ముఖంగా ఉంటుంది. ఇదే సారసత్వం ఇచ్చే ఆనందంలో ఈ మనస్సే అంతర్ముఖంగా ఉంటుంది. అందువలన నిశ్శబ్దం.

ఈయన 1996 నుంచి చిత్రలేఖన విధానాల్లో ఒక క్రొత్తదనాన్ని వెల్లడిచేశాడు. దాదాపు ఒకటిన్నర దశాబ్దాల కాలం విశ్వసాహిత్య రచనా రహస్యాలని తెలుసుకో ప్రయత్నించాడు. తన భావపరిణీతికి చిత్రావిష్కరణ నైపుణ్యానికి గ్రంథాలని గురువుగా శిష్యరికం చేశాడు. దాని ఫలితం ఈ నూత్నత!

యస్వీ సాహిత్యాభిలాష ఈనాటిది కాదు. తాను ఆంధ్రదేశంలో ఉన్న కాలంలో "భారతి" పత్రిక కాలం నాటిది. వ్యాసాలు వచ్చాయి. విమర్శలు, ఉద్దేశాలు అనేకాలు. కలం పేరు ముచ్చట్లు, చిన్నచిన్న సరదాలు కనిపిస్తాయి. కవితలు,గేయాలు ప్రచురితమయాయి. తన చిత్ర రచనల్లో కానీ సాహిత్య రచనల్లో కానీ వ్యక్తిగత జీవిత ముద్ర ఉందో లేదో చెప్పలేం. గతం మీద సంప్రదాయం మీద గౌరవం ఉంది. విశ్వాసం ఉంది. మొదట్లో అది పైకి తేలి కళ్ళకి కనిపించింది. క్రమేణా వ్రేళ్ళతో పాతుకుపోయింది. ఈ విషయం అర్థం కావాలంటే రామారావు పరిచయం కావాలి.

పాశ్చాత్య సంప్రదాయాన్ని తాను యూరపులో ఉన్నప్పుడు క్షుణ్ణంగా పరిశీలించాడనడానికి ఆయనతో సంభాషణలే ఆధారం. కేవలం చిత్ర కళారంగం మాత్రం కాదు, అక్కడి భాషనీ సంప్రదాయాన్నీ ఆలోచన విశ్లేషణా విధానాలనీ తన మాతృ దేశభాషా జీవన సంప్రదాయాలనీ కూడా ఒకే దృష్టితో చూడడమే కాదు గౌరవించాడు. దృశ్యమాన ప్రపంచాన్ని కూడా సరిగా చూడలేని వాళ్ళుంటారు.

కళ్ళకి కట్టే దాని వెనుక ఏముందో చూడాలన్న జిజ్ఞాసని ఆ పాశ్చాత్య దేశాలు పెంచాయని ఓసారి మాటల్లో అన్నాడాయన. తన చిత్రాల్లో తాను తాదాత్మ్యం చెందుతాడు. సంభాషించేటప్పుడు మనస్సు మాట్లాడుతుంది. రాజకీయాల గురించైనా సాంఘిక వ్యవస్థల గురించైనా చాలా సమంజసంగా బలంగా చాకచక్యంతో మాట్లాడగలడు. ఆ నేర్పు ప్రయత్నంతో సాధించింది కాదు. ఆ స్పృహలేదు. అప్రయత్నంగా వచ్చేది. ఈయన సామాన్యుల కందని కోణంలో చూడగలడు. ఊహించని లోతులలోకి వెళ్ళగలడు.

ఇంకో విచిత్రమైన విషయం అనుభవానికొస్తుంది. ఈయన విషయంలో. Words worth సాహిత్యం చదివినా, మైకెలాంజిలో చిత్రాలు చూసినా, పికాసోని పరిశీలించినా, బీహారీ కవి కవితలు విన్నా, చలాన్ని చదివినా, సంప్రదాయ కవుల కావ్యాలు పఠించినా, సాధువులని దర్శించినా తనలో ఉన్న నావాలే వారందరిలోనూ ఉన్నాయంటారీయన. దగ్గరైన మిత్రులకి ఈ మాటల్లో యస్వీ ప్రత్యక్షం కాక తప్పదు.

"The point of view which Iam struggling to attack is perhaps related to the metaphysical theory of the substantial unity of the soul; for my meaning is that the poet has not a "personality" to express but a particular medium, which is only a medium and not a personality in which impressions and experiences combine in peculiar and unexpected ways."-

ఈయన నిత్యాన్వేషి. పాశ్చాత్యులు వేసిన చూసిన పంథాలలో మర్మాలని సూక్ష్మాలని గుర్తించి భారతీయునిగా ప్రారంభించి ప్రపంచ వ్యక్తిగా మిగిలాడు. కళ అందరి సొత్తూ. జపాను, చైనా, జర్మను, ఇంగ్లండు భారతీయ చిత్రకళల్ని అర్థం చేసుకుని పాశ్చాత్య చిత్రకళని పరిశీలన చేసి ఒక విశిష్టమైన ఏ ప్రాంతీయ చిత్రకళకీ సంబంధంలేని కళని తాను సృష్టించుకున్నాడు.ఆధునికయుగంలో మానవుడు ముందుకి పరుగులుతీసి ఏ గమ్యాన్ని చేరుకోవాలో నిశ్చయించుకున్నట్లే ఈయన కూడా తాను చేరవలసిన గమ్యానికి మార్గం వేసుకున్నాడు. ఈ క్రొత్త చిత్రాల్లో పాశ్చాత్యుల నిశిత పరిశీలనారీతులున్నాయి. ఈయన సృష్టించు కున్న నూత్నరీతుల్లో ఆసియాఖండ సోయగాలూ లాలిత్యాలూ ఉన్నాయి. 1965 ప్రాంతంనాటికే అందుకే కాబోలు మొదటిసారిగా లండను నగరంలో ప్రదర్శించినపుడు కళావిమర్శకులన్న మాటలే ఆయనచేరిన గమ్యాన్ని వివరిస్తాయి.

-"పాశ్చాత్యులకి అవగాహనకాని తలపులలోకిరాని రంగుల మిశ్రమాన్ని సృష్టించి విశిష్టతని సాధించిన వ్యక్తి రామారావు ఒక్కడే" - అంది London Times.

-ప్రాక్పశ్చిమాలకు నిజమైన వారధి రామారావు"-

-ఇరవయ్యో శతాబ్దంలో వచ్చిన చిత్రకళలో మధ్యభాగమంతా ఒక్క రామారావుకే చెందుతుంది."-

-ఈయన సృష్టించిన శైలే, పెట్టిన ఒరవడే ఈయుగపు మధ్య కాలమంతా-

ఇలా పాశ్చాత్య కళా విమర్శకులు శ్లాఘించారు. ఈయన చిత్రాలని లండనులో పికాసో, డాలి, బ్రాక్, మ్యారో వంటి ఉద్దండులతో పాటు ప్రదర్శించారు. అది ఆయన తనకై తాను తెచ్చుకున్న గౌరవం కాదు. ఆయన భారతీయుడు కనక ఆదేశవాసులందరికీ అందిన గౌరవం. ఆయనని గుర్తించి పలుసార్లు వ్రాయని పత్రిక ఇంగ్లండులో లేదు. 1967లో రామారావు ఇంగ్లండులోనే ఉండగా అమెరికాదేశపు పత్రిక Newyork Times daily paper ఆయన జీవిత చరిత్ర మీద వ్యాసం వ్రాసింది. అప్పటికి ఆయనకి 30 సంవత్సరాలు. భారతదేశం నుంచి అమెరికాకి యూరపు ద్వారా జీవిత ప్రయాణంలో అనేకమైన మజిలీలు. మరెన్నో మెచ్చుకోలు. అవన్నీ ఈ వ్యాసంలో వ్రాసే అవకాశం లేదు.

నాలుగు దశాబ్దాల భావకునిగా ఈ మజిలీలలో ఆయన ఏమి సాధించారో వివరణలతో వ్యాసాలతో రంగు చిత్రపటాలతో క్రితం నెలలో ప్రచురితమైన మూడు పుస్తకాలు చెబుతాయి.

1999లో ఆంధ్రదేశం ఈ కళాకారుణ్ణి honourary Doctorate పురస్కారంతో గౌరవించింది. మొదటిసారిగా ప్రతిష్ఠించిన దామెర్ల రామారావు పతకంతో సన్మానించింది. సాధారణంగా S.V. రామారావు ప్రత్యేకతని చెబుతూ "అంతర్జాతీయ చిత్రకారుడు పికాసో చిత్రాల వరుసలో మన చిత్రాకారునికి స్థానం లభించిందంటారు. అలాకాదు రామారావు చిత్రం ప్రక్కన పికాసో చిత్రపటాలున్నాయని మనం చెప్పుకుందాం" అంటూ వ్రాసిన 'వార్త' పత్రిక మాటలు రామారావు స్థాయిని గుర్తు చేస్తాయి.

ఎంతో పతిష్ఠమైన భావుక శక్తి ఉండడం వల్లనే ఎన్నోఎన్నో గ్రంథాలు చదివి పదునెక్కి చాలాకాలం దాగి ఉండి ఒక విచిత్రమైన సమన్వయం సాధించి దశాబ్దాలు దాటించి క్రొత్త రూపాల్లో పైకి వచ్చాడు. ఒక భావుకునిగా ఒకసారి! కవిగా ఇంకోసారి! విఖ్యాత చిత్రకారునిగా ఇంకోసారి!

తత్త్వవేత్తగా మానవతావాదిగా ఇప్పుడూ! ఈయనకి మతంమీద గతంమీద అపారమైన గౌరవం. భారతీయమైన వేదాంతం తనకు అండ అని నమ్ముతాడు. తత్త్వవేత్త కానిదే జీవితానికి పరిపక్వత రాదనే విశ్వాసంతో తాను చనిపోయాక కూడా బ్రతకాలి అని చిత్రాలు వేశాడు. ఈమధ్య ఒకనాటి ముఖాముఖి సంభాషణలో నిలువెత్తు అన్వేషిగా కళ్ళకు కట్టాడు మిత్రుడు రామారావు.

"తనని తాను తెలుసుకునే ప్రయత్నాలే ఈ మజిలీలు
తనని తాను శుద్ధి చేసుకునే ప్రక్షాళనలే ఈ చిత్ర రచనలు
తన జీవితాన్ని తనలోని చిత్రకళని పరిశుద్ధ పరుచుకుంటూ
జన్మరాహిత్యాన్ని ఆశిస్తూ సాగించే ప్రయాణాలే తాను"

అంటూ తన మనసుకి భాష్యం చెప్పాడు.

కళ, చిత్ర రచన తన జీవితానికి ఉపాధి. ప్రకృతిని హిందువులు ఆరాధించారు పూజించారు. తక్కిన ప్రపంచం ప్రేమించింది. రూపాన్ని నైరూప్యాన్ని సమానంగా ప్రేమించాడు. జీవితాన్ని భగవంతుడిచ్చాడు. ఆ జీవితానికి శరీరాన్ని తాను రూపొందించుకున్నాడు.

తన చిత్రకళ తాను నమ్మిన భారతీయాత్మల త్రివేణీసంగమ స్వరూపం రామారావు. నైరూప్య తత్త్వరహస్యాలర్థం కాకపోతే యశస్వీ యస్వీ రామారావు చిత్రాలు అర్థంకావు. ఈ చిత్రకళావగాహన మనకి ప్రగతి!! ●

*With Best Compliments from* THOGA VISWAM

# VISWAM FINANCIAL SERVICES

FINANCIAL STRATEGIES
FOR THE NEW MILLENIUM

**BUSINESS * EXECUTIVE**
**PROFESSIONAL * PERSONAL**

**COMPENSATION**
**BENEFIT**
**INVESTMENT**
**COLLEGE FUNDING**
**PRE-RETIREMENT**
**ESTATE**
**PLANNING**

826 INMAN AVE.
EDISON, NJ 08820
Phone: (732) 396-4860 Fax: (732) 396-9569
E-mail Address: Tviswam@aol.com

Our ***Financial Services Team*** is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality **PROFESSIONAL, FINANCIAL, INVESTMENT, AND INSURANCE SERVICES.**
We are associated with the **NORTHWESTERN MUTUAL LIFE** and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

* Life Insurance
* Insured Savings/Investment Plans
* Disability Income Plan
* Estate/Second-to-die Plan
* Health Insurance Plan
* Long Term Care Plan
* Visitor's Medical Insurance

**INVESTMENT PRODUCTS**

* Stocks, Bonds, Mutual Funds
* CDs, Money Market Funds
Zero Coupon Bonds

**RETIREMENT PLANS**

* IRA , SEP IRA, ROTH IRA
* Pension Plan
* Profit Sharing Plan
* 401(k) Plan

♦ Funding Options
Securities & CDs

**ANNUITIES**

* Fixed & Variable
Annuities

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

## 2001 సంక్రాంతి సంబరాలు - సమీక్ష

ఈ జనవరి 14న తెలుగు కళా సమితి, Middlesex County Votech High School లో సంక్రాంతి సంబరాలు జరుపుకుంది. తెలుగు కళా సమితి సభ్యులుగా మనం చాలా సంవత్సరాలుగా దీపావళి, ఉగాది పండుగలను ఆటపాటలతో, నాటకాలతో సామూహికంగా జరుపుకుంటున్నాము.

ప్రవాసాంధ్రులమైన మనం మన పిల్లలను మన భాషా సంస్కృతులకు సన్నిహితంగా వుంచడానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్నాము. ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకుని తె.క.స. భవిష్యత్తుకి వెలుగు దివ్వెలైన బాలబాలికలకు ఏడాదిలో ఒక కార్యక్రమాన్ని ప్రత్యేకంగా కేటాయించాలని నిర్ణయించింది. దాని ఫలితమే జనవరి 2000 లో జరిగిన సంక్రాంతి బాలల కార్యక్రమం.

ఈ ఏడాది దిగ్విజయమైన ప్రథమ వార్షికోత్సవాన్ని జరుపుకున్నాము. దాదాపు 50మంది బాలబాలికలు వివిధ కళల్లో తమకున్న నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ చిన్నారుల ఉత్సాహం, ధైర్యం, నేర్పరితనం మనకందరికి గర్వకారణం. ఇకపోతే వీరి వెనుక వున్న తల్లిదండ్రులు అభినందనీయులు.

పిల్లల 'Talent show' తో బాటు ముగ్గుల పోటీ కూడ జరిగింది. చివరిక్షణంలో అనుకుని చెయ్యడంచేత ఎక్కువమంది పాల్గొనలేదు. వచ్చే ఏడాది ఇంకొంచెం పద్ధతిగా ఈ పోటీని జరపడానికి ప్రయత్నిస్తాము. ఇక్కడ పుట్టి పెరిగిన పిల్లలకి ముగ్గుల గురించి అంతగా తెలియక పోవచ్చుననే అభిప్రాయంతో వున్న మనలనందరిని ఆశ్చర్యంతో ముంచెత్తుతూ పిల్లలు కూడా ఈ ముగ్గుల పోటీలో పాల్గొనడం ఆహ్లాదకరమైన విశేషం.

కార్యక్రమం ముగిసిన వెనుక చాలామంది సభ్యులు కార్యకర్తలని అభినందించారు. కాని కార్యక్రమం విజయవంతం కావాలంటే, పాల్గొనేవారు, నిర్వాహకులు వుంటే సరిపోతుందా? గుణాన్ని గుర్తించి హర్షించే ప్రేక్షకులే కదా దానికి ప్రాణం! నిజానికి ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు, వారిని అత్యంతోత్సాహంతో తీసుకుని వచ్చిన తల్లిదండ్రులు, "మేము...మేము" అంటూ ముందుకి వచ్చి సహాయపడిన వాలంటీర్లు, పదునుగా వండిన ఈ పాకాన్ని రుచి చూచి అభినందించిన ప్రేక్షకులతో పోల్చి చూస్తే కార్యకర్తల పాత్ర చాలా చిన్నదని మా అభిప్రాయం.

ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయాన్ని అందజేసిన శ్రీ మతి ప్రతిభా రెడ్డి, శ్రీ రవి రెడ్డి గార్లకు, "అటు అమెరికా ఇటు ఇండియా" చిత్రాన్ని నిర్మించిన 'Dotcom Art Creations, Inc.' వారికి తె.క.స. తరఫున కృతజ్ఞతలను తెలియజేస్తూ... భవిష్యత్తులో ఇంకా ఎన్నో సంక్రాంతులు ఇలాగే జరుపుకోవాలని ఆశిస్తూ...

- రాధ, సత్యవేణి,

తె.క.స.

---

'సుజీ, నువ్వేదో పత్రిక్కి ఆర్టికల్ రాస్తున్నావని విన్నాను ?' - అని అడిగింది సుశి.

'రాయడమై పోయింది.'

'దేని మీద ?'

'మూఢనమ్మకాల మీద'

'ఏ పత్రికకు పంపావు ?'

'కవరులో పెట్టి, స్టాంప్ అతికించబోతూవుండగా తమ్ముడు తుమ్మాడు, అందుకని మంచి రోజు చూసి పంపుతాను' అన్నది సుజాత.

-ఆర్ వసుంధర
రాజమండ్రి - 2

## రంగవిహారం.. చి. భారతి కలశపూడి నృత్య రంగప్రవేశం

'సృష్టిలో ప్రతిదీ ప్రణాళికాబద్ధమైన లయగతిలో నడుస్తుంది. ప్రకృతిలో ఈ లయాత్మకగుణం నుండి నాట్యం ఆవిర్భవించింది. భరతశాస్త్రంలో కూచిపూడి స్వతంత్రమైన శాఖ. ప్రతిభ, వ్యుత్పత్తి, అభ్యాసం ఈ మూడూ స్వంతం చేసుకున్న చి. భారతి మరింత అభ్యున్నతి సాధించాలని ఆశీర్వదిస్తున్నాను' అన్న సద్గురు బ్రహ్మశ్రీ శివానందమూర్తి ఆశీర్వాదంతో జనవరి 11, 2001 న విశాఖ కళాభారతిలో తె.క.స. యావజ్జీవసభ్యులు డా. కలశపూడి శ్రీ నివాసరావు, వసుంధర దంపతుల కుమార్తె చి. భారతి కూచిపూడి నాట్య రంగప్రవేశం జరిగింది.

కూచిపూడి సంప్రదాయంలో నాటరాగం, ఆదితాళం లో 'అంబపరాకు' రంగపూజ, పుష్పాంజలితో ప్రారంభమై, జతిస్వరం, పంతువరాళి రాగంలో 'ఇన్ని రాశుల యునికి ఇంతి చెలువపు రాశి', మిశ్రచాపు తాళం, మోహనరాగంలో భాగవతుల రామయ్యగారి దశావతార నాట్యం, భామాకలాపం, శహనరాగంలో క్షేత్రయ్య పదం 'ఇందెందుకు వచ్చితివిరా?', వసంతరాగం, ఆదితాళంలో శ్రీ త్యాగరాజస్వామివారి 'కొలువైయున్నాడే కోటిసూర్యప్రకాశుడు', ఆతరువాత రాగమాలికలో నారాయణతీర్థుల తరంగం నృత్యాలతో చి. భారతి రంగప్రవేశం వివిధ హావభావ విన్యాసాలతో, అత్యంత మెళకువలతో, సర్వాంగ సుందరంగా, ప్రేక్షకజన మనోరంజింతగా సాగింది. చి. భారతి నాట్యగురువు న్యూయార్క్‌లో 'సాధనాలయ' నాట్యకళాశాల వ్యవస్థాపకురాలు, తెలుగు విశ్వవిద్యాలయంలో నాట్యంలో ఎం.ఏ పట్టా పుచ్చుకున్న శ్రీ మతి సాధనా పరంజి. అమె చి. భారతికి 'నాట్యతిలకం' యోగ్యతాపత్రాన్ని అందించారు. నట్టువాంగం శ్రీ మతి సాధనా పరంజి, గానం శ్రీ డి.ఎస్.వి. శాస్త్రి, వయోలిన్, శ్రీ గురజాల అశోక్, మృదంగం శ్రీ రాజగోపాలచారి, ఆహార్యం శ్రీ కేశవరావు నిర్వహించారు.

అ సభలో, ప్రపంచ ప్రఖ్యాత కళా సమీక్షకులు, పాత్రికేయులు, రాజాలక్ష్మి బహుమాన గ్రహీత శ్రీ ఏ. ఎస్. రామన్, శ్రీ పి.వి. రమణయ్యరాజా, ప్రఖ్యాత వేద పండితులు శ్రీ సామవేదం గోపాలశాస్త్రి, శ్రీ రెడ్డి పంతులు, శ్రీ మతి సత్యవతిగారలు మొదలగువారు చి. భారతిని ఆశీర్వదించారు. శ్రీ రాంభట్ల నృసింహశర్మ, సత్యవోల లక్ష్మి, కుమారి కీర్తిసాహితీ రామం వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు.

'అప్పుడప్పుడూ వచ్చివెళుతూ, మీ అభిమానం పొందుతున్నాం. మా అమ్మాయి నాట్యరంగప్రవేశం మీ ఆశీస్సులతో నిర్వహించాలని సంకల్పించి ఈ కార్యక్రమం ఏర్పాటుచేశాం' అంటూ శ్రీ నివాసరావుగారు ఈ కార్యక్రమం ద్వారా రెండు చక్కని సంప్రదాయాలను విశాఖనగరానికి పరిచయం చేశారు. ఒకటి సాంస్కృతిక కార్యక్రమం మధ్యలో కొంచెం సేపు విరామం ఏర్పాటుచేయడం, అందరి సీట్లదగ్గరకు అక్షతలు పంపించి అమ్మాయిని వినమ్రంగా నిలబెట్టి అందరి ఆశీస్సులను అందుకునేటట్లు చేయడం. ఏది ఏమైనా విశాఖ కళాసాగరం కూచిపూడి నాట్యవాహినికి ఎగసిపడే ఒక క్రొత్త తరంగాన్ని అందించినందుకు సంబరపడింది. డా. కలశపూడి దంపతులను, చి. భారతిని మనసారా అభినందించింది.

.... నివేదిక : దూసి ధర్మారావు

(నివేదిక సంక్షిప్తీకరంచబడింది. తెకస చి. భారతిని అభినందిస్తున్నది.... కి.ర.)

# అద్దంలో బింబం

- వేదగిరి రాంబాబు, **Hyderabad, AP**

మనం సంపాదించుకున్న వాటన్నింటిమీదా మనకు మమకారం ఉంటుంది. గతం తాలూకు అనుభవాలు, అనుభూతులు కూడా జీవితకాలంలో మనం సంపాదించుకున్నవే ! అందుకే గతం మనకెప్పుడూ ఆనందాన్నే కలిగిస్తుంది. అది మంచైనా చెడైనా !!!

చిన్నప్పుడు, నాన్నగారి చొక్కాజేబులోంచి డబ్బులెత్తుకుపోయి స్కూల్ ఎగ్గొట్టి సినిమాలు చూసి ఇంటికి వచ్చి ఆయన చేతిలో చీవాట్లు, దెబ్బలు తిన్న సంఘటనలు ఇప్పుడు గుర్తుకొస్తే ఆయనమీద కోపంరాదు. అభిమానం వెల్లివిరుస్తుంది. ఆయనలా స్ట్రిక్ట్‌గా ఉండకపోతే ఇవాళ ఈ మాత్రం స్థాయికి వచ్చేవాళ్ళం కాదుగదా అనిపిస్తుంది. ఆయన వెళ్ళిపోయిన తర్వాత, ఇలాంటి ఆలోచనలు మరీ ఎక్కువవుతున్నాయి. అందుకేనేమో దేనివిలువైనా ఉన్నప్పుడు తెలీదు, పోయిన తర్వాతే తెలుస్తుంది అని !

పెద్దాయినైపోయినా, బెడ్‌లో ఉన్నా ఆయనున్నంతకాలం అదో ధైర్యంగా ఉండేది. ఆయన పోయిన తర్వాత ఇంటి చుట్టూ కాంపౌండ్‌వాల్ పడిపోయినట్టయింది నా పరిస్థితి. ఏదో తెలీని ఇన్ సెక్యూరిటీ.

ఇంత ప్రేమని ప్రకటిస్తున్నావు. ఆయన ఉన్నంతకాలం ఎంత బాగా చూశావ్ ? అని మీరు అడగవచ్చు. దాదాపు నాకు నలభై ఏళ్ళు వచ్చేవరకూ ఆయన బతికున్నా ఆయనతో కలిసి భోం చేసింది ఏ నాలుగయిదుసార్లో అయివుంటుంది. కారణం ఆయనంటే భయం, ఆ భయం చిన్నప్పటినుంచీ వయసుతోపాటే పెరుగుతూ వచ్చింది.

ఎప్పుడూ చదువుకొమ్మని, అటు ఇటు వెళ్ళడానికి వీల్లేదని ఆంక్షలు విధిస్తుండేవారు. అవి నాతోపాటు మా అన్నదమ్ములందరికీ బాధగా, ఇబ్బందిగా ఉండేది. అందుకే ఏ మాత్రం అవకాశం దొరికినా సినిమాకో, మిత్రులతో మరోటో చెక్కేసేవాళ్ళం. ఎక్కడికెళ్ళారని నాన్నగారు అడిగిన ప్రశ్నలకి నేనే ఏదో తెమ్మని పంపానని అమ్మ అబద్ధం చెప్పేది. దొంగచాటుగా ఇంట్లోకి రావడానికి దొడ్డి తలుపులు దగ్గరగా వేసి పెట్టేది. శబ్దమైతే నాన్నగారెక్కడ గుర్తిస్తారోనని అన్నం కలిపి, ముద్దలు చేసి కంచంలో పెట్టి మూత పెట్టేది. గుట్టు చప్పుడు కాకుండా తినేసి పడుకునేవాళ్ళం. అడిగితే అప్పుడప్పుడూ తన దగ్గరున్న చిల్లర డబ్బులు ఇచ్చేది. అందుకే అమ్మంటే అభిమానం నాన్నంటే భయంతోపాటే పెరుగుతూ వచ్చింది.

వయసు పెరిగినా పిల్లల విషయంలో ఆయన ప్రవర్తనలో మార్పులేదు. అంత కచ్చితంగానూ ఉండేవారు. ఆయన రిటైరై మేము ఉద్యోగాలు చేసుకుంటున్నా తను వచ్చి వున్న రోజుల్లో కాస్త ఆలస్యంగా ఇంటికి వస్తేచాలు 'ఏరా ఇంతాలస్యం?' అని నిలదీసేవారు. అమ్మ ముందు అలా నిలదీస్తే ఆయన అదుపాజ్ఞల్లో పెరుగుతున్నాం కాబట్టి భరించగలిగేవాళ్ళం. భార్యాపిల్లల ముందు ఎంత తండ్రయినా అలా నిలదీస్తుంటే చాలా ఇబ్బందికరంగా అనిపించేది.

ఆయన మకుటంలేని మహారాజు. సామంతరాజులు స్వతంత్రాన్ని ప్రకటిస్తే భరించలేని సామ్రాట్. 'నేను చుండూరు వెళ్ళిపోతా'ననేవారు.

మా స్వంత ఊరంటే నాన్నగారికి చాలా అభిమానం. సర్వీసులో ఉన్నన్నాళ్ళూ ట్రాన్స్‌ఫర్ వంకతో ఏయే ఊళ్ళో తిరిగారు. కనీసం రిటైరైన తర్వాతైనా వాళ్ళ నాన్నగారు కట్టించి ఇచ్చిన స్వంత ఇంట్లో గడపాలని ఆయనకుండేది. అందుకే ఏ కొడుకు ఇంటికి వచ్చినా కూతురింటికి వచ్చినా నాలుగు రోజులుండేసరికి చుండూరు వెళ్తానని బయల్దేరేవారు.

అమ్మకి మాత్రం ఆయనతో ఆ పల్లెటూరు వెళ్ళడం ఇష్టముండేదికాదు. "ఇంతకాలం ఓపికుండి చేశాను. ఇక ఆ పల్లెటూరు రాలేను. ఇంతమంది కొడుకులున్నారు. ఎవరో ఒకళ్ళదగ్గర నా జీవితం హాయిగా వెళ్ళిపోతుంది. నేను వీళ్ళ దగ్గరే ఉంటాను" అనేది.

"నువ్వు రాకపోతే నేనే వెళ్ళిపోతాను. నేనిక్కడ ఉండలేను" అనేవారు.

"ఒంటరిగా పుట్టారు కాబట్టి మీరు ఒంటరిగా ఉండగలరు. నేను నలుగురు మధ్య పుట్టినదాన్ని. నల్గుర్ని కన్నదాన్ని. నేను నలుగురిలోనే ఉంటాను. నేను మీతో రాను" కచ్చితంగా అనేది అమ్మ.

ఈ సంఘటన నా ఒక్కడి ఇంట్లోనే కాదు. మా అన్నదమ్ములందరి ఇళ్ళలోనూ జరిగేది.

అందుకే అమ్మని తమ దగ్గర ఉంచుకోవడానికి కొడుకులు, కూతుళ్ళు అందరికీ ఇష్టం ఉండేది. నాన్నగారు నాల్గురోజులున్నా కష్టంగా అనిపించేది.

ఆయనకీ మా ప్రవర్తన నచ్చేది కాదేమో, ఎవరింట్లోనూ ఉండడానికి ఇష్టపడేవారు కారు. స్వంత ఊరు వెళ్ళి, వాళ్ళ నాన్నగారు కట్టించిన ఇంట్లోనే నానా కష్టాలు పడుతూ చేయి కాల్చుకుని వంట చేసుకుంటూ గడిపారు.

ఎవ్వరం ఆయన గురించి పట్టించుకునేవాళ్ళం కాదు. అమ్మ ఉంటే ఆనందంగా ఉండేది.

ఒంటరివాణ్ణి ఎక్కడున్నా ఒకటేననుకున్నారేమో ఒకరోజు గుండె నొప్పి సాకుతో తమ తండ్రి కట్టించిన ఇల్లుని కూడా వదిలేసి, ఎవరికీ కనిపించని సుదూరతీరాలకు వెళ్ళిపోయారు.

ఈ ప్రభావం ఎంత కాదనుకున్నా అమ్మ మీద విపరీతంగా పడింది. అరవై ఏళ్ళ అనుబంధం ! మానసికంగా కృంగిపోసాగింది.

ఓరోజు అన్నయ్య ఇంట్లో పొద్దునే నిద్రలేచి ముఖం కడుక్కోవడానికి పోతోతూ తూలిపడిపోయింది. కుడికాలు, చేయి హఠాత్తుగా పడిపోయాయి. ఆమెలోని అర్ధభాగం వెళ్ళిపోవడమే అనిపించిందెందుకో నాకు. ఎంత దూరంగా ఉన్నా కొన్ని బంధాలు, అనుబంధాలు అలాంటివి.

అమ్మలో విపరీతమైన మార్పు.

కట్టు, బొట్టులోనే కాదు. ఇతర విషయాల్లోకూడా తేడా వచ్చింది.

నాన్నగారి గురించి ఆవిడ తల్చుకుంటే చాలు 'నువ్వేకదా ఆయన్ని మా అందరికీ ఓ రాక్షసుడిలా చిత్రించి, దూరంగా ఉంచింది అని' విరుచుకు పడేవాళ్ళం.

ఆయన వెళ్ళిపోయిన తర్వాత ఆయనలేని లోటు తెలుసుకుని మాట్లాడే మాటలు కావివి. ఇంతవరకూ అమ్మ ఎక్కడుంటే అక్కడ అందరికీ అన్ని పనుల్లో సాయంగా ఉండేది. ఇప్పుడు పక్షవాతంతో ఆవిడ ఎవరికీ ఏ సాయమూ చేయలేదు. అందరి సాయమూ ఆవిడే అందుకోవాల్సిన పరిస్థితి !

ఈ సత్యం నాకూ తెలుసు. అయినా నిజాన్ని జీర్ణించుకోలేని స్థితి. బాధ్యతని మీద వేసుకుంటే జీవితాంతం మోయాల్సి వస్తుందనే ముందు చూపు.

ఈ ముందు చూపే అందరికీ ఉండడంతో అందరూ ఆమె భారాన్ని మరొకళ్ళమీదకి ఎలా తోసేయాలా అని ఆలోచించడం మొదలు పెట్టారు.

"నువ్వు కావాలంటే నువ్వు కావాలి, మా ఇంట్లోనే ఉండాలని అందరూ కోరేస్థితి పోయి ఇప్పుడు మేమామెకు చేయలేమంటే మేము చేయలేము అని అందరూ తప్పించుకోవడానికి ప్రయత్నించడం ఆ ముసలి ప్రాణాన్ని ఎంతగా పిండేస్తుంటుందో అందరం గ్రహించగలం. అలాగని ఆమెని సుఖంగా

ఉంచడానికని తమ సుఖాలని త్యాగం చేయడానికి ఎవ్వరం సిద్ధంగా లేం.

అంతకుముందు మరో అన్నయ్య దగ్గర నుంచి అమ్మను తీసుకువెళ్ళిన ఇంకో అన్నయ్య "కొన్నాళ్ళు అమ్మను మీ ఇంట్లో ఉంచుకో..." అంటూ ఉత్తరం రాశాడు.

"ఆరోగ్యంగా ఉన్నంతకాలం మీ ఇంట్లో ఉంచుకుని, శుభ్రంగా అన్ని పన్లూ చేయించుకుని, ఇప్పుడు మంచాన పడ్డ తర్వాత నా దగ్గరకు పంపుతానంటున్నావా ? ఇప్పుడు మా రెండో అమ్మాయి పురిటికి వచ్చింది. నేనిప్పుడు తీసుకువెళ్ళలేను" అని వెంటనే జవాబిచ్చాడాయన.

మరొకాయనకీ రాస్తే ఆయన కనీసం జవాబు కూడా ఇయ్యలేదట. ఈ విషయాలన్నీ ఆయనే చెప్పి "మా ఇల్లు రెనవేషన్ వర్క్ పూర్తయ్యేవరకు మీ ఇంట్లో ఉంచుకో. ఆ తర్వాత నేను మళ్ళీ తీసుకువెళ్తాను" అని ఆ అన్నయ్య సరాసరి అమ్మతోనే మా ఇంటికి వచ్చి అడిగినప్పుడు కాదనడం మానవత్వం అనిపించలేదు.

నాన్నగారు పోయినా ఆవిడ ఇంతవరకూ ఎవ్వరికీ భారం కాలేదు. ఆర్థికంగా మరెవ్వరిమీదా ఆధారపడకుండా నాన్నగారి పెన్షన్ వస్తుంది. పైగా ఎక్కడున్నా కూర్చోవడం, వాళ్ళ చేతా, వీళ్ళచేతా పనులు చేయించుకోవడం ఆవిడ తత్వం కాదు. ఎప్పుడూ అందరికీ ఏదో ఒకటి చేసి పెట్టడంలోనే ఆవిడకి తృప్తి ఉంది. అందుకనే ఆవిణ్ణి తమ దగ్గర ఉంచుకోవడానికి అందరూ ఉవ్విళ్ళూరారు. ఇప్పుడావిడకు చేయాల్సి వచ్చేసరికి అందరూ తప్పుకుంటున్నారు. లోకం తీరు నాకాశ్చర్యం వేసింది. ఆ లోకంలో నేనూ ఉన్నాననే విషయం గుర్తుకొచ్చి నన్ను నేను సవరించుకోవడానికైనా ఆవిడను మా ఇంట్లో ఉంచుకుని సేవలు చేయాలనుకున్నాను.

అమ్మ కాలుపోటని విపరీతంగా బాధపడుతుండడంతో ఆసుపత్రికి తీసుకువెళ్ళాను. పెరాలసిస్ వచ్చిన కాలు తుంటిదగ్గర కీలు దెబ్బతిన్నదని డాక్టర్ చెప్పాడు. ఎక్స్‌రే తీయించాడు.

దీనికంతటికీ కారకుడైన మా అన్నయ్య మీద విపరీతమైన కోపం వచ్చింది.

మన స్కూటర్ ఎవరో అడిగి తీసుకెళ్ళి, ఎక్కడో యాక్సిడెంట్ చేసి, ఏ పార్టో దెబ్బతిన్నా మనకు చెప్పకుండా స్కూటర్‌ను మన ఇంటిదగ్గర పార్క్‌చేసి, స్కూటర్ తాళం చెవులు మన చేతికిచ్చి 'థాంక్స్' చెప్పి వెళ్ళిపోయినట్లు వెళ్ళిపోయాడు. ఎంత దుర్మార్గం !

నేను టెలిగ్రామిస్తే "మా ఇంట్లో ఆవిడేమీ పడలేదు. మీ ఇంట్లోనే పడుంటుంది. ఆవిడ కాలు బాగుచేయించే బాధ్యత నీదే !" అని ఓ ఉత్తరం రాసి, చూడడానికూడా రాలేదు.

పెరాల్టిక్ స్ట్రోక్, హిప్ ఫ్రాక్చర్ ఆపరేషన్ చేయించకపోతే పేషెంట్‌కి మరింత ప్రమాదమనీ హెచ్చరించాడు డాక్టర్.

తప్పక ఆసుపత్రిలో చేర్చాను.

ఎవరికి వాళ్ళే చూడడానికి వస్తే ఎక్కడ ఆవిడ బాధ్యత తమమీద పడుతుందో అనే భయంతో ఎవ్వరూ కనీసం చూడడానికి ఆసుపత్రికి రాలేదు.

ఆయన తరపునుంచీ డబ్బు వస్తున్నా, పిల్లలున్నా భర్త అనే అండ లోపించడంతో అమ్మ పడుతున్న వేదన అర్థమవుతోంది. నేనూ వాళ్ళలో ఒకణ్ణే అయినా వాళ్ళలా ప్రవర్తించలేకపోతున్నాను.

ఇంతకుముందు ఆరోగ్యంగా అమ్మ.

అమ్మ ఒడిలో నేను.

ఓడలు .... బండ్లు...

తిరుగుతున్న జీవిత చక్రంలో పై స్పోక్ కిందికి వచ్చింది.

ఇప్పుడు నేను పైనున్న స్పోక్‌ని, రేపు కిందికి రావచ్చు.

ఇంతమంది పిల్లలున్న ఆవిడకే ఈ స్థితి వస్తే ఒక్కడే కొడుకున్న నా భవిష్యత్తేమిటి ? ఆవిడకు నా వయసు రాదుగాని, ఆవిడ వయసు నాకు వచ్చి తీరుతుంది.

అప్పుడు నాగతేమిటి ?

'ఒరులేయవి యొనరించిన...' పద్యం గుర్తుకొచ్చింది. ఏ తప్పులు ఇతరులు నీకు చేస్తే బాధపడతావో, ఆ తప్పులు నువ్వు ఇతరులకు చెయ్యకు' ఎంత గొప్ప పద్యం... నా కొడుకే నాలా ఆలోచిస్తే ?

బుర్ర తిరిగిపోయింది.

నేను మా నాన్నగారితో పోల్చుకున్నట్లే మా ఆవిడా అత్తగారితో తనని పోల్చుకుందేమో, డాటర్ ఇన్‌లా అనే పదానికి సార్థకత చేకూరుస్తూ నా కన్నా మిన్నగా అత్తగార్ని చూసుకుంటోంది. ఆమెలో నాకు కర్మయోగిని కనిపిస్తోంది. ఆమె దగ్గరనుంచి నేను నేర్చుకోవలసినవి ఉన్నాయని నాకు అప్పుడే అర్థమైంది. మనసు తలుపులు తెరుచుకుని ఉండాలేగాని ఎవరిద్దర నుంచైనా ఎప్పుడైనా, ఏదో ఒకటి నేర్చుకోవచ్చనీ నాకర్థమైంది.

నా కొడుకుకు కేవలం నేను జీవితమివ్వడమే కాదు. సరైన జీవన మార్గాన్ని చూపించాలి. అక్బర్, బీర్బల్ కథ గుర్తుకొచ్చింది.

సుల్తాన్ ఒక గంగాళాన్ని పెట్టి, అందర్నీ ఆ గంగాళంలో తలా ఓ గ్లాసుడు పాలని పొయ్యమన్నాడట. ఎవరికి వాళ్ళే ఎలాగూ పాలు పోస్తారు కదా నేనొక్కణ్ణే నీళ్ళుపోస్తే నష్టమేమిటని అందరూ తలా ఓ గ్లాసు నీళ్ళు పోశారట. ఆఖరికి ఆ గంగాళమంతా పాలతోకాక నీళ్ళతో నిండిపోయింది. ఇంతమంది పిల్లలున్నా అమ్మ బతుకు ప్రేమతో కాక తిరస్కారంతో వీగిపోయింది. పైగా మొన్నటిదాకా ఆమె అందరికీ కావాల్సిన మనిషి ! నేడు భారమైన మనిషి !

అప్రయత్నంగా నాదృష్టి అమ్మ మీదకు మళ్ళింది. ఆవిడలో నాకు మాతృత్వంకన్నా ఆధ్యాత్మికత్వం ఎక్కువగా కనిపించింది. అడ్డాలనాడు బిడ్డలుగాని గడ్డాలనాడు కాదన్న నిజాన్ని జీర్ణించుకున్న వేదాంతిలా కనిపించింది.

ఆవిడకు ఎంతోమంది పిల్లలుండవచ్చు నాకున్నది ఒక్కటే తల్లి ! నా మనసు బాధతో మూల్గింది. ఆ మూల్గుతో ఆవిడ విషయంలో నాకున్న ద్వైదీభావం కొట్టుకుపోయింది. పోయిన తండ్రిని ఎలాగూ తెచ్చుకోలేను. ఉన్న తల్లినీ పోగొట్టుకోలేను. ఎంత ఖర్చయినా, ఎంత శ్రమపడ్డా ఆవిడను కాపాడుకోవాలి.

ఈ నిశ్చయానికి వచ్చిన తర్వాత మనసు కొద్దిగా కుదుట పడింది.

అమ్మ అటునుంచి ఇటు కదిలింది.

నా ఆలోచనలూ అటునుంచి ఇటు కదిలా

**ఇలక్షణ్ - 2000, Election - 2000**

హరీష్ హైస్కూలు ఆఖరి సంవత్సరం చదువుతున్నాడు. ఇండియానుండి అమ్మమ్మ, తాతయ్య విజిటర్స్‌గా వచ్చారు. మనవడితో ముచ్చటించాలని మహా కుతూహలపడిపోతున్నారు.

ఈల వేసుకుంటూ బయటికి వెళ్ళిపోతున్న హరీష్‌తో వాళ్ళమ్మ ''ఇదేమిట్రా - తాతయ్య, అమ్మమ్మ నిన్ను చూడాలని, నీతో గడపాలని వస్తే నువ్విలా బయటికి వెళ్ళిపోవడం బాగాలేదు" అంది.

జవాబుగా ''అవును మీ ముగ్గురికి నేను, ఇలా నా స్నేహితులతో సినిమాకు వెళ్ళడం యిష్టంలేదు. మీది పాపులర్ ఓటు. నాన్న దగ్గరినుండి నాకు ఇలెక్టర్ కాలేజీ ఓటు వచ్చేసింది" అంటూ జేబులో నుండి పదిడాల్లర్ల బిల్లు చూపించాడు.

# SUBRAHMANYAM GANTI
## M.D.,F.A.A.P

*Kind and Gentle Care for Your Child*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

*Williamsburg Commons*
*2C Auer Court*
*East Brunswick, NJ 08816*
**(732) 390-0211**

&

*906 Oak Tree Road*
*Suite E*
*South Plainfield, NJ 07080*
**(908) 822-1181**

*By Appointment Only*
*Weekends & Evenings Available*

*Most Insurances Accepted*

*Affiliated to JFK, Muhlenberg, St. Peters & Robert Wood Johnson Hospitals*

# సంస్కృతి - కాలగతి లో

(గత సంచిక తరువాయి )

-"సాయిలక్ష్మి", Hamilton,OH

పండుగలు, పబ్బాలు ఊరివారందరితో పంచుకోవడం వారికి ఆనవాయితీ. దానాలు, ధర్మాలు అధికంగా చేస్తారేమో, ఆ ఇంటకి వచ్చేవారు సోమయాజులుగారికి ఏదో ఒకటి ఇచ్చిపోతుంటారు. కనీసం రోజుకి నలుగురెదుగురు అతిధులు ఆ ఇంట్లో భోజనం చేయవలసిందే. పండుగులలో నాలుగు వర్ణాల వారికి వారివారి సాంప్రదాయ అనుసరంగా వారికి భోజనం వడ్డించేవారు. అంటే బ్రాహ్మణులకు పప్పు, నెయ్యి భోజనాలు, మడి కట్టిన బ్రాహ్మణులే వడ్డించేవారు; వెశ్యులకు ఎక్కువ పిండివంటలు, రకరకాల పొడులు, మిగతావారికి పప్పు పులుసులు,పచ్చళ్ళు, పచ్చిఉల్లిపాయలు, పచ్చిమిరపకాయలు వేశేవారు. అన్నిఆధరువులతో పాటు అదనంగా వారికి కావలసిన విధంగా వడ్డించేవారు. సోమయాజులు గారి కుటుంబ సభ్యులు తప్పకుండా అందరిని ఆదరించి అన్ని కనుక్కొని వడ్డనకు పురమాయించేవారు. పనివారు, ఊరిలోని పనివారు పండుగలలో నాలుగయిదు బారులు వెనుక నున్న పెరడులో కూర్చుని తినే వారు. గంగరాజు ఇంట్లో పనిచేసినప్పటికి వారితో తినేవాడు కాదు. మేము రాజులం అని దానికి ముందున్న వరండాలో ఇంకో నలుగురు రాజులుతో భోంచేసేవాడు. ఒకసారి ప్రక్కఊరి జమిందారు, రంగరాజు గారు వస్తే వారి ప్రక్కన కూర్చొటానికి తయారయ్యాడు. వారికి అరటిఆకుల్లో పింగాణి కంచాలు పెట్టి, అందులో అన్నం, చిన్నచిన్న గిన్నెల్లో ఆధరువులు వడ్డించేరు గంగరాజుని అక్కడ కూర్చొనివ్వలేదని అలిగితే, సోమయాజులు గారు కల్పించుకొని "చిన్నపిల్లాడు! మోజు పడుతున్నాడు" అని జమిందారు గారికి కొంచెం దూరంలో కూర్చొ పెట్టి సహ పంక్తి కలిపించారు. అయినా గంగరాజు "నాకేం మోజు లేదు. మేము రాజులం" అని పౌరుషంతో పలికేడు. అసలు గంగరాజు పేరు, వీర్రాజు. వాడు పంటలకు నీళ్ళు పెడుతూ ఉండేవాడు. అది చూసి సోమయాజులు గారు, "పంటకి గంగ పెడుతున్నావురా, గంగ రాజు!" అనే వారు. అలాగే వాడి పేరు గంగరాజు అయింది. తరువాత వాడు ప్రక్క ఊళ్ళో బడికి వెడతానంటే చదువు చెప్పిస్తున్నారు సోమయాజులు గారు. ఇంట్లోనే అట్టిపెట్టుకొని భోజనం పెడుతున్నారు. ఇప్పుడు వాడు పూజకు పూలు కోసుకు రావటం చేస్తున్నాడు. సోమయాజులు గారితో సంభాషణ, పురాణాలు వినటం అవీ చేస్తూంటాడు.

సాయంత్రాలు గుడి ప్రక్కన జరిగే పురాణానికి ఎవరెనా రావచ్చు. ఆయన ఉద్దేశంలో జ్ఞానం సంపాదించటానికి కులమతాలు అడ్డురావని ఆయన అభిప్రాయం. సంస్కృతి, సంప్రదాయం, ఆచార వ్యవహారాలు మాత్రం కుల, మత ధర్మంగా పాటించాలని ఆయన నమ్మకం. లేకపోతే పరధర్మం భయానకంగా తయారె కులము, మతము భ్రష్టు పడతాయని ఆయన నమ్మకం. సంఘపురోభివృధ్ధికి అడ్డు గోడలని ఆయన అనుకుంటారు. వంశపార్యంపర లక్షణాలు, కులాచారాలు, సంఘ విధులు, ఆంక్షలు మనిషి పురోగమనానికి తోడ్పడతాయని ఆయన నమ్మకం. ముఖ్యంగా వివాహాలలో ఇవి పాటిస్తే వారికి పుట్టిన వారు సలక్షణాలతో పుట్టి సంఘానికి తోడ్పాడుతారని అనుకుంటారు. కులాంతర వివాహాలు, మతాంతర వివాహాలు ఆయన మెచ్చరు. అలా అని ఆయన ఛాంధస భావాలు గలవారు కాదు. కర్మసిధ్ధాంతలమీద, విధి విలాసం మీద నమ్మకం ఎక్కువ. బ్రిటిష్ వారి పాలనలో సమాజము లోని మార్పులు చూస్తూ చింతించినా వారు నెలకొల్పిన విద్యాశాలలు, వాహనాలు చూసి మెచ్చుకొంటారు. కూతురుకు ఇంగ్లీషు చదువు నేర్పించారు. వీరేశలింగంగారి బాల్యవివాహల రద్దును మెచ్చి తమ కొడుకులకు రజస్వల అయిన అమ్మాయిలనే పెళ్ళి చేశారు. ఆయన వితంతు వివాహాలను కూడా మెచ్చు కొనేవారు. సోమయాజులు గారి ఇంటిలో ఏంత ఆచారవ్యవహారాలున్నా బ్రిటిష్ వారి హంగులు పింగాణి సామాను, బొమ్మలు, గాజు వస్తువులు రిబ్బనులు, సిలుకు బట్టలు లాంటివి ఉంటూనే ఉంటాయి. అప్పుడప్పుడు గుడి మండపములో హరికథలు, పౌరాణిక నాటకములు ఊరి జనానికి చూపిస్తుంటారు. అటువంటి పరోపకారి, సత్సాంప్రదాయల సోమయాజుల గారి సంస్కృతి గంగ పాలైంది. విధివిలాసానికి సోమయాజులుగారు నవ్వుకొన్నారు.

సోమయాజులు గారి ముద్దుల కుమార్తె "సంస్కృతి". ఆయన నలుగురు కొడుకుల తరువాత నట్టింట లక్ష్మిలా పుట్టిన కూతురుకు "సంస్కృతి" అని పేరు పెట్టారు. అలార్లుముద్దుగా అరచేతుల్లో పెంచారు. రామాయణ, భారత భాగవతాలతో పాటు ప్రక్క ఊరి బడిలో ఇంగ్లీషు కూడా నేర్పించారు. అయిదో తరగతి తరువాత ఇంటిలోనే అన్నీ నేర్పించారు. తల్లి దగ్గర దేముని స్తోత్రాలు అన్నీ నేర్చుకొన్నది పూజలతో పాటు. సోమయాజులు గారి పూజ వేళకు పూజ గది శుభ్రం చేసి, పూజ సామాగ్రి సిధ్ధం చేయటం సంస్కృతి పని. వదినల దగ్గర ముగ్గులు, కుట్లు, అల్లికలు అన్ని నేర్చుకొంది. ఎప్పుడూ నవ్వుతూ, స్నేహంగా ఉండే సంస్కృతి అంటే అందరికి ఇష్ఠమే కానీ ఆ అమ్మాయి పేరు పలకాలంటే అందరికి కష్ఠమే. ఎవరెనా సరిగా పలకలేక పోతే సోమయాజులు గారు స్వయంగా వారికి సరిగా పలికేదాకా నేర్పేవారు. గంగరాజు మాత్రము చక్కగా పలికేవాడు. రోజు ఉదయాన్నే గంగరాజు పూజకు పూలు తెచ్చి సంస్కృతికి ఇచ్చేవాడు. ఆ పూలని మెచ్చుకొనే సంస్కృతిని చూసి ఆనందపడి, ఆమె కోసము కష్ఠపడి రకరకాల పూలు ఆ చుట్టు ప్రక్కలనుండి సేకరించి తెచ్చేవాడు. అవన్ని దండలు కట్టి దేముడిని అలంకరించేది. ఒకరోజు గంగరాజు, "సంస్కృతి గారూ! అన్ని పూలు దేముడికి పూజ చేస్తున్నారు, కానీ మీరు కొన్ని పూలు బారు జడనిండా పెట్టుకుంటే బాగుంటుంది కదండీ" అని అన్నాడు. "అంటే పూల జడ వేసుకోమంటావా, గంగరాజు" అని అన్నది. అవునండీ! మీరు పూలజడ వేసుకోండి. నేను ఎన్నిరకాల పూలు తెస్తానో !" అని చిలిపిగా నవ్వేడు. అప్పుడే నూనూగు మీసాలతో నున్న గంగరాజు చిలిపినవ్వు ఆకట్టుకొంది సంస్కతిని. ఆ రోజు నుండి సాధ్యమెనంత వరకు సాయంత్రాలు పూలజడ వేసుకొనేది. చిన్నవదినను తీసుకొని పురాణానికి వెళ్ళేది. గంగరాజుకు "నువ్వు తెచ్చిన పూలే " అని చూపించేది. ఒకరోజు ఒక్కతే పురాణానికి వస్తూంటే గంగరాజు దారిలో కనిపించి, "సంస్కృతి గారూ! మీ పూలజడ ఎంతో అందంగా ఉందండి. మీరు కూడా ఎంతో అందంగా ఉన్నారు." అని ఇంకా "ఒక్క పూవుకే మంచి వాసనుంటుంది కదా, ఇన్ని పూవులకు ఎంతవాసనుంటుందో " అని అన్నాడు. సంస్కృతి అమాయకంగా "చూడూ ఎంత వాసనుంటుందో" అని వెనక్కితిరిగి నుంచుంది. గంగరాజు వెంటనే జడను చేతిలోకి తీసుకొని బారు పొడవున వాసన జూస్తూ ఆమె మెడ ప్రక్కన పెదవులు తాకించాడు పరవశంగా. ఆంతకు ముందే పరవశంగా ఉన్న సంస్కృతి మెడకు తగిలిన అతని పెదవులకు ఉలికిపడి గుడి మండపము వెపు వడివడిగా తడబడుతూ నడిచింది. గంగరాజు తన తొందరపాటుకు భయపడుతూ గుడి మండపానికి వెళ్ళాడు. అప్పటికే సంస్కృతి మొదటివరుసలో కూర్చుని పూలజడను ముందుకువేసుకొని పూలను నెమ్మదిగా తడుముతున్నది.

గంగరాజును చూడగానే సిగ్గుతో తలవంచుకొని పూలజడను వాసన చూసింది. అది చూడగానే గంగరాజుకు చాల ధైర్యము వచ్చేసింది. సంస్కృతిని చూస్తూ చిలిపి నవ్వులు నవ్వుతూనే ఉన్నాడు. అలా మొదలయిన ప్రేమ చిగురించి మొగ్గలు తొడిగింది.

ఆ రోజు పురాణంలో జాబాలి, సత్యకాముని కథ చెప్పారు సోమయాజులు గారు. జాబాలి కొడుకు విద్యాభిలాషతో గురువుల వద్దకు వెళ్ళి, తన తండ్రి ఎవరో తెలియదని, కుల గోత్రాలు తెలియవని కాని జాబాలి కొడుకునని తెలియజేస్తాడు. గురువు "నిర్భయంగా సత్యము చెప్పగలిగావు. సత్యము చెప్పగలిగినవాడే బ్రాహ్మణుడు." అని సత్య కాముని శిష్యునిగా అంగీకరిస్తాడు. ఈ కథను విన్న సంస్కృతి ఆ రోజు రాత్రి తండ్రితో "నాన్నగారూ! నేను గంగరాజును వివాహమాడతాను" అని చెప్పింది. కూతురు ఏం కావాలన్నా తండ్రిని నిర్భయంగా అడిగేది. అలాగే అడిగిన కూతురు మాటలువిన్న సోమయాజులు గారు నిర్ఘాంత పోయారు. కాసేపు ఏమీ మాట్లాడలేదు. సంస్కృతి తిరిగి జడ రిబ్బను కావాలన్నంత మామూలుగా అడిగింది. పట్టుమని పదమూడేండ్లలేని కూతురు అడిగిన వెఖరిని అంచనా వేస్తున్నారు సోమయాజులు గారు. కాసేపు అయ్యాక, "సంస్కృతీ! నీ కప్పుడే పెళ్ళిచెయ్యాలని అనుకోలేదు. అయినా గంగరాజు ఎవరు? అయినా ఎందుకు అతన్ని పెళ్ళి చేసు కోవాలని నిర్ణయించావు? అని కూతురుతో నెమ్మదిగా అన్నారు. "మన గంగరాజే. అతను నన్ను ప్రేమిస్తున్నాను అని చెప్పి, నా కిష్టమైతే పెళ్ళి చేసుకొంటానన్నాడండీ" అని అతను జాబాలి కొడుకు సత్యకాముడిలా నిజం చెప్పాడండీ." అని తలదించుకొని చెప్పింది. అంటే నిజం చెప్పాడు కనుక బ్రాహ్మణుడు అనుకుందన్నమాట. తెల్లనివన్ని పాలు, నల్లని వన్ని నీళ్ళు అనుకునే ఈ వయసులో కూతురికి ఎలా చెప్పాలా అని సోమయాజులు గారు ఆలోచించి, మరి అతను మన పనివాడు కదా! మన దయాదాక్షిణ్యాల మీద బతుకుతున్నాడు." అని అన్నారు. సంస్కృతి ఏమీ జవాబు చెప్పకుండా, "నేను అతనినే పెళ్ళి చేసుకొంటాను" అని గట్టిగా అంది. కూతురు ఏదైనా కావాలి అని అనుకుంటే ఏంత మంకుపట్టు పడుతుందో తెలిసి ఆయన అక్కడ్నుంచి ఛివాల్న వెళ్ళిపోయారు. ఎన్నో పురాణకథలు చెప్పారు. అందులోంచి తనకు కావలసిందేదో అదే తన కూతురు "సంస్కృతి" గ్రహించుకో గలిగింది ముందు జరగబోయే వాటికి నాందీగా. పసి హృదయానికి ప్రేమ తప్పితే ఏం తెలుస్తుంది. గంగరాజుని పిలిచి చీవాట్లు వేద్దామనుకొన్నారు కాని వాడూ పసివాడే అని అనుకొన్నారు. ఇంట్లో ఏంత చెప్పినా వినని కూతురిని పిలిచి, " రేపు మంచిది. ఈ గ్రామ పెద్దగా నేను నీకు పెళ్ళి చేయలేను. కానీ తండ్రిగా మానవతా వాదిగా నీకు కొద్ది రొక్కము ఇస్తాను . నువ్వు, గంగరాజు వెళ్ళిపోవచ్చు" అని చెప్పారు. లోపల బాధనంతా "విధివిలాసము" అనుకొని నొక్కేశారు. తాయిలం దొరికినంత సంతోషంగాను సంస్కృతి గడప దాటింది. గంగపాలైంది.

సంస్కృతిని గంగరాజు చేయి పట్టుకొని ప్రక్కఊరి గూడానికి తీసుకొని వెళ్ళాడు. కందిన కాళ్ళల్లో, ఎర్రబడిన మొఖంతో అడుగు బెట్టగానే అడుగులకు మడుగులొత్తారు గూడెం వాళ్ళు. రాజు పెళ్ళాం రానెమ్మ వచ్చినదని సంబరం చేశారు. అలసిన సంస్కృతి వారి భాషను అర్థం చేసుకోటానికి ఏమీ ప్రయత్నించలేదు. బొమ్మలా నిలబడింది. ఇచ్చిన పాయసాన్ని గడగడ త్రాగింది. కానీ ఆ రాత్రి జరిగిన "కల్లు" సంబరాన్ని భరించలేక పోయింది. "కల్లు త్రాగిన గంగరాజుతో కలలు పంచుకోలేక పోయింది." అది చివర వరకు ఒక కల్లగా మిగిలి పోయింది.

తెల్లవారాక గాని సంస్కృతికి తన జీవితం తెల్లారి పోయినదని తెలిసిరాలేదు. గూడెంలోని మనషుల భాష, పరిసరాలు, రొచ్చు, తన గుడిసె చూసేటప్పటికి వెగటు పుట్టింది.గంగరాజుకు చెప్పుకొని ఏడిచింది. తన ఇంటికి పంపమని ఏడిచింది. "మేము రాజులం. మా రాణివాసానికి వచ్చిన వారిని వెనక్కి పంపము" అని కొంత చదువుకొన్న గంగరాజు జవాబిచ్చాడు.. రెండు రోజులు ప్రేమగానే చూచాడు కాని వేరే కులపు పిల్ల పెళ్ళికి పనికిరాదన్న తమ కుల పెద్దలతో ఘర్షణ పడుతున్నప్పుడు విసుక్కుంటూనే ఉన్నాడు. సొంతంగా తనే పసుపుకొమ్ముతో సంస్కృతి మెడలోతాళి కట్టాడు. గంగరాజును చూసే వాళ్ళ చుట్టం "రానెమ్మ రాని లా కుర్చుంటే ఏం కుదరదు. తనకు చేపల పనిలో సాయం చెయ్యాలి అని చెప్పింది. గంగరాజు "ఆ అమ్మాయి బ్రాహ్మణుల పిల్ల. అలాటివి చేతకావు " అని అన్నాడు. "అట్టాంటే ఎట్టాగ? పెనిమిటి ఎట్టా సెపితే అట్టనే సెయ్యాలి. అదే నాయము, ధమ్మము" అని చెప్పింది. సంస్కృతి అప్పుడు ఏడుస్తూ పని చేసినా తరవాత గంగరాజు చుట్టం ఏంత చక్కగా చెప్పిందో తన ధర్మాన్ని అనుకొనేది. మగవాడు ఎలాచెపితే అలాగ అతని భార్య, పిల్లలు వింటారు. అతని స్వభావాన్నే కాక అతని సంస్కృతిని బట్టి కూడా. అందుకే ఆడది గడపదాటితే ఆమె జీవితధర్మము, సంస్కృతీ కూడా మారి పోతాయి.

ఆ తరవాత సంస్కృతిని తీసుకొని గంగరాజు వేరే ఊరికి వెళ్ళాడు. పిఠాపురం దగ్గరున్న చిన్న పల్లెటూరు. సంస్కృతి తన అసలు పేరె మరిచి పోయింది. రానెమ్మగానే ఉండిపోయింది. ఆమె తెచ్చిన కొద్ది రొక్కంతో మేకలు కొని పిఠాపురంలో కసాయి వాళ్ళకి అమ్మడం మొదలు పెట్టాడు. రానెమ్మ గుడిసెను చక్కబెట్టటం, గంగరాజుని ప్రేమించటం తెలుసుకొంది. ఎప్పుడైనా తన సంస్కృత పద్యాలు, శ్లోకాలు చదివితే గంగరాజు తండ్రిని అన్నలను వెక్కిరించేవాడు. బ్రాహ్మణ్యాన్ని తిట్టేవాడు. దానితో రానెమ్మ అవన్ని మరిచేపోయింది. నెమ్మదిగా అతను ఆవేశపరుడు, పౌరుషవంతుడని తెలుసుకొంది. ఎవరైనా అతనిని ఏమైనా అంటే తన భుజబలం చూపించడానికి వెనుకాడే వాడు కాడు. అయినా రానెమ్మను బాగానే చూసుకొనేవాడు. రానెమ్మ కూడా అతనికి ఎదురు మాట్లాడేది కాదు. గంగరాజు తన పని హడావుడిలో తిరుగుతూ ఎప్పుడో అప్పుడు ఇంటికి వస్తాడు. ఆ వేళకు రానెమ్మ అతని అవసరాలు అన్నీ తీర్చాలిసిందే. అతను ఏం చేస్తాడో రానెమ్మకు తెలియనే తెలియదు. కన్నవారిని ఏనాడో మరిచిన రానెమ్మను పరిసరాలు కూడా రాటు తేల్చాయి. ఒకసారి పక్కింట పెద్దిరాజు రానెమ్మ చేయి పట్టుకోబోతే అరిచి అతన్ని నానా తిట్లు తిట్టింది. గంగరాజుకు చెప్పి పెద్దిరాజును కొట్టించింది. ఇప్పుడు ఆ పేటలో రానెమ్మంటే అందరికి హడలు.

దశ జీవితం : గంగరాజు ఆవులని కూడా కొని అమ్మటం మొదలు పెట్టాడు. చేతిని డబ్బాడు తున్నప్పుడే రానెమ్మ కడుపు పండి "దశ" పుట్టింది. గంగరాజు దశ తిరిగిందని తన కూతురుకా పేరు పెట్టాడు.. రానెమ్మ పరిసరాలతో సహవాసం చేసి రాజుల లక్షణాలన్ని పాటించటం మొదలు పెట్టింది. ఘోషా పద్ధతి, గుర్రపు వాహనాల్లో తిరగటం లాంటిహంగులతో ఉన్నా స్వతహాగా ఉన్న దయా, కరుణ లాటివి బయటకి వచ్చి రానెమ్మకు పేరు తెచ్చాయి. కూతురు దశ పెరుగు తున్నకొద్ది రానెమ్మకు తన తల్లిదండ్రుల ప్రేమ అర్థమైంది. వారి ఆవేదన తన పట్ల అర్థమైంది. తను గంగరాజుతో వచ్చేయ్యడంవలన వచ్చిన ఫలితము తెలిసి వస్తోంది. కూతురి పెళ్ళితో అది నిర్ధారణ అయింది. దశ తనకు బంధువులు ఎవరూ లేరని,తల్లి వెపు,తండ్రి వెపు బంధువులు ఉన్నా రానివ్వరని తెలిసినపుడు ఎంతో ఏడిచింది. వారందరిని ఎప్పుడో అప్పుడు కలవాలని నిర్ణయించుకొన్నా తల్లి వారి గురించి ఏమైనా చెపితే ఒక రకమైన నిర్లక్ష్య ధోరణి చూపించేది. అందుకని రానెమ్మ తన తల్లిదండ్రుల గురించి చెప్పడమే మానేసింది...

కూతురు "దశ" మాత్రము తండ్రి గారాబం వలన డబ్బే ముఖ్యం అన్నధోరణిలో పెరిగింది. అహంకారము,పట్టుదల, స్వార్ధంతో పెరిగింది. ఇంగ్లీషు చదువు కూడా చదివింది. కాని గంగరాజు పెళ్ళి చెయ్యాలను కొన్నపుడు మాత్రం రానెమ్మ, గంగరాజుల పుట్టుపూర్వోత్తరాలు బయటకి వచ్చి అటు బ్రాహ్మలు కాని ఇటు రాజులు కాని "దశ" ను పెళ్ళి చేసుకోవటానికి ముందుకు రాలేదు.

గంగరాజు మకాం కాకినాడ దగ్గర ఉన్న యానాంకి మార్చాడు. అక్కడకు అప్పుడప్పుడు దొరల షిప్పులొస్తాయి. మంచి మందు, బయట దేశాల రకరకాల వస్తువులు దిగుతాయి. దొరలతో స్నేహం చేసి మందు చవగ్గాకొని జమిందారులకు అమ్ముతాడు గంగరాజు. అప్పుడే "రత్నం కిరాణా కొట్టు" యజమాని సుబ్బయ్య సెట్టితో పరిచయం అయింది. అతను జమిందారుల ఇంటికి కిరాణా సరుకులు పంపిస్తాడు. సుబ్బయ్య సెట్టికి ఒక కొడుకున్నాడు, వెంకటరత్నం. అతను తండ్రికి కిరానా కొట్టులో సాయం చేస్తూ వ్యాపారమెలుకువలు నేర్చుకొన్నాడు. కొద్దికాలం పక్కఊరి బడికి వెళ్ళాడు. వెళ్ళడం, రావడం వరకే. అది చూసి వాళ్ల నాన్న తన కొట్టులో నే అట్టిపెట్టుకొన్నాడు. సుబ్బయ్యసెట్టికి వ్యాపారం బాగా పెంచాలని ఉంది. అటువంటి సమయంలో గంగరాజు తన కూతురు దశని వెంకటరత్నం పెళ్ళిచేసుకొంటే బట్టల దుకాణం పెట్టిస్తానని చెపుతాడు. సుబ్బయ్య సెట్టికి తన కులపు పిల్లని కోడలుగా తెచ్చుకోవాలని ఉన్నా డబ్బు మీద ఆశ గంగరాజు కూతురు "దశ" ను కోడలిని చేసుకోవటానికి ఒప్పుకొంటాడు. గంగరాజు చాలా కట్నం, లాంఛనాలు ఇచ్చి వెంకటరత్నంకు దశ నిచ్చి పెళ్ళి చేశాడు.

దశని, వెంకటరత్నాన్ని గుంటూరు తరలించేస్తాడు. అక్కడ వెంకటరత్నం "కనకం దుస్తులు" అని వ్యాపారం మొదలు పెట్టాడు. దశ అతనికి చేయూత నిచ్చింది. జమిందారులకు పెద్ద ఇంటి వాళ్ళు ఇంటికి వెళ్ళి పట్టు చీరెలు, పంచలు మొదలగు దుస్తులు ఇస్తూండే వారు. దానితో వారి పరపతి పెరిగింది. గంగరాజు విదేశి సరుకు కూడా వారికి ఇవ్వటం మొదలుపెట్టారు. దశకు నాలుగు ఇంగ్లీషు ముక్కలు రావటం మూలానా కిరస్తానీ దొరలతో మాట్లాడి వాళ్ళకి బట్టలు అమ్మడం మొదలు పెట్టింది. దానితో బట్టల వ్యాపారస్తుని భార్య అని పేరు, గౌరవం వచ్చింది సొసైటిలో. ఎప్పుడు సొసైటీలో స్నేహితులతో తిరుగుతూనే ఉండేది. లేడీస్ క్లబ్ లో మెంబరు అయింది. మిసెస్ దశా వెంకటరత్నం అయింది. నగలు, నాణ్యాలతో తన పేరును నిలుపుకోవాలని అనుకుంటుంది. ఇంటిని, వెంకటరత్నంని పట్టించుకోవటము తక్కువైంది. స్వతహాగా వెంకటరత్నం తిండి మనిషి. ఇరవై నాలుగు గంటలు పిండి వంటలు లాంటివి ఏవో ఒకటి నమలటం అలవాటు. దశ వంట నచ్చక "చంద్రమణి" అనే వేశ్య విధవరాలిని వంటకు పెట్టాడు. అందుకని ఇంకా దశకు తిరుగుడు ఎక్కువైంది. అయినా ఇద్దరు కొడుకులు, ఒక కూతురు పుట్టారు. వారిని కూడా చంద్రమణికి అప్పచెప్పి దశ తిరుగుతూ ఉండేది. లోకము వెంకటరత్నం చంద్రమణితోనే ఎక్కువ గడపుతాడని అన్నప్పటికి తన నిర్లక్ష్య స్వభావంతో పట్టించుకొనేది కాదు. మగపిల్లలు తండ్రి నోట లోంచి, ఆడపిల్ల తల్లి స్వభావంలోంచి ఊడిపడ్డారు. మగపిల్లలను వేరే ఊరులో బోర్డింగు స్కూల్లో చదివించి వ్యాపారాల్లో తొందరగా ఇరికించాడు. వారిద్దరికి తమ కులపు పిల్లలను ఇచ్చి ఘనంగా పెళ్ళి చేశాడు. తల్లి, తండ్రి, చంద్రమణి వ్యవహారాలను చూచిన మగపిల్లలు వేరే కాపరాలు పెట్టేశారు. కూతురు "సంపద" (1933లో పుట్టింది) గుంటూరు లోనే చదివింది. మెట్రిక్ పరీక్ష పాసయింది. ఎప్పుడూ చురుకుగా ఉండేది. కులవిభేధాలు, వరకట్నాలు, ప్రేమవివాహాలు, మీద బ్రహ్మాండంగా ఉపన్యాసాలిచ్చేది. (కనుపర్తి వరలక్ష్మమ్మగారి స్త్రీ హితైషిణి మండలి, సర్వశ్రీ ఊటుకూరి లక్ష్మీకాన్తమ్మ, వెలగపూడి వైదేహిల స్త్రీల కుటీర పరిశ్రమల సహకార సంఘాలు నడుపుతూ ఉండేవారు. వారియొక్క ప్రభావం చాల ఉండేది సంపద మీద. వారు నడిపే సంఘాలకు అంతో ఇంతో విరాళాలు పంపేది.)

ఒకసారి ఇంటరు కాలేజి డిబేట్లలో "ఓబులేశ్" తో పరిచయమైంది. స్వాతంత్ర్యం వచ్చాక యువతీయువకుల ఉత్సాహాలు ఎక్కువయ్యాయి. ఓబులేశ్ అప్పటి రాజ్యాంగంలో ఒక మంత్రి బావమరిది వరుస అవుతాడు. ఎప్పుడూ గాబర్డీను పాంటులూ, పూల చొక్కాలూ, జేబులో కనిపించే కొత్త రూపాయ నోట్లు, ఎడమ చేతికి బంగారు వాచీ, కుడిచేతులో సిగరెట్టు అచ్చు ఆ రోజుల్లో ఉండే సినిమా హీరోలా ఉండేవాడు. అమ్మాయిలు అతన్ని చూసి చూడనట్లు సిగ్గు పడితే అబ్బాయిలు అతన్ని "గురూ, గురూ" అంటూ వెంటబడేవాడు. అనర్గళంగా ఉపన్యాసా లిచ్చేవాడు. తరువాత అయ్యే ముఖ్యమంత్రి అతనే అని అనుకునేవారు అందరూ. ఆ ఉపన్యాసాలు వినే "సంపద" ప్రేమలో పడింది.

సంపద తల్లి దశ, ఓబులేశ్ గురించి విన్నపుడు, తన స్టాటస్ కూతురు పెంచుతోందని మంత్రిగారి చుట్టాన్నిఅల్లుడుగా తెచ్చుకొనేందుకు ఏమాత్రం బాధ పడలేదు. "ఆడ కూతురు ఆడదే .. అంటే ఆడుండేదే కానీ నాది కాదు" అని వెంకటరత్నం సంపద ఓబులేశ్ని పెళ్ళి చేసుకుంటానికి ఒప్పుకొన్నాడు. అసలు రహస్యం గవర్నమెంటు కాడి నుంచి పర్మిట్లు, మంత్రిగారి సిఫారసులతో పలుకుబడి, ఆయన బావమరిది తన అల్లుడవటం కంటే విశేషం ఏముంటుందనుకున్నాడు. సంపద అమ్మమ్మ "ఈ జీవితాలు ఎటు వెడతాయో!" అని నిస్పృహగా అనుకుంది. గంగరాజు మాత్రం ఏమీ అనుకోలేదు. మనుమరాలి పెళ్ళికి ఇరువురూ పది రోజులముందే వచ్చారు.

ఒకరోజు సంపదకు అమ్మమ్మ రానెమ్మ గురించి తెలుసుకోవాలని పించింది. సరదాగా ప్రారంభించిన సంభాషణ ఆవిడ జీవిత చరిత్ర చెప్పేదాకా వెళ్ళింది. రానెమ్మ పేరు సంస్కృతి అని, ఆవిడ తన పేరునే కాక పుట్టి పెరిగిన సంప్రదాయాన్ని మరిచిపోయిందని తెలిసినపుడు కొంచెం ఆశ్చర్య పోయింది. ఎందుకంటే స్వాతంత్రము కొరకు అన్ని కులాలవారు కలసి,మెలసి కష్టపడ్డారు. కాని పరస్పరం గౌరవించుకొని ఎవరి ధర్మాన్ని వారు పాటించారు. అంటే ఇంకా కులవిభేధాలు పోలేదు. అటువంటిప్పుడు సంస్కృతి తన చిన్నతనంలోనే కట్టుబాటు దాటిందంటే .. . అని సంపద ఆలోచిస్తూంటే.. .. రానెమ్మ ఇలా అంది.

"తెలిసీ తెలియనితనంలో గంగరాజుని పెళ్ళిచేసుకొన్నా అందరిలా భర్త జీవితం తన జీవితం అనుకుంది. అందుకని తన కట్టుబాట్లు వదలేసి మళ్ళీ తన భర్త కుల కట్టుబాట్లు నేర్చుకొంది. అది అడచెక్క మీద పోక లాటిది. రెండు కులాల వారు తమని వెలివేశారు. రాకపోకలు తగ్గించారు. కానీ డబ్బూ, దానితోపాటు హంగులూ వచ్చినా కూతురు దశను పెళ్ళా డటానికి ఎవరూ ముందుకు రాలేదు. సహజంగా మిగతా తక్కువ కులాలవారికి సహాయంగా ఉండటము వలన వారు సిద్ధంగా ఉన్నాతన పెనిమిటి గంగరాజు ముందుకు రాలేదు. ఇదంతా చూసి మనసులో సంఘర్షణ మొదలైంది. తను తన కులాన్ని మరిచిపోయింది. గంగరాజు తన కులాన్ని మరిచిపోలేదు, తనని మరచి పోయేటట్లు చేశాడు. కాని స్వార్ధంతో ఇంకో కుల వ్యక్తిని వెంకటరత్నాన్నితనలో కలుపుకున్నాడు. వెంకటరత్నం కులధర్మంతోనే తన కులాన్ని పటిష్టము చేసుకొన్నాడు. అంటే కులం అన్నది మనిషి మనసులో గాని వేరే ఎక్కడా లేదని తెలుసుకొంది. దశ పెళ్ళి అయ్యాక మళ్ళీ పురాణాలు, ఉపనిషత్తులు, భగవద్గీత చదవడం మొదలుపెట్టింది...

(సశేషం)

Sri Sarada Vedagyana Prasadam



శ్రీమద్భాగవతము

Telugu Puranam

*A total of 30 hours of recording*

on 10 video cassettes

discourse by

Brahmasri

Malladi Chandrasekhara Sastry

*Contact for full particulars:*

Sri. Sarada Vedagyana Prasadam

P.O.Box No: 604, McLEAN, VA 22101, USA

WEB: www.vedant.org

Email: info@vedant.org

Phone:(800) 209-1690, Fax: (703) 578-0603

The 13th North America Telugu Conference
June 29, 30 and July 1, 2001
Pennsylvania Convention Center, Philadelphia, PA, USA
(Supported by Telugu Association of Greater Delaware Valley, Inc.)

E-Mail: info@tana2001.net Fax #: 215-362-3806 Web page: www.tana2001.net

Our Youth are our Heritage

# Invitation to Participate in Cultural Programs

The Cultural Committee invites applications from Telugu artists (professional & amateur) to participate and perform at the 13th North America Telugu Conference. Groups and individuals can apply to perform as part of the main conference cultural program or compete in one of our many cultural competitions. The winners of our cultural competitions will also make it into one of the conference performance stages. Our emphasis in this program will be to reflect Telugu culture and heritage representing the best of both worlds. We recommend creative items that will evolve around our Telugu culture. This list includes, but is not limited to:

- **Songs (Vocal) – Light Music / Classical Music / Folk / Movie**
- **Dances – Folk / Classical / Movie** ·
- **Comedy Skits**
- **Jokes/Humorous Speeches**
- **Instrumental Music**
- **Fashion Shows ***
- **Dance Dramas**
- **Short Plays**
- **Mimicry and Ventriloquism**
- **MonoAction**
- **Any other interesting and entertaining item**

(* Group parade and/or individual participants willing to work with our assigned choreographer/organizer.)

## Rules for Cultural Programs

We encourage the participating artists/choreographers/organizers to familiarize themselves with the following rules and regulations:

- It is mandatory that all participating artists and choreographers must register for the conference.
- We prefer all items to be in Telugu except youth programs which may be bilingual.
- Items should be of high quality and captivating to the audience.
- All items will be reviewed by an **audition/screening committee** for quality, length, presentation and appropriateness.
- Group items will be given priority over solo items in general.
- The composition of each classical dance must contain both Abhinaya and Nritta.
- All artists should send a video tape (singers should send an audio tape, script for short plays/skits…) of the item they intend to perform..
- Completed entry forms should reach the Cultural Committee by **March 15,2001** and good quality tapes (audio/video) or CD, with song number on CD, should reach the Cultural Committee by **April 2, 2001.** Cassette/CD should be labeled with performer name(s). Poor quality tapes will not be reviewed. If you want your tapes returned after the review, you must include self addressed envelope with sufficient postage. Cultural Committee is not liable for the lost tapes or misplaced communications.
- Selected performers are required to bring their own costumes, settings and any other required stage decorations for their performance, unless agreed in writing by the Committee ahead of time.
- The decision of Cultural Committee is final and non-negotiable. Decisions of the committee will be communicated to the artists by **April 15, 2001**.
- Selected programs will be presented to the TANA Conference Audience on the main stage and/or dine-in entertainment stages.
- Props and costumes will make a lot of impact, so, all performances should include props and good costumes as much as practical.
- Selected performers will be given a 13th North American Telugu Conference Participation Award.

Please complete the enclosed entry form and mail it to the address given or download, fill-in and send by e-mail. If you are interested in participating in the **cultural competitions**, please use the ***separate entry form for cultural competitions***. Please feel free to spread the word amongst your friends who may also participate in these cultural programs. We like to encourage all the talented artists to participate and we sincerely hope to see you in Philadelphia.

If you need further clarification, please don't hesitate to contact by e-mail: info@tana2001.net or call Damu Gedala at 856-782-9881, Saroja Sagaram at 215-699-6367 or Krishnam Raju Vegesna at 215-361-8049 or Jana Allada at 215-362-3806/-9182, or mail to TANA 2001, P.O. Box 144, Chalfont, PA 18914-0144, Fax No.: 215-362-3806. NOTE: e-mail is preferred.

# The 13th North America Telugu Conference

June 29, 30 and July 1, 2001
Pennsylvania Convention Center, Philadelphia, PA USA
(Supported by Telugu Association of Greater Delaware Valley, Inc.)

## Entry Form for Cultural Competions / Entry Deadline: March 15,2001

**Entry Fee for Competitions: None (Free)**

**Category**: Please check (X) at the appropriate category and provide additional information as requested.
**Use separate entry form for each entry.**

| Competition Item | Time Allowed (Minutes) | Male | Female | Solo | Duet (Yugala Geetham) | Competition Item | Time Allowed (Minutes) | Male | Female | Solo | Group |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| MUSIC - VOCAL | | | | | | DANCES | | | | | |
| Light, Folk & Movie Songs | 4 | | | | | Folk Dances | 4 | | | | |
| Classical Music Songs | 6 | | | | | Classical Dances | 8 | | | | |
| Devulapalli Krishna Sastry Songs | 4 | | | | | Movie Dances | 4 | | | | |
| OTHERS | | | | | | | | | | | |
| Comedy Skits | 15 | | | | | Jokes/Humorous Speeches | 3 | | | | |

**Brief Description of the item:** ______________________________________________
______________________________________________(Attach Additional Sheet(s), If Required)

Has this item been performed before at any other major conventions? ☐ Yes ☐ No (If yes, please give the name of the convention, place and date) ______________________________

Have you, or your group, ever performed at any other major conventions? ☐ Yes ☐ No (If yes, please give the name of the convention, place and date performed)______________________________

**Total Performance Time:**_______Minutes ; **Tape Attached:** ☐ Yes ☐ No ; Type of tape: ☐ Audio ☐ Video ☐ CD ☐ Cassette ☐ Other

**ANY SPECIAL SOUND, STAGE OR OTHER HELP REQUIRED:** ______________________________

**NOTE:** It is our intention to have the first prize winners in the above competitions to perform on the Conference Main Stage and/or Lunch and Dinner Stages. Participants may be required to furnish their photos (passport size) in black & white or color for publication in the program brochure. The photographs will be requested at appropriate time.

| Participant's Information (Please Print Clearly – Attach Additional Sheet(s) If Required | | | | | |
|---|---|---|---|---|---|
| Last Name, First Name | Age* | Address | City | State | Zip Code |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |

* All ages should be as of June 30, 2001. Ages above 19 will be considered as "Adults".

Name of Contact Person: Participant / Parent / Choreographer / Director / Organizer:______________________
Address: ______________________________
Contact Phone No. (Res.):______________________ Fax No. ______________________
Contact Phone No. (Office.):______________________ Fax No. (Office):______________________
E-Mail Address (Res.):______________________

**Please send your entries to: TANA 2001, P.O. Box 144, Chalfont, PA 18914-0144 USA or Fax to 215-362-3806**

Should you have any questions, please send an e-mail to: info@tana2001.net (preferred) or write to the above address or call Damodara Rao Gedala at 856-782-9881 or Saroja Sagaram at 215-699-6367 or Krishnam Raju Vegesna at 215-361-8049 or Jana Allada at 215-362-3806 / -9182.

I have read and understood and agree to abide by the rules for cultural competitions, The 13th North America Telugu Conference.

______________________________ ______________________________
Signature of Participant/Parent/Choreographer/Director/Organizer Date

Enclosed: Rules for Cultural Competitions, The 13th North America Telugu Conference;

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

For Committee Use: Received Entry Form on ______________________ By: ______________________
Family/Individual Registration No. ______________ Remarks: ______________________

**The 13th North America Telugu Conference**
June 29, 30 and July 1, 2001
Pennsylvania Convention Center, Philadelphia, PA USA
(Supported by Telugu Association of Greater Delaware Valley, Inc.)

## Entry Form for Cultural Programs / Entry Deadline: March 15,2001

**NOTE** Please fill in the form and provide additional information as requested. **Use separate entry form for each entry.**

| Item | Time Allowed (Minutes) | Performer's Time | | Item | Time Allowed (Minutes) | Performer's Time |
|---|---|---|---|---|---|---|
| Light Music, Vocal – Songs | 4 | | Solo / Group | Instrumental Music | 5 | |
| Classical Music, Vocal – Songs | 6 | | Solo / Group | Fashion Shows | 20 | |
| Folk, Vocal - Songs | 4 | | Solo / Group | Dance Dramas | 15 | |
| Movie, Vocal-Songs | 4 | | Solo / Group | Short Plays | 15 | |
| Folk Dances | 4 | | Solo / Group | Mimicry & Ventriloquism | 15 | |
| Classical Dances | 8 | | Solo / Group | Mono-Action | 10 | |
| Movie Dances | 4 | | Solo / Group | Any Other Interesting & Entertaining Item | Varies | |
| Comedy Skits | 15 | | Solo / Group | | | |
| Jokes/Humorous Speeches | 3 | | Solo / Group | | | |

**Brief Description of the item:** ______________________________
______________________________(Attach Additional Sheet(s), If Required)

Has this item been performed before at any other major conventions? ☐ Yes ☐ No (If yes, please give the name of the convention, place and date) ______________________________

Have you, or your group, ever performed at any other major conventions? ☐ Yes ☐ No (If yes, please give the name of the convention, place and date performed) ______________________________

**Total Performance Time:**_______Minutes ; **Tape Attached:** ☐ Yes ☐ No ; Type of tape: ☐ Audio ☐ Video ☐ CD ☐ Cassette ☐ Other

**ANY SPECIAL SOUND, STAGE OR OTHER HELP REQUIRED:** ______________________________

**NOTE:** It is our intention to have these performances on the Conference Main Stage and/or Lunch and Dinner Stages. Participants may be required to furnish their photos (passport size) in black & white or color for publication in the program brochure. The photographs will be requested at appropriate time.

| Participant's Information (Please Print Clearly – Attach Additional Sheet(s) If Required | | | | | |
|---|---|---|---|---|---|
| Last Name, First Name | Age* | Address | City | State | Zip Code |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |

* All ages should be as of June 30, 2001. Ages above 19 will be considered as "Adult".

Name of Contact Person: Participant/Parent/Choreographer/Director/Organizer: ______________________________
Address: ______________________________
Contact Phone No. (Res.): ______________ Fax No. ______________
Contact Phone No. (Office.): ______________ Fax No. (Office): ______________
E-Mail Address (Res.): ______________

**Please send your entries to: TANA 2001, P.O. Box 144, Chalfont, PA 18914-0144 USA or Fax to 215-362-3806**

Should you have any questions, please send an e-mail to: info@tana2001.net (preferred) or write to the above address or call Damodara Rao Gedala at 856-782-9881 or Saroja Sagaram at 215-699-6367 or Krishnam Raju Vegesna at 215-361-8049 or Jana Allada at 215-362-3806 / -9182.

I agree to the conditions and rules set forth by the Cultural Committee for The 13th North America Telugu Conference and their decision is final and binding.

______________________________ ______________________________
Signature of Participant/Parent/Choreographer/Director/Organizer Date

Enclosure: Rules for Cultural Programs, The 13th North America Telugu Conference

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

For Committee Use: Received Entry Form on ______________ By: ______________
Family/Individual Registration No. ______________ Remarks: ______________

# The 13th North America Telugu Conference 2001

**Pennsylvania Convention Center, Philadelphia, June 29-30 & July 1, 2001**

(supported by Telugu Associaton of Greater Delaware Valley, Inc)

June 29 : Business Seminar, Awards & Banquet and Youth Activities

June 30 & July 1 : Cultural Events, Youth Activities, Seminars/Presentations and CME

For forms and additional info please visit www.tana2001.net

Our Youth are our Heritage

| | | Veg | Non-Veg |
|---|---|---|---|
| Name: ____ (Please Print) First Middle Last | | ☐ | ☐ |
| Spouse: ____ | | ☐ | ☐ |
| Dependents: | | | |
| 1: ____ | Age: ____ | ☐ | ☐ |
| 2: ____ | Age: ____ | ☐ | ☐ |
| 3: ____ | Age: ____ | ☐ | ☐ |
| 4: ____ | Age: ____ | ☐ | ☐ |

Address: ____

Phone : ____ Fax: ____ e-mail: ____

***Donations may be TAX Deductible! Please Donate Generously and Support the Conference !***

## Donor's Registration (All Donor's names will be recognized in TANA Magazine & Souvenir)

| | | | |
|---|---|---|---|
| ( ) Sponsor | $1000 - $1499 | Free Registration for 2 Adults and 2 Children, Awards Banquet & 1 Seminar Pass (Business or CME) | $ ____ |
| ( ) Patron | $1500 - $2499 | Sponsor benefits Plus 1 Additional Seminar Pass (Business or CME) | $ ____ |
| ( ) Grand Patron | $2500 - $4999 | Patron benifits Plus Hotel Accommodations for 3 nights (1 Room) | $ ____ |
| ( ) Benefactor | $5000 - $9999 | Patron benefits Plus Hotel Accommodations for 3 nights (1 Suite) | $ ____ |
| ( ) Grand Benefactor* | $10000 & up | Benefactor benefits Plus 2 Domestic Airline Tickets to Conference | $ ____ |

* Recognition on TANA Conference Stage, Family Photos will be Displayed in the Conference Corridor and/or Conference Side Screens

## Conference Registration (Includes 2 Lunches, 2 Dinners & All Cultural Events)

| Registration Category | Postmarked on or Before May 15 | Postmarked After May 15 | Number | Total |
|---|---|---|---|---|
| Adult (Above 18) | $150 | $175 | ____ | $____ |
| Child (5 – 18) / Senior Citizen | $80 | $90 | ____ | $____ |
| Visitor With Valid Tourist Visa | $70 | $75 | ____ | $____ |
| Business Seminar on June 29th (Lunch included) – Per Person | $100 | $100 | ____ | $____ |
| Awards Banquet on June 29th – Adults Only - Per Person | $45 | $45 | ____ | $____ |
| CME | $140 | $140 | ____ | $____ |
| Youth Activity Fees per person – Cruise the Delaware | $40 | $45 | ____ | $____ |
| Youth Activity Fees per person – Afternoon at Franklin Institute | $10 | $15 | ____ | $____ |
| Interested in Chaperone (adults only) ____ | | | **Total Amount** | $____ |

**Register Early to save money and avoid long lines.** A portion of the amount paid for registration may be tax deductible.

**Now you can pay by Check, Visa or Master Card – Make Checks Payable to 13th North America TeluguConference**

MC ☐ Visa ☐ **Credit Card Number** ____ **Name on Card** ____ **Exp. Date** ____

Fax Copies are not allowed for credit card payments.

Please call hotels listed below or visit our website www.tana2001.net or Philadelphia Convention Center ( Ph# : (215)-636-3300; www.pcvb.org ) for additional hotels

Reservation Group ID : TANA Conference

**Mailing Address:**
Durga Prasad Chalikonda
152 Wedgewood Rd
Bethlehem, PA 18017-3777 USA

**Nearby Hotels:**

| | | | |
|---|---|---|---|
| Clarion Suites | (800) 628-8932 | Hawthorn Suites | (800) 527-1133 |
| Crown Plaza | (215) 561-7500 | Hilton Garden | (800) HILTONS |
| Double Tree | (800) 233-TREE | Holiday Inn Exp. Midtown | (800) 564-3869 |
| Hampton Inn | (215) 238-1046 | | |

Free Shuttle Buses will be provided from and to these hotels. For additional information such as distance from convention center, room rates etc. please visit our website.

**For More Information Please Contact (E-mail Preferred):**

| | |
|---|---|
| Appa Rao Vaddempudi | (215) 619-2884, Fax : (215) 628-4908 |
| Durga Prasad Chalikonda | (610) 867-8236, Fax : (610) 954-5136 |
| | E-mail: registration@tana2001.net |

**For Conference Use Only**

Date Recd : ____ Chk# : ____
Amount $ : ____ CC Auth #: ____
Reg ID# : ____ Meal Coupon #: ____
Notes : Banquet Coupon #: ____

# స్వామి డి. ఆనంద్ మహరాజ్ కథ

-వంగూరి చిట్టెన్ రాజు, హ్యూస్టన్, టెక్సస్

నేనూ, చంటిగాడు, వాడూ ఒకటో క్లాసు నుంచి ఎస్సెల్సీ దాకా కలిసి చదువుకున్నాం, ఒక్క తెలుగు మేస్టారి క్లాసులో తప్ప మిగిలిన క్లాసు లన్నింటిలోనూ ఆఖరిబెంచీలోనే కూచునే వాళ్ళం.

ఎందుకంటే ముందు బెంచీలన్నీ ఆడపిల్లలకీ, వాళ్ళ వెనకాల బెంచీ లన్నీ బాగా మార్కులు తెచ్చుకునే బడుద్ధాయి వెధవలకి కేటాయించే వారు. అదే, మమ్మల్ని అక్కడ కూచో పెడితే, ఇంకేమన్నా ఉందా, ఆ అరాళకుంతల కుంతలాలు కత్తిరించో, బెంచీకి ముడి పెట్టో ఆనందించే వాళ్ళం కదా. మేం క్లాసులో అలా ఆనందించడం ఎందుకో ఎవరికీ ఇష్టం ఉండేది కాదు. తెలుగు మేస్టారి క్లాసులో మాత్రం అందరం తలో చోటా కూచునే వాళ్ళం ఎందుకంటే పేపర్లతో విమానాలు చేసి బోర్డు మీదకి విసరడం మాకున్న మాంచి కాంపిటీషన్ ఆట.

ఆఖరి బెంచీలో కూచుని నేనూ, విస్సిగాడూ, చంటి గాడూ చుక్కలాట లాడుకుంటూ ఉంటే,వాడు మటుకు డిటెక్టివ్ నవలలు చదువుకుంటూ నోట్సు రాసుకుంటూ ఉండేవాడు. పీపాలోశవం, చీరవిడిచిన వనిత, భయంకర రక్త పిశాచి మొదలైన పుస్తకాలు వాడికి వేదపారాయణాలు. డిటెక్టివ్ వాలి, పరశురాం, ముఖ్యంగా డిటెక్టివ్ యుగంధర్, అతని అసిస్టెంట్ రాజు వాడికి హీరోలు. అప్పటినుంచీ వాడు యుగంధర్ అయితే, నేనెలాగా రాజునే కాబట్టి వాడికి నేనే అసిస్టెంటుని, సలహాలకి, సంప్రదింపులకీనూ.

పోతుకూచి సాంబశివరావు, టెంపోరావు వాడి అభిమాన రచయితలు. అదిగో ఆ రోజుల్లోనే మొదలయింది శివరాంగాడి పేర్ల వేట. అసలు ఈ టెంపోరావు ఎవరూ, ఆడా, మగా, ఇంటి పేరు ఏమిటీ, అసలు పేరు ఏమిటీ .. అది కనిపెట్టడానికి డిటెక్టివ్ పని మొదలు పెట్టి, ఆ విధంగా తనదంటూ ఒక ప్రత్యేకమైన ప్రవృత్తి ఏర్పాటు చేసుకున్నాడు. ఆ ప్రవృత్తినే అమెరికా వచ్చాక అసలు వృత్తిగా మార్చుకున్నాడు. ఇంటిపేరు.కామ్, వంశవృక్షం.కామ్, అసలుఎవడీవెధవ.కామ్ వగైరా కంపెనీలకి వాడు అధిపతి. అమెరికాలో ఉన్న తెలుగువారి కూపీ తీయడం, అంటే, మర్యాదగా చెప్పాలంటే వాళ్ళ గురించి రిసెర్చ్ చేయడం ఆ కంపెనీల వ్యాపారం. ముందు అమెరికనైజ్డ్ తెలుగు పేర్లనీ ఒక పెద్ద డేటాబేస్‌లో పెట్టాడు. అప్పుడప్పుడూ కొన్ని స్పెషల్ టెక్నిక్స్ కూడా వాడుతూంటాడు.

ఉదాహరణకి, ఒకాయన పేరు జాన్ పి. శాస్త్రి అని ఉందనుకోండి. అర్జంటుగా అతణ్ణి తెల్లారగట్ల నాలుగు గంటలకి ఫోన్ చేసి, "ఏం గురూ ఎలా ఉన్నావు, ఏమిటి సంగతులు"అని గాఢనిద్రలో లేపి టకటకా శుద్ధ తెలుగులో గబగబా మాట్లాడేయడం. అవతల ఆ ఆర్టిఫిషియల్ అమెరికన్ గాడు అసలైన తెలుగువాడైతే, అసంకల్పిత ప్రతీకార చర్యగా వెంటనే తెలుగులో మాట్లాడేస్తాడు. కాకపోతే వాడి మాతృభాషలోనో, ఇంగ్లీషులోనో అడ్డమైన తిట్లూ తిడతాడు. జాన్ పి. శాస్త్రి తెలుగువాడే అని తెలిశాక మిగిలిన టెక్నిక్స్‌వాడి, ఆ మహానుభావుడి పూర్తి పేరు గానగార్ధభుల పరమేశ్వర శాస్త్రి అని కనిపెట్టి, కస్టమర్‌ని సంతోషపెట్టి వ్యాపారం వృద్ధిచేసుకుంటాడు శివరాం. ఇంతవరకూ వాడి కొచ్చిన కేసులన్నీ పెద్ద ఇబ్బంది లేనివే. ఆస్టిన్‌లో ఒక అబ్బాయి అర్జంటుగా ఇండియా వచ్చి మా అమ్మాయిని పెళ్ళి చూపులు చూసేసి, వరించేసి తన వీసా హెచ్1 నుంచి గ్రీన్ కార్డ్‌కి మారి పోయే లోపుగాపెళ్ళాడేసి, వెంటనే అమెరికా తీసుకెళ్ళి పోవాలని తహతహలాడే అబ్బాయి ఉన్నాడనుకోండి. ఆ వీరుడి అమెరికనైజ్డ్ పేరుని తెలుగులో తర్జుమా చేసి, ఆ పెళ్ళి సంబంధం మంచిదా, కాదా, ఆ రాజర్ ఎఫ్. రావు అసల పేరు, కులం, గోత్రం ఏమిటీ, ఎయిడ్స్ వగైరా ఆధునిక రోగాలేమన్నా ఉన్నట్టు దాఖలా ఉందా, నిజంగానే కంప్యూటర్ ఉద్యోగం చేస్తున్నాడా,లేదా కంపుకొట్టే చైనీస్ రెస్టారెంట్‌లో గిన్నెలు తళతళా మెరిపించే డిష్ వాషర్ ఉద్యోగం చేస్తున్నాడా వగైరా ఆంతరంగిక విషయాలు కూపీ.... అదే రిసెర్చ్ చేయమని ఆముదాలవలస నుంచి ఆవేదనతో అభ్యర్ధించిన ఓ ఆడపిల్ల తండ్రి సవాలక్ష ప్రశ్నలకి అట్టే అవస్థ లేకుండా ఇన్‌ఫర్మేషన్ సంపాదించి, డబ్బు సంపాదించే టెక్నాలజీ శివరాంకి కరతలామలకం. ఎవరిదైనా సరే, ఆంధ్రా జాతకం, అంటే గ్రహాలూ, నక్షత్రాలూ, వక్ర వీక్షణాలూ మొదలైన విశేషాలు, అంతకంటే ముఖ్యమైన అమెరికా జాతకం, అంటే ఆ పెళ్ళి కొడుకు వెధవ డబ్బు సంపాదించగలడా లేడా, లేదా పెళ్ళి కూతురు గారు డిస్కో శాంతి టైపా లేక సతీ సావిత్రి టైపా అని కూలంకషంగా డిటెక్టివ్ పని చేయగలిగిన టెక్నాలజీ డెవలప్ చేసిన శివరాం గాడికి ఈ కేసు మటుకు చాలా ఛాలెంజీ అనిపించింది.

నిజానికి ఇది అసలు కేసు కాదు. అంటే వాణ్ణి ఎవ్వరూ ఈ విషయం ఇన్‌వెస్టిగేట్ చెయ్యమని అడగలేదు. అమెరికాలో చాలా మంది తెలుగు ఫోక్స్ కావలిసి దానికంటే ఎక్కువ, అంటే తడిపి మోపెడు డబ్బు సంపాదించగానే ఎందుకైనా మంచిదని గుళ్ళూ, గోపురాలకి చందాలివ్వడం, చెలామణీ అవడానికి చాలా మనీ అవసరమైన ట్రస్టీలు అవడం, సంతోషీమా వ్రతాలూ, సత్యనారాయణ వ్రతాలూ పుట్టిన రోజు పండగల్లాగా, రిపబ్లిక్‌డే సెలిబ్రేషన్ లాగా పది మందినీ పిలిచి, పెర్సనల్‌గా కొలుచుకోవలసిన దేవుణ్ణి పబ్లిక్‌గా తన్మయత్వంతో తపస్సు చేయడాలూ లాటి కార్యక్రమం శివరాం గాడు మొదలు పెట్టాడు. ఈ కార్యక్రమంలో ఒక ముఖ్యమైన భాగం, తనకి అన్నివిధాలుగా తగిన స్వామీజీ ఎవరా అని నిర్ణయించుకోడం. ఆ వేటలో తగిలిన కేసు ఈ స్వామీజీ గారిది.

ఈ స్వామీజీగారి ఫొటో ఎప్పుడు చూసినా అన్ని పేపర్లలోనూ పడుతూ ఉంటుంది. ఆయన ఏ ఊళ్ళో ఎన్నాళ్ళు, ఎవరింట్లో ఉంటారు, ఉపన్యాసాలు ఎప్పుడూ వగైరా విశేషాలు రెగ్యులర్‌గా అందరికీ ఆయన కిచెన్ కాబినెట్‌లో ఉన్న భక్తులు తెలియ పరుస్తూ ఉంటారు. ఇండియాలో చెవిటి వారికి శుభ వార్త తెలిపే నాటు వెద్యుల వారు ప్రతీ ఊళ్ళోనూ వారానికి ఒక హోటల్లో దిగే పద్ధతిలో. ఎటొచ్చీ ఈ స్వామీజీ లాటి పేరు శివరాంగాడు ఎక్కడా వినలేదు. సాధారణంగా అందరికీ ఏదో స్వామి తారక రామారావానందరానో, అమితాబ్ బచ్చనానంద రానో అని సింపుల్ గా ఉంటాయి. కానీ, ఈయన పేరు మటుకు స్వామి డి. ఆనంద్ మహరాజ్. మామూలు మనుషులు జాన్ పి. శాస్త్రి అనో, రాజర్ ఎఫ్ రావు అనోమార్చు కోవడం మామూలే కానీ, ఇలా అసలు సిసలు కాషాయ వస్త్రధారి పేరు అమెరికనైజ్డ్ చేసుకుని, పేరు మధ్యలో ఇంగ్లీషు అక్షరం తగిలించు కోవడం శివరాం గాడికి చాలా కుతూహలం కలిగించింది. అంతకంటే ముఖ్యంగా వాడు అసలు పేర్లు కనిపెట్టే ప్రావీణ్యానికి చాలా ప్రొఫెషనల్ ఛాలెంజీ అనిపించింది. అందుకే వాడు ఈ స్వామి గారి అసలు పేరు ఏమిటి, ఆ పేరులో ఉన్న డి. అనే అక్షర రహస్యం ఏమిటి అని అపరాధ పరిశోధన మొదలు పెట్టాడు..

శికాగోలో జరిగిన సభలో భగవద్గీత మీద ఎనభైవేల ఆరు వందల తొంభై రెండో తెలుగు వ్యాఖ్యానాన్ని శ్రీ స్వామి డి. ఆనంద్ గారు ఆవిష్కరించే డానికి ఒప్పుకున్నారు. శివరాం కేవలం ఆరు వందల డాలర్ల డొనేషన్‌కి మొదటి సీట్లలో ప్రత్యేకమైన కుర్చీ సంపాదించాడు. ఆలాటి సీట్లలో ఉన్న వారిని ఆశీర్వదిస్తూ స్వామి గారు ఎప్పుడూ ఆనందంగానే ఉంటారు. శివరాం ఆ సభ కోసం పెట్టుకున్న తెల్లటి భోగరాజు పట్టాభి సీతారామయ్య గారి మీసాలు సవరించుకుంటూ సభానంతరం స్వామీజీ గారిని చాలా కాజువల్‌గా, భక్తితో "మీ పేరులో ఉన్న ఆ డి అనే ఇంగ్లీషు అక్షరం అర్ధం ఏమిటి స్వామీ" అని డైరెక్ట్‌గా అడిగేశాడు, ఎంతయినా కాషాయాలు కట్టుకున్నవాళ్ళు కఠోరమైన అబద్ధాలు చెప్పరు కదా అనే ధైర్యంతో.

స్వామి గారి చిరుమందహాసం కొంచెం మందగించింది. ఆ ప్రశ్న విని, పక్కనే ఉండి ఆయన కంటే కొంచెం చిన్న కమండలం పట్టుకున్న రెండో నెంబరు స్వామి శివరాంకేసి తీవ్రంగా చూస్తుండగా మందగించిన మందహాసాన్ని మళ్ళీ వెనక్కి తెచ్చేసుకుని, "అదే నాయనా ఎంతో విలువైన మంత్రాక్షరం, అందులోనే ఉన్నది పెన్నిధి" అని శివరాంకి తత్వబోధన చేసి

భక్తుల చేత మడిగా, విడివిడిగా కాళ్లకి దణ్ణం పెట్టించుకోడానికి తరలి వెళ్తారు.

అది, లాస్ ఏంజలస్‌లోనో, న్యూజెర్సీలోనో ఇలా ఇందుగలడందు లేడనే ఓ డాక్టర్ గారి భవంతి. ఎప్పుడూ ఎవరో ఒక స్వామీజీని వాళ్ళింట్లో ఉంచుకుని, వాళ్ళ డబ్బూ, దస్కం కిందకి పోకుండా పెపెకి మాత్రమేపోడానికి ప్రైవేటు వ్రతాలూ, పబ్లిక్ ప్రసంగాలూ ఏర్పాటుచేసే ఆ డాక్టర్ గారు చాలా జాగ్రత్త పడుతూ ఉంటారు. అమెరికాలో దస్కం అంటే డాట్‌కామ్ మార్కెట్ లో స్టాకులనీ, అది పెకి పోవడం అంటే నాజ్‌డాక్ విలువ పెరగడం అనీ అర్థం. ఆ మాటకొస్తే, అమెరికాలో డాక్టర్లలో వితరణశీలి ముచ్చటగా మూడు రకాలు. మొదటిది - భర్త డాక్టరు, భార్య కాదు. వీళ్ళు ఫరవాలేదు. సదరు డాక్టరు భర్త సంపాదిస్తూ ఉంటాడు. ఆ సంపాదన కంటిన్యూ అవడానికీ, ఎక్కడా మాల్ ప్రాక్టీస్ దావాలు పడకుండా ఉండటానికీ ఆ సదరు భార్య గారు స్వామీజీలకి కొంచెం సేవ, దేవుడికి డెరెక్ట్‌గా కొంచెం సేవ, మరీ బావుండదేమోనని తెలుగు సంఘాలకీ, కళాపోసనకీ కొంచెం విరాళాలు ఇస్తూ ఉంటారు. రెండో రకం - భార్య డాక్టరూ, భర్త ...ఏదెతేనేం లెండి... ఆయన ఉద్యోగం, అంత ఇంపార్టెంటు కాదు... అతని ముఖ్యమెన డ్యూటీ మటుకు, ఆవిడ సంపాదించిన డబ్బుని అతితెలివిగా ఇన్‌వెస్ట్ చేసి అవతల పారేసి, కొండకచో గూబ వాయించుకుంటూ, ఆవిడని గౌరవంగా చూసుకుంటూ ఉంటాడు. డొనేషన్ మాట వచ్చినప్పుడు మటుకు భార్యసలహా పాటిస్తూ ఉంటాడు. వీళ్ళు కూడా ఫరవాలేదనే చెప్పాలి.

ఇక మూడో రకం, అంటే భార్యా, భర్తా ఇద్దరూ డాక్టర్లే. వీళ్ళు అందరికన్నా నాసిరకం. ఎందుకంటే ఇద్దరిలో ఎవరు గొప్ప డాక్టరో తేల్చుకోలేక, ఎవరికి డొనేషన్ ఇచ్చేఅథారిటీ ఉందో తెలియక, ఎవ్వరికీ, ఏ సంఘానికీ దొరక్కండా కనుక్కుని చెప్తానూ, మళ్ళీ పిలవ గలరా లాటి ఒరిజనల్ డెలాగులు చెప్పి తప్పించుకు తిరుగు తారు. అప్పుడప్పుడు పేపర్లలో కలర్ ఫొటోలు పడే అవకాశాలు ఉన్నప్పుడూ, చిన్నా పెద్దా మహా సభలలో స్టేజీ మీద నుంచో బెట్టి జేజేలు కొడతారని తెలిసినప్పుడూ స్వామీజీలకి, గుళ్ళూ గోపురాలకీ విరాళాలు వీళ్ల స్పెషాలిటీ. పాతికా పరకా డొనేషన్ అడిగే వాళ్ళతో మాట్లాడడం, ఇవ్వడం దర్జాకి లోటు. కొండొకచో నా ఈ ఒరిజినల్ థీరీ ఆఫ్ డొనేషన్స్ డాక్టర్స్ అందరికీ వర్తించదు సుమా.

ఈ సారి శివరాం గాడు మళ్లీ ఆనంద డి. స్వామీ మహరాజ్ గారి దిగంబర రహస్యం కనుక్కుందామని శ్రీమతి మరియు శ్రీ డాక్టరు గారి ఇంట్లో సత్సంగ్‌కి.... అంటే ఏమిటో నాకూ, వాడికీ కూడా సరిగ్గా తెలీదు, కేటరింగ్ చేస్తున్న పావని రెస్టారెంట్ వారి సర్వీసులో పులుసు, కూరలూ వేడి చేసే పనివాడి పాత్ర ధరించాడు. ఎంతో అమాయకంగా స్వామి గారిని "మీ పేరులో తమాషాగా డి. అనే ఇంగ్లీషు అక్షరం ఉందే, అంటే ఏమిటో" అని అడిగాడు. వెంటనే ఆయన రెండే శిష్యుడి కమండలం కంటే ఇంకా చిన్న కమండలధారి అయిన మూడో శిష్యుడు కన్నెర్ర చేసి కర్ర ఎత్తబోతుండగా, స్వామిగారు మానికా లుయిన్స్కీ కేసులో బిల్‌క్లింటన్ మొహంలా పెట్టి"అందులోనే ఉన్నది నాయనా పెన్నిధి, అదే పరమావధి" అన్నారు అప్పుచేసి పప్పు కూడు సినిమాలో అదే దెబ్బ, అదే మనిషి అన్న డెలాగు టైపులో పనివాడి అవతారంలో ఉన్న శివరాం కేసి అనుమానంగా చూస్తూ.

ఎన్టీర్ సినిమాలో మారు వేషాలు వేసినట్టు ఇలా మరికొన్ని ఇన్‌వెస్టిగేటివ్ అవతారాలు ఎత్తి, విసుగెత్తి పోయాడు శివరాం. నేను మొన్నమా ఆవిడ అజ్ఞానుసారం మా అబ్బాయిని కరాటే క్లాసులో డ్రాప్ చేద్దామని కారులో వెడుతూండగా, సెల్ ఫోన్ మోగింది. "గురూ, అర్జంటుగా ఈ కేసులో నీ ఇన్‌టర్‌ప్రిటేషన్ కావాలి". అది డిటెక్టివ్ యగంధర్ గాడి గొంతుక. చెప్పానుగా, నేను వాడి అసిస్టెంట్ రాజుని అని. అప్పుడప్పుడు వాడు ఇలా నన్ను పిలవడం మామూలే.

"అదే గురూ, ఈ స్వామి డి. ఆనంద మహరాజ్ సంగతి" అని వాడు పడుతున్న తంటాలు వివరించాడు. మొదటి క్లూ ఆయన ఎప్పుడూ అమెరికా లోనే ఉంటాడు.

"అవుస్లే ఈ మధ్య చాలా మంది కాషాయ వస్త్రధారుల్ని అమెరికా జనాభా లెక్కల్లో చేర్చేశారుగా"

రెండో క్లూ, ఆయన ఎప్పుడూ డాక్టర్లు, బిజినెస్ వాళ్ళలాటి డబ్బున్న పుణ్యాత్ముల ఇళ్ళలోనే ఉంటూ మిగిలిన వాళ్ళకి పాప విమోచన జరిగే మార్గాలు తెలవిస్తూ ఉంటారు. ఇదివినగానే నాక్కొంచెం బుర్ర వెలగడం మొదలెట్టింది. "ఒరేయ్, ఆయన ఎప్పుడైనా పవిత్రాణాయ సాధూనాం శ్లోకం చదువుతాడా" అని అడిగాను.

"నీకెలా తెలిసింది గురూ" ఆశ్చర్యపోయాడు శివరాం.

"అది సరే, ఈయనకి, ఒక పబ్లిసిటీ బ్రోష్యూర్ ఉందా" అనడిగాను. నా బుర్ర కొంచెం జోరుగా పనిచెయ్యడం మొదలెట్టింది.

"లేకేం, పంచరంగుల బ్రోష్యూర్ ఉంది"

"అందులో స్వర్గీయ స్వరణ్‌సింగ్ తోటీ, మెగాస్టార్ చిరంజీవి తోటీ, ఒకళ్ళో ఇద్దరో చీర కట్టుకున్న దొరసానులతోటీ గాని గుండు గీయించుకున్న వాళ్ళతోటీ గాని ఫొటోలున్నాయా"

"అరే, కొంపతీసి ఈయన నీకు బాగా తెలుసా" శివరాం మరోసారి ఆశ్చర్య పోయాడు.

"అవునూ, ఆయనకి ఇండియాలో ఒక అనాథాశ్రమం లేదా వికలాంగుల పాఠశాల లాటివి కూడా ఉన్నాయా" విజృంభించాను.

"ఓరి బాబోయ్, అమ్మ నాయనోయ్, నీ వ్యాఖ్యానం చూస్తే నా డిటెక్టివ్ పాండిత్యం ఎందుకూ పనికొచ్చేలా లేదు, నా అహం దెబ్బ తింటోంది" వాపోయాడు యుగంధర్.

"ఏం లేదు నాయనా, ఇప్పుడు నిన్ను అడిగిన ప్రశ్నలన్నీ, అమెరికాలో స్వామీజీ గా చెలామణీ అవడానికి ప్రూవెన్ ఫార్ములా... ఒక డజను అందరికీ తెలిసిన శ్లోకాలూ, మరొక డజను ఎవరికీ తెలియని స్టాకు శ్లోకాలూ, చిల్లర మంత్రాలూ, నువ్వూ నేనూ సాధారణంగా వెళ్లని ఒక పల్లెటూళ్ళో ఒక ఆశ్రమం, హృదయ విదారకమెన చిన్న పిల్లల విషాదాన్ని ఆదుకుంటున్నట్టుగా ఉన్న సంస్థ, ఇవన్నీ ఆ ఫార్ములాలో భాగాలు."

"నీ ఎనాలిసిస్ బ్రిలియంట్‌గానే ఉంది కానీ, నా అసలు ప్రశ్న, అంటే స్వామీజీ గారి పేరులో ఉన్న ఇంగ్లీషు అక్షరం డి అంటే ఏమిటి అయ్యుంటుంది" శివరాం ప్రశ్న.

సడెన్‌గా నాకు ఓ ఆలోచన తట్టి "నీకింకా తెలియలేదా యుగంధర్ మహాశయా, డి అంటే దౌర్భాగ్యం గురూ, .. లేదా దొంగలు, లేదా దోచుకోడం, అంటే ఇలాటి దొంగ స్వాములవారు దేశాన్ని దోచుకోడం నిజంగా మన దౌర్భాగ్యం, ఏమంటావు" అన్నాను త్రిపురనేని రామస్వామి చౌదరి లేదా శ్రీశ్రీ లాటి నాస్తికుల ధోరణిలో.

"ఆ పోదూ, మరీనూ, ఎంతయినా అంత డైరెక్ట్ గా తన బండారం బయట పెట్టుకునేంత డన్స్ ఎవడూ ఉండడు""...

"అఫ్ కోర్స్, నాకూ తెలుసులే, ఇంకేమైనా క్లూస్ చెప్పు, నువ్వు డెరెక్ట్‌గా అడిగినప్పుడు స్వామి గారు ఏమంటాడు అన్నాను. చెప్పొద్దూ, ఎ నాకూ క్యూరియాసిటీ పెరిగి పోతోంది.

"ఒక సారి ఆ పేరులోనే ఉన్నది నాయనా పెన్నిధి అంటాడు, అదే పరమావధి అని మరోసారి అంటాడు, దివ్యానుభూతి అంటాడు, దేవానుగ్రహం అంటాడు, అంతే గాని, అసలు సంగతి చెప్పడు. అన్నింటికీ ముందు ఒక నవ్వు, తరవాత ఒక నవ్వు....ఇదీ కార్యక్రమం" ఇలా తన డిటెక్టివ్ సమాచారం అంతా విశదీకరించాడు శివరాం.

"ఏమిటీ ఆ పేరులో నే ఉన్నది పెన్నిధి అన్నాడా"

"చాలా సార్లు అన్నాడు గురూ"

ఆమాట వినగానే నాబుర్ర ఓ వెలుగు వెలిగింది. "తెలిసింది, తెలిసింది... అసలు డి అంటే నాకు తెలియదు కానీ, వ్యుత్పత్తి అర్థం మటుకు ఖచ్చితంగా డయాస్పోరా, డి. అనగా డయాస్పోరా" అన్నాను సగర్వంగా

"డయాస్పోరా ఏమిటి గురూ, కలరా, మలేరియా లాగ .... ఆ మాటే నేనిప్పటి వరకూ వినలేదు".. శివరాం మూడోసారి ఆశ్చర్య పోయాడు.

"అదేలే, ఈ మధ్య అమెరికాలో తెలుగు వాళ్లకి కొత్త కేకలొచ్చాయి అందులో ఈడయాస్పోరా అన్న మాట ఒకటి... అంటే పవిత్ర తెలుగు దేశాన్ని వదిలేసి అమెరికాలోనూ, ఇతర దేశాల్లోనూ పూర్వం జ్యూయిష్ వాళ్ల

లా పరాయి దేశాలలో సెటిల్ అయిపోయిన తెలుగు వాళ్ళన్నమాట. అలాగే అమెరికాలో సెటిల్ అయిపోయి ఆనందిస్తున్న ఈ స్వామి గారు డయాస్పోరానంద స్వామి గారన్న మాట" అన్నాను.

సడెన్‌గా శివరాం సెలెంట్ అయిపోయాడు....అంతకంటే సడెన్‌గా "ఆహా, ఆహా" అన్నాడు. గట్టిగా అరుస్తూ..మీకుతెలిసో తెలీదో, ఈ ఆహా అన్న మాట భాషని బట్టి, చెప్పదల్చుకున్న దాన్ని బట్టి, రకరకాలుగా అనవచ్చు, అరవ్వచ్చు. ఇప్పుడు మటుకు వాడు "యురేకా" అనే అర్థం వచ్చేపధ్ధతిలో అరిచాడు.

"ఒరేయ్, ఏమయిందిరా నీకూ.." నేను కంగారు పడ్డాను.

"యురేకా, యురేకా" ఫోన్‌లో గెంతుతున్నాడు యుగంధర్

"రహస్యం తెలిసి పోయింది మైడిర్ వాట్సన్" అన్నాడు షెర్లాక్ హోమ్స్.

"ఏం తెలిసింది రా నీ పిండాకూడూ"..విసుక్కున్నాను.

"అదే రా మనందరం అమెరికా ఎందుకచ్చామో, ఆయన కూడా అందుకే వచ్చాడు. ఎటొచ్చీ ఆయన టెక్నిక్ వేరు... అనగా డబ్బు కోసం.. అనగా డాలర్ కోసం.. డి అనగా డబ్బు.. అనగా డాలర్. తరచు ఇక్కడికొచ్చే స్వామీజీలు డాలరానంద స్వాములు.. తను వచ్చిన పని మర్చిపోకుండా ఈ డి. అన్న అక్షరాన్ని పేరులో తగిలించుకున్నాడు మన స్వామీజీ, పర్సులో ఫేమిలీ ఫొటోలు, వెంకటేశ్వరస్వామి ఫొటో పెట్టుకున్నట్టుగా. అమ్మయ్య ఇప్పటికి ఈ మిస్టరీ సాల్వ్ అయింది..." ఊపిరి పీల్చుకున్నాడు శివరాం.

"అది సరే తన పేరులో ఈ మహరాజ్ ఏమిటీ" అన్నాను వాడి జనరల్ లాజిక్ ఒప్పుకుంటూనూ...

"అదీ చాలా సింపుల్ గురూ, ఆఫ్టరాల్ మన తెలుగు వాళ్ళు సీజన్ బట్టి స్వామీజీలని మారుస్తూ ఉంటారు... కానీ గుజరాతీ వాళ్ళూ, మిగిలిన నార్త్ ఇండియన్స్ అలాక్కాదు అంచేత ఎందుకెనా మంచిదని వాళ్ళ గౌరవార్థం మహారాజ్ అని పేరుకి ఆఖర్న తగిలించేసుకున్నారు వారు.." సగర్వంగా వాఖ్యానించాడు శివరాం...

"ఒకే గురూ.. ఉంటాను మరి.. ఏ సాములార్ని అయినా కొలిచేముందు కాస్త ముందూ వెనకా చూసుకోడం మంచిది.. ఉధ్ధరించడానికి మనదేశంలోనే కోట్లకొద్దీ జనం ఉన్నప్పుడు, మన ప్రవాసాంధ్రుల మీద ఎందుకో ఇంత అభిమానం... మళ్లీమాట్లాడదాం తరవాత" అని సెల్ ఫోన్ ఆఫ్ చేస్తుండగా మా సుపుత్రుడు వెనకాల సీటులోంచి నిద్ర లేచి...

డాడీ, యు ఆర్ సపోజ్‌డ్ టు డ్రాప్ మి ఎట్ మె కరాటే క్లాస్. హౌ కమ్ వుయ్ ఆర్ హోమ్. అమ్మా ఈజ్ గోయింగ్ టు కిల్ యూ అని ఆశ్చర్య పోతున్నాడు... నేను కూడా డి అయిపోయాను సుమా.. అంటే డంగయి పోయానన్నమాట. అపరాధ పరిశోధనలో ఉన్న తమాషాయే అది, ఆ సస్పెన్స్‌లో మిగిలిన ప్రపంచం మర్చిపోతాం ఇంతకీ మా ఆవిడ నన్ని అపరాధానికి బతకనిస్తుందో లేదో, అదీ పెద్ద సస్పెన్స్.

---

## అడవి

ఆస్థి అనే పదం నిఘంటువులో చేరకముందే ఎల్లలు లేని అక్కడో
అడవుండేది - నాగరకతకు నిర్వచనం ఏర్పడకముందే,
అడవిని పెనవేసుకున్న స్వచ్ఛమైన జీవనముండేది
ప్రేమనే పదం మాత్రం ఆ అనుబంధం నుండే పుట్టింది.
వాళ్ళేరుకునే పుల్లలూ, వండుకునే ఆకులూ దుంపలూ
వాళ్ళలాగే అడవిలో పుట్టాయి
అడవికానిదేదీ వారి జీవితాల్లో కన్పించదు
వాళ్ళ నరనరాల్లోనూ అడవే ప్రవహిస్తోంది.
వాళ్ళనుకున్న ఒకే ఒక ఆస్థి, ఒకే ఒక ఆయుధం అడవేమరి
తనను తానెలా కాపాడుకోవాలో అడివికి తెలుసు.
ఎవరెన్ని చట్టాలు చేసినా అడవి అడవికి చెందుతుంది.

ఉదయభాస్కర్


**Vanguri Foundation of America, Inc.**
P.O.Box 1948, Stafford, TX 77497
Phone (281) 277 0445, Fax (281) 277 0445
Email : rvanguri@wt.net

"వృష" నామ సంవత్సర ఉగాది సందర్భంగా

ఆరవ ఉత్తమ రచనల పోటీ

(కథలు, గేయాలు, వ్యాసాలు)

ప్రథమ బహుమతి: **$116**, ద్వితీయ బహుమతి: **$58**

- తెలుగులో కథానికలు, వ్యాసాలు పది పేజీలు, గేయాలు నాలుగు పేజీలు వ్రాత ప్రతిలో మించకూడదు.
- ఇండియాలో నివసించేవారు తప్ప, ఇతర దేశాల ప్రవాసాంధ్ర రచయితలు కూడా ఈ పోటీలో పాల్గొనవచ్చును.
- అముద్రిత స్వీయ రచనలు మాత్రమే పోటీకి అంగీకరించబడుతాయి.

రచనలు చేరవలసిన ఆఖరు తేది: మార్చి 26, 2001

For more information contact the above mentioned address



Dr. Shreedevi Thulasidas, BDS, DDS

**Family & Cosmetic Dentistry of Ryders Lane**
**100 Ryders Lane, Milltown, NJ 08850**
**(732) 296-1010**

- periodontal Cleaning & Preventive maintenance
- Root canal Treatment
- Oral Surgery and Extraction
- Tooth Colored Fillings
- Complete & Partial Dentures
- Cosmetic Dentistry - Veneers, Bleaching etc.
- Crown and Bridge
- Implants
- State of the Art Sterilization
- Evening & Saturday Hours
- We work closely with your Insurance
- All Major Insurances Welcome

**New Patient and Children Welcome**

## Kalanjali School of Dance
(An academy of Indian Classical Dance)

**Classes offered in Bharatanatyam, Kuchipudi Styles**
By
Smt. Sudha Devulapalli
Weekdays & Weekends
At Kendall Park & Edison
(732) 398-0849

Registration is now going on for beginners and advanced levels

శ్రీమతి దేవులపల్లి సుధ గారిచే

భరత నాట్యం, కూచిపూడి పద్ధతులలో నృత్య శిక్షణ

కెండెల్ పార్క్, ఎడిసన్, న్యూజెర్సీలలో

## All Smiles

General, Cosmetic & Implant Dentistry

VISHALI NANDIWADA, D.M.D.

High Quality Personalized Care

**Hours by Appointment**

24 Plaza 9
Englishtown, NJ 07726
(732) 431-2622

## Lakshmi Nandiwada
M.D.,F.A.A.P

Board Certified in Pediatrics

**Pediatrics and Adolescent Medicine**

24 Plaza 9
Englishtown, NJ 07726
**(732) 431-0505**

Office hours by appointment
Most Insurances Accepted

## Prem A. Nandiwada M.D.,M.S.

Board Certified in Internal Medicine
Gastroenterology

24 Plaza 9
Englishtown, NJ 07726
**(732) 625-0210**

267 Hobart Street
Perth Amboy, NJ 08861

200 Perrine Road, Suite 227
Old Bridge, NJ 08857

Participation in most local hospitals
Office hours by appointment
Most Insurances Accepted

# ధర్మం - అధర్మం - 12

-బోస్ బేతనపల్లి, Fairlawn, NJ

సోమవారం ఉదయం పనికి వెళ్ళే సమయం. శామ్యూల్ అప్పటికే రెడీ అయ్యాడు. రీటా దగ్గరకు వచ్చి "ఈరోజు నీ పుట్టినరోజు. నీకు నా శుభాకాంక్షలు. ప్రస్తుతానికి ఇవి తప్ప ఏమీ ఇవ్వలేనివాడిని" అంటూ రీటా బుగ్గలమీద ముద్దులు పెట్టాడు. ప్రజంట్స్ లేవు. రెయిన్ చెక్కు ఇస్తున్నాడు.

శామ్ తన పుట్టినరోజు గుర్తు పెట్టుకోవడం రీటాకు ఎంతో ఆనందం కల్గించింది. ప్రేమగా శామ్యూల్ని చూసింది. చిన్నపాపలాగానే శామ్ని అతుక్కుపోయింది. మెల్లగా విడిపించుకుంటూ "సాయంత్రం త్వరగా వస్తాను. గుడికివెళ్ళి, బయట తిని వద్దాం. సరేగాని, నీ పుట్టినరోజున నీవు నాకోరిక తీర్చాలి" అంటూ జేబులోనుండి పేపరు తీసి ఇస్తూ " ఇది నీవు గట్టిగా, జాగ్రత్తగా చదివి నీ అభిప్రాయం చెప్పాలి." అన్నాడు.

"ఏమిటది?" అంది ఆశ్చర్యంగా, కాస్త కుతూహలంగా శామ్ ఏదైనా కథ వ్రాస్తున్నాడేమో అనుకుంటూ. "చదువు" అంటూ రీటాకు ఎదురు కుర్చీలో కూర్చున్నాడు ముఖాముఖిగా. ఆ కాగితంలో ఇలా ఉంది.

"నేను సిగరెట్టు తాగాను............. ఏంజరిగిందంటే, నిన్ననే ఆఖరి పరీక్ష అయింది. ఏమిటో లెక్కలు, ఇంగ్లీషు అంత బాగా చేసినట్లు లేను. బహుశా తప్పుతానేమో! పరీక్ష తప్పే భయంకంటే, నాన్న కురిపించబోయే తిట్ల-దెబ్బల వర్షం తలచుకుంటే భయం ఎక్కువ అవుతుంది.

పరీక్ష అయిన తరువాత ఇంటికి వెళ్ళాలనిపించలేదు. స్కూలు దగ్గరే తిరుగుతున్నాను. మనసులో పిచ్చిగా ఉంది. అక్కడే తిరుగుతున్న నాకు 'సోము' కన్పించాడు. వాడు పెద్దగా, దర్జాగా ఉంటాడు. వాడు స్కూలు రౌడీ. దగ్గరకు వచ్చి "ఏరోయ్ ఎప్పుడులేనిది స్కూలుదగ్గర తచ్చాడుతున్నావు" అన్నాడు. జవాబు చెప్పకుండానే నా కళ్ళలో భయం తెలిసినట్లుగా నవ్వాడు. నా భుజంతట్టి, నావైపే చూస్తూ "మనిషికి చీకట్లో నడిస్తే భయంగా ఉంటుందా? వెలుతురులోనా?" అని అడిగాడు. "చీకట్లోనే భయం" అన్నాను. వాడునవ్వి "చీకట్లోనైనా, వెలుతురులోనైనా నడక ఒకటే. తేడా-భయం అని నీ భావన. అదే నిన్ను పిరికివాడిని చేస్తుంది. భయాన్ని జయించాలి అంటే, (జేబులో నుండి సిగరెట్టు తీసి చూపిస్తూ) ఒక దమ్ము లాగావంటే నీ మనసును, శరీరాన్ని తేలిక చేస్తుంది, క్షణాల్లో. హైస్కూలు తరువాత కాలేజికి వెళ్ళడానికి సిద్ధం అవుతున్న మనం పెద్దవాళ్ళకిందే లెక్క. మనమేగనుక అమెరికాలో ఉండివుంటే ఇంకోలా ఉండేది. డేట్స్, గర్ల్ ఫ్రెండ్స్, డ్రింక్ పార్టీలు, ఇళ్ళలో కేబుల్, బయట సినిమాహాల్సులో ఇష్టమైన సినిమాలు, ఫోన్సు, ఇ-మెయిల్సు, రకరకాల తిళ్ళు-కొందరు కార్లు కూడా నడుపుతారట. వాళ్ళతో పోలిస్తే మనకేమిటి ఉంది ఇక్కడ? ఒక్క సిగరెట్టు తప్పు! కాల్చితే తప్పేమిటి? ఎందుకు భయపడాలి? ఎవరికైనా, దేనికైనా?"

అప్పటికే వాడు సిగరెట్టు వెలిగించాడు. నాచేతిలో పెట్టిన సిగరెట్టు అలాగే ఉంది. నడుస్తూ ఇంటివరకూ వచ్చేశాము. "ఫరవాలేదులే. కాల్చు. మనసు బాగుంటుంది" అంటూ మరో సిగరెట్టు చేతిలో పెట్టి వెళ్ళిపోయాడు, నవ్వుతూ.

వెళ్ళిపోయిన సోముతోనే నా ధైర్యం వెళ్ళిపోయింది. భయం మళ్ళీ నా మనసులో ప్రవేశించింది. సిగరెట్టునే చూస్తూ, తడబడుతున్న అడుగులతో, మెల్లగా నడుస్తూ ఇంటి వెనుకకు వెళ్ళాను. అక్కడ ఎవ్వరూ లేరు. దుబ్బుగా పెరిగిన పూలమొక్కల్ని అడ్డుగా పెట్టుకుని, వణుకుతున్న చేతులతో సిగరెట్టు నోట్లో పెట్టుకొని, చేతుల్ని గూడుగా పెట్టుకుని అగ్గిపుల్ల గీచాను. చిన్నసైజు దీపావళి మతాబులా వెలిగింది సిగరెట్టు. క్షణంలో అంటుకుంది. సోము చెప్పినట్లు రెండు వేళ్ళ మధ్య సిగరెట్టు పట్టుకొని గట్టిగా దమ్ములాగాను. అంతే నషాళం అంటుకున్నట్లు బ్బురలో చ్చురుమంది. దగ్గు తెరలుతెరలుగా వచ్చింది. నోట్లో సిగరెట్టు పడిపోయింది. ఒక అరచెయ్యి తలమీదకు, రెండవది నోరు మూయడానికి వెళ్ళిపోయాయి.

అప్పుడు విన్పించింది అడుగుల శబ్దం. భూమి అదిరేలా వడిచే అధికారపు అడుగుల శబ్దం. చూడకుండానే చెప్పవచ్చు అది నాన్నదని. "ఏం చేస్తున్నావురా ఇక్కడ?" గర్జించినట్లే వచ్చిందాప్రశ్న. ఏమీలేదని చెప్పబోయేలోపునే ఆయనకు తెలిసిపోయింది గాలిలో సిగరెట్టు వాసన. గట్టిగా కళ్ళుమూసుకుని మనిషిని బిగుసుకుపోయాను. శిక్షకు సిద్ధమై పోయాను. ఏంజరుగుతుందోనని చాలా భయపడ్డాను. నిశ్శబ్దం ఆవరించింది. క్షణాలు గడిచాయి. ఏమీ జరగనందుకు ఆశ్చర్యంగా, అనుమానంగా చిన్నగా కళ్ళుతెరిచి చూశాను. ఎదురుగా నాన్న ప్రాణంలేని శిలలా ఉన్నాడు. ఎంతో ధీమాగా, హుందాగా, గంభీరంగా ఉండే నాన్న గ్రహణంపట్టిన సూర్యుడిలా ఉన్నాడు. కంటతడితో నన్నేచూస్తున్నాడు. నాన్నను అంత దైన్యంగా ఏనాడూ చూడలేదు. వివర్ణమైన నాన్న ముఖంలోకి చూస్తూ ఎలాగో నా......న్నా అని మాత్రం అనగలిగాను. నాన్న నన్ను గుండెలకు హత్తుకుని 'చెట్టునుబట్టే విత్తు. చెట్టుకు భిన్నంగా విత్తు ఎందుకువుంటుంది? ఒరేయ్! నీవు నాముందు సిగరెట్టు కాల్చుకున్నా నేమ ఏమీ అనుకోను, అనను కూడా! ఇందు, ఇదికూడ ఉంచు." అంటూ తన సిగరెట్టు పెట్టె నా చేతిలో ఉంచాడు. నాన్న గొంతు వణకడం తెలుస్తూవుంది. వెళ్ళిపోతున్న నాన్న అడుగులశబ్దంలో అధికారం లేదు ఇప్పుడు. మెల్లగా ఎంతో దీనంగా ఉన్నాయా అడుగులు. నడకలో వేగంలేదు. బరువు ఉంది.

అలాగే చూస్తూ ఉండిపోయాను. జరిగింది కలకాదు అనటానికి నాచేతిలో ఆయన సిగరెట్టు పెట్టె ఉంది. నా మీద నాకే కోపం వచ్చింది. నాన్న ముఖంలోని దీనత్వం నన్ను పిచ్చివాడిని చేసింది. చేతిలో సిగరెట్టు పెట్టెని బలంగా నేలమీదకు కొట్టాను. ఏడుపు తన్నుకు వచ్చింది.... అవును, నేను సిగరెట్టు కాల్చాను......

చదవడం పూర్తయింది. రీటానే చూస్తూ "ఎలావుంది? ఏమిటి నీ అభిప్రాయం?"

"బాగుంది. ప్రాయశ్చిత్తానికి మించిన శిక్ష ఏముంటుంది? మంచితనంతోనే శిక్షించుకున్నారు ఇద్దరూ. ఈ సంఘటన ఇద్దరూ మారటానికి దోహదం చేస్తుంది. ఇద్దరిలో మార్పు వస్తుందనే ఆశిద్దాం. తరువాత కథయేది? చదవనీయండి" అంది రీటా.

"మిగతాది ఇంకా వ్రాయలేదు" అంటూ వాకిన్ క్లాసెట్ నుండి చిన్న పాకెట్ తీసుకు వచ్చి రీటా ముందు పెట్టి "చిన్న ప్రెజంట్. ఓపెన్ ప్లీజ్" శామ్ ప్రవర్తన వింతగావుంది. ఇంతకు ముందు ప్రెజెంట్ లేదన్నాడే అనుకుంటూ ఓపెన్ చేసి చూసి "ఛీ,ఛీ, ఇదేం ప్రెజెంట్" అంది అందులో ఉన్న వర్జీనియా స్లిమ్స్ సిగరెట్టు పెట్టెల్ని చూస్తూ.

నవ్వుతూనే శామ్ "ఉమెన్ థింగ్ రీటా. నీవు అమెరికాలో వుండే హైస్కూలు ఆడపిల్లలాగానే ఉంటావు. ఇక్కడ ఆడపిల్లలు సిగరెట్లు కాలుస్తారు. సిగరెట్టు కాలుస్తుంటే నీవు ఎలావుంటావో చూడాలని ముచ్చటగా ఉంది. ఏదీ నాకోరిక తీర్చు" అన్నాడు.

అప్పటికే రీటా ముఖం అవమానంతో ఎర్రబడింది. మళ్ళీ "ఛీ, ఛీ ఇదేం కోరిక?"

"అయితే నీవెప్పుడూ సిగరెట్టు కాల్చలేదా?" అన్నాడు కాస్త కటువుగా. "నో,నో ఎప్పుడూ లేదు." "రీటా అబద్ధాలాడకు. అబద్ధం అంటే చిరాకు నాకు. నీకు సిగరెట్టు కాల్చుకోవాలనివుంటే నాముందే కాల్చుకో. నేను ఏమీ అనుకోను. అనను." అన్నాడు అనునయంగా. "అబద్ధం చెప్పాల్సిన అవసరం నాకు లేదు. అంత పిరికిదాన్ని కాదు కూడా. మీరు, ఇంక పనికి వెళ్ళవచ్చు." అంది కోపంగా.

అంతే కూర్చున్న శామ్ గబాల్న లేచి, ఆవేశం అవధులు దాటుతుండగా, రీటా జుట్టు పట్టుకొని, ఒక చేతికి మైక్‌టైసన్, మరోచేతికి మహమ్మద్ ఆలీ ఆవహించినట్లుగా పిడిగుద్దులు గుద్దాడు. ఇదంతా పైనుండి చూస్తున్న ముక్కోటి దేవతలు ముక్కుమీద వేలు వేసుకున్నారు. మేరీమాతకు మాట పెగిలిరాలేదు. ఏసు ప్రభువు వెనుకకు ఉండిపోయాడు. ఎవ్వరూ ముందుకి వచ్చి రీటాను రక్షించలేకపోయారు.

రీటా 'అమ్మా' అని ఆర్తనాదం చేసింది. ప్రాణం పోతున్నట్లుగా గిజగిజలాడింది. పౌరుషంగా "శామ్ నీవు కళ్ళువుండి చూడలేనివాడివనీ.... చెవులువుండి వినలేనివాడివనీ..... మనసువుండి ప్రేమించలేనివాడివనీ....నేను అనుకోలేదు....." ఇంకా ఏదో అనాలనుకుంటున్న రీటాకు మగత కమ్ముకు వచ్చింది.

ఋజువు, సాక్ష్యాల ఆధారంగా నడుస్తున్న న్యాయవవస్థలో వాటికున్న విలువ అపారం. ఆవేశంతో ఒగరుస్తూ "నీవు సిగరెట్టు కాల్చలేదు. నేను కాల్చను. అయితే మనయింట్లోకి సిగరెట్టు నుసి ఎలా వచ్చిందంటావు? ఒకసారి కాదు మూడు సార్లు-నేను లేనప్పుడు ఇంట్లో ఏం జరుగుతుంది? నీ దగ్గర జవాబు ఉండదని తెలుసు నాకు." హూంకరిస్తూ అంతకుముందు రోజు క్లాజెట్‌లో భద్రపఱచిన 'ఏష్' పాట్లం తీసుకువచ్చి రీటామీద పడేశాడు. రీటా పూర్తిగా స్పృహకోల్పోతుండగా 'ఎలాగో చావు' అంటూ ధన్‌మని తలుపు పడిన శబ్దం లీలగా విన్పించింది.

అపార్టుమెంటు బిల్డింగ్ నుండి బయటికి వచ్చిన శామ్ పెద్ద పెద్ద అంగలతో నడుస్తున్నాడు. తన గుండె చప్పుడు తనకే విన్పిస్తూంది. ఒళ్ళంతా వేడిగా, గుండెల్లో బాధగా ఉంది. పది వీధులు నడచినా ఆవేశం తగ్గలేదు. మూసుకోబోతున్న సబ్‌వే తలుపుల్ని బలంగా నెట్టి లోపలికి ఉరికాడు. ఈ మోటుచర్యకు ఇద్దరు ముగ్గురు తలలు తిప్పి చూశారు. ఎవ్వరినీ పట్టించుకునే స్థితిలో లేడు శామ్. సీట్ సంపాదించుకొని, తల రెండుచేతుల్లో పట్టుకొని చాలసేపు అలాగే ఉండిపోయాడు.

అప్పటివరకూ ఓవర్‌వర్క్ చేసి అలసిపోయిన గుండె నార్మల్‌కి వచ్చింది. శామ్‌లో సెన్సెస్ పనిచెయ్యడం ప్రారంభించాయి.

జీవితంలో సెటిల్ అవ్వకుండా కనీస అవసరాలు తీర్చగలిగే ఉద్యోగం అయినా లేకుండా రీటాను ఎందుకు పెళ్ళి చేసుకున్నట్లు? భార్యాభర్తలకు ఉన్న గౌరవం, సంఘంలో ఒంటరిగాళ్ళకు ఉండదు. అందుకే చేసుకున్నానా? పెళ్ళివల్ల జీవితానికి సంపూర్ణత, తృప్తి ఉంటాయని చేసుకున్నానా? రీటా గురించి ఏంతెలుసుకోవడానికి ప్రయత్నించాడు? అభిరుచులు, అలవాట్లు, హాబీలు, జీవితపు విలువలు, ప్రేమ, సంసారం.... దేనికి అవకాశం యిచ్చాడు గనుక! పగలు పని, రాత్రి చదువు అంటూ రీటాను దూరంగా ఉంచలేదా? సాటిమనిషిగానైనా గౌరవించకుండా ఎంత నీచంగా ప్రవర్తించాడు!

అమెరికాలో క్రిమినల్స్‌ని కొట్టకుండా, తిట్టకుండా- అబద్ధాలు ఆడుతున్నదీ, లేనిదీ తెలుసుకోవడానికి " Galvanic skin response" అనే lie detection test చేస్తారు. అపరాధం చేసిన మనిషి మానసిక ఉద్రిక్తతను తెలుసుకోవడానికి నేరారోపణకు సంబంధించిన కథలాంటిదియిచ్చి చదవమంటారు. ఆలా, ఆమనిషి చదువుతున్నప్పుడు వచ్చే గ్రాఫునిబట్టి నిరపరాధా, కాదా అన్నది నిర్ణయం చేస్తారట.

రీటా ఒక అపరాధి. నేనొక అపరాధ పరిశోధకుణ్ణి. పాపం, ఏదో కథ అనుకుంది కానీ అది ఒక పరీక్ష అని రీటాకు తెలియదు. చదువుతున్నంతసేపు రీటానే గమనించాడు. ఎలాంటి తడబాటు లేదు. భయం, జంకు గొంకు ఏమీ కన్పించలేదు. సిగరెట్టు కాల్చలేదని ఎంత నమ్మకంగా కళ్ళలోకి చూసి మరీ చెప్పింది. రీటా సిగరెట్టు తాగుతున్నట్లు ఒప్పుకొనివుంటే ఎంతో ఔదార్యం చూపించివుండేవాడు. పెద్దమనిషి అన్న 'మాస్కు' క్రిందపడిపోయింది. దానివెనుక 'బీస్టు' పైకివచ్చింది. మాస్కుకి అంటిపెట్టుకొనివున్న శామ్ అహంమీద దెబ్బకొట్టింది రీటా.

భగవంతుడా అంటూ జుట్టులోనికి చేతులు పోనిచ్చి పీక్కున్నాడు. అశాంతి అగ్నిపర్వతంలాంటిది. లావా బయటికి వచ్చినప్పుడల్లా అన్నెం పున్నెం ఎరుగని చల్లగా ఉండే చెట్టును భస్మంచేస్తుంది. తను చేసిందికూడా అంతే. రీటాను కొట్టిన చేతులవంక చూసుకున్నాడు. అసహ్యంతో కళ్ళుమూసుకున్నాడు. దెబ్బలు తిన్న రీటా ముఖం జ్ఞాపకం వస్తుండగా- 'రీటా నన్ను క్షమించు' అని పదేపదే మనసులో అనుకున్నాడు. గుడిలో విన్నాడోసారి "ఎవరు ఏ విధంగా నడచుకున్నా, వారి వారి గుణ ప్రకృతిలో వాళ్ళే సృష్టించుకొన్నవి. అదే వాళ్ళను ప్రేరేపించి నడిపిస్తుంది. కాబట్టి దానిని చూచి కోప్పడ్డం గాని, మనస్తాపం చెందడం గాని తగదు. జీవితంలో ప్రశాంతతకు ఈ ఉపదేశం ముఖ్యం. గుణాలకు, ధర్మాలకు ఉన్న అన్యోన్యతను విభేధాన్ని ఉన్నదున్నట్లు తెలుసుకొన్నవాడు, గుణాల నియతినిబట్టే అన్నీ జరుగుతాయని తెలుసుకోగలడు."

వెంటనే ఇంటికి వెళ్ళి రీటాను చూడాలన్న వెరికోర్కె పుట్టింది శామ్యూల్‌కు. గబాల్న సీట్‌లోనుండి లేచాడు. అంతలోనే చండశాసనుడైన సూపర్‌వైజర్ జ్ఞాపకం వచ్చాడు. మాటలకు మహాత్ముడు, పనులకు పాపాత్ముడు. ఎంతో తియ్యగా పలుకరిస్తాడు. ఆలస్యం ఆయినా, పన్లో ఏవైనా తప్పులున్నా అంతే సంగతులు. ఆఫీస్‌కి వెళ్ళి సెలవు దొరికినా, దొరకకపోయినా ఇంటికి వెళ్ళాలనే నిర్ణయించుకున్నాడు. రీటా తోడుగా, జీవితమనే ఎడారిలో ఒయాసిస్సు కన్పించేవరకూ ప్రయాణం చెయ్యగల ధైర్యం వచ్చేసింది శామ్‌కి. గాలివాన వెలిసిన తరువాత అలముకొన్న ప్రశాంతత అతని మనసులో చోటుచేసుకుంది.

అయినా, శామ్యూల్‌కి ఆలోచనలు ఆగిపోలేదు. 280 మిలియన్ల సంవత్సరాల క్రితం "రేప్‌టైల్స్" కాలంలో ప్రాకే జంతువులకు, మనుషులకు ఒకే 'హిప్పోకాంపస్', ఒకే 'బ్రైన్‌స్టమ్' ఉండేవట. బ్రైన్‌స్టమ్ ఆధీనంలో గుండెకొట్టుకోవడం, గాలి పీల్చడం ఉండేవట. ఇది జీవిని బ్రతికించి ఉంచేది. హిప్పో కాంపస్ అంటే మెమరీ సెంటర్. అందులో ఫీడింగు, బ్రీడింగు, స్లీపింగుకు సంబంధించిన ఆలోచన తప్ప ఇతర ఆలోచనలు ఉండేవికావట. ఇది ప్రతి జీవి బ్రతికి ఉండటానికి సహాయపడేది. అది అప్పటి ధర్మం.

పరిణామ క్రమంలో బ్రెయిన్ స్టెమ్ వెనుక 'సెరబెల్లమ్' అనే ఇనఫర్‌మేషను ప్రోసెసింగ్ అండ్ ఫిల్టరింగ్ సెంటర్ తయారయింది. ఇందులో నుండి వచ్చిన జ్ఞానం దాచటానికి సెర్రబెమ్ అనే బ్రైయిన్ తయారయింది. ఇందులో వివిధభాగాల్లో రకరకాల అనుభవాల్ని, ఆలోచనల్ని, అనుభూతుల్ని దాచటం, కావాల్సి వచ్చినప్పుడు వాడుకోవడం జరుగుతుంది. మనుషులతో పాటు సెరబెల్లమ్ జంతువులకు కూడా పెరిగింది. అందుకే కుక్కలు మంచి పెట్స్ అయ్యాయి. పాములు, బల్లులు ఇప్పటికీ మార్పులేకుండా అలాగే ఉన్నాయి.

మెదడులో 37వ భాగం తెలివికి ప్రత్యేకస్థానంగా సైంటిస్టులు గుర్తించారు. ఆల్బర్ట్ ఐన్‌స్టైను మెదడు స్టడీకోసం భద్రపఱచబడింది.

శాంతంగా ఉన్నప్పుడు అన్నీ బాగానే జరుగుతాయి. కానీ, మనిషి అత్యధిక ఉద్రేకానికి లోనయినప్పుడు భయం, ఆందోళన- కోపంలో ఉన్నప్పుడు అడ్రీనల్ గ్లాండు పుట్టించిన హార్మోన్ల ప్రభావం వల్ల సెరెబెల్లమ్ మొద్దుబారిపోయి, మనిషికి ఆలోచన జ్ఞానం నశిస్తుంది. అలా జ్ఞానం నశించిన క్షణం మనిషి పూర్వం మిలియన్ల సంవత్సరాల్క్రితం ఎలా జంతువుగా ఉన్నాడో, అలాగే అయిపోతాడట. మొద్దుబారిపోవటం వల్ల కొంతశక్తి మిగులుతుంది. అదే శక్తి గుండెను అధికంగా కొట్టుకొనేలా చెయ్యడం చేస్తుంది. ఉద్రేకం ఆనందానికి సంబంధించినదయితే స్వర్గం అంటాడు, కోపానికి సంబంధించినదయితే కాటువేస్తాడు. భయానికి సంబంధించినదయితే పరుగుతీస్తాడు. నీవు మనిషివా పశువ్వా అంటే ఇదేనా దానర్థం? హు, మనిషి క్షణంలో నరుడు. మరోక్షణంలో అసురుడు. మనుష్యుల్లో మంచివారు, జంతువుల్లో సాధు జంతువులు ఉంటాయని, రీటాకు నమ్మకం కలిగించేలా ప్రవర్తించాలని మరోసారి ఒట్టుపెట్టుకున్నాడు శామ్యూల్.

.......సశేషం

(విజ్ఞులైన పాఠకుల నుండి బ్రైన్ ఫంక్షన్ గుఱించి ఫీడ్ బాక్ ఎడిటర్ గారికి పంపగోర్తాను.)

---

## కోరిక

వినరయ్యా మా కోరిక, అన్నలార!
వినరమ్మా మా కోరిక, చెల్లెలార!
మనసున్నా తెలుపలేని జీవులం
నోరున్నా పలుకలేని ప్రాణులం

మీ జీవితపయనంలో మా చెలిమే లేకున్నా
జగతిలోన మీ జాతికి మనుగడయే లేదన్నా
మా రంగుల కుసుమాలే మీ అందానికి అందం
మా తియ్యని ఫలాలే మీకిడు పరమానందం

వర్షంలో గ్రీష్మంలో తపిస్తున్నాం
సర్వస్వం మీ కోసమె అర్పిస్తున్నాం
సహకారం మీనుంచే ఆశిస్తున్నాం
భువి కళకళలాడాలని వాంఛిస్తున్నాం....ఈ
భువి కళకళలాడాలని వాంఛిస్తున్నాం

వినరయ్యా మా కోరిక అన్నలార!
వినరమ్మా మా కోరిక చెల్లెలార!
మనసున్నా తెలుపలేని జీవులం
నోరున్నా పలుకలేని ప్రాణులం.

-డా.ఎం. లక్ష్మణాచార్యులు

**Hyderabad, AP**

---

Simple, Brilliant, Exciting and The Most Master Minds of the World

Same thing happened today that happened yesterday only to different people.

W.Windchej


# Usha Avva, M.D.

Board Certified in Pediatrics

Specialized in Pediatric Asthma

New Patients Welcome

Most Insurances Accepted

**Middlesex Pediatrics**
908 Oak Tree Road, Suite C
South Plainfield, NJ 07080

**(908) 754-6556**

Flexible Hours for Working Parents
Evening and Weekend Appointments





**For all your beauty needs:**

Facials, Waxing, Threading, Haircuts
Treatment include Galvanic
(for dry skin, spots)
High frequency (for dandruff, pimples),
Brushing
(for deep cleansing, spots, oily skin)

**Call Shamla at (732) 238-1914**

**Very reasonable prices**

*Located in East Brunswick*

**PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 15 YEARS**

## DR. VIJAYA RADHAKRISHNA MD. FAAP

**Board Certified pediatrician and Associate professor Of Pediatrics at UMDNJ**

Actively teaching medical, PA students and Pediatric residents

Children with disorders including asthma, hyperactivity and attention deficits, childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offering online telephone advice during officce hours. Also provide Free Prenatal pediatric counseling for expectant parents.

Dr. VAIDEHI JONNA HAS SPECIAL TRAINING IN ADOLESECENY GYNECOLOGY

*Dedicated & Experienced Associates*

**DR. SUJATHA SHANKER, DR. VAIDEHI JONNA**
**&**
**DR. RAVI CHENNAPRAGADA**

*Admission Privileges as Senior Pediatrician at Four Hospitals*

| | |
|---|---|
| NEW BRUNSWICK: | RWJH AND ST PETER'S UNIVERSITY HOSPITALS |
| EDISON: | JOHN F KENNEDY MEDICAL CENTER |
| PLAINFIELD: | MUHLENBERG REGIONAL MEDICAL CENTER |

*We Accept Over 20 Health Care insurance Plans Two Fully Modernized offices with State Of Art Diagonostic Equipment and Computers*

155 Stelton Road
Piscataway, NJ 08854
(732) 752-8442

2 D Auer Court
Williamsburg Commons
East Brunswick NJ 08816
(732) 390-7552

*Monday - Saturday (Day and evening Hours).*
*Separate waiting Room for sick and well care.*
*Best of all we communicate in Indian languages.*

## ఎనుబది -

- వేమూరి వేంకట రామనాథము, **Piscataway, NJ**

చ. ఎనుబదియేండ్లు నిండినవి; యేమి ఘనమ్మిది; కాల పూరుషా
నన కరుణాతరంగముల యందపు చిందుల పొందు తప్ప! వా
నిని విడిపోని నేస్తముగ నిప్పటి దన్కను బట్టి యుంటి, స
జ్జనగణమిచ్చు దీవెనల, శాసన పాశములన్ దవుల్చుచున్.

చ. ఎగుడు దిగుళ్ళు దాటికొని యెట్టులొ యెన్బది మైలురాయి నం
ద గలిగితిన్, వసంతములు నావల గ్రీష్మము వానకాలముల్
సొగసు శరత్తులున్, శిశిర శోభలు లెక్కకు నొక్కటైన, నా
కగుపడె కొన్ని మిన్నలయినట్టులు, కొన్ని కొఱంతలట్టులున్.

చ. వయసొక వృక్ష, మందుగల వంగగు కొమ్మలు, మంజులమ్ములై
బయలగు రెమ్మలున్, మృదుల పత్రసమూహములున్, చివుళ్ళునున్,
హొయలుగ ముగ్గుపండ్లు, మది నూపెడు పుల్గుల గూళ్ళ సందడుల్,
నయనము లార్చు గూబలును, నక్కినబోయియు ప్రక్కప్రక్కలన్.

గీ. వయసు భువిజము సార్థక భాగ్యమందు
రెమ్మలను తీపి కోయిల లెగురుచున్న,
విచ్చు కొమ్మలు నీడల నిచ్చుచున్న,
పుచ్చు పురుగులు దరిచేరబోక నున్న.

సీ. ఎదుట నున్నది కాదు యెదుగులు చిదుగులు
కనగల కళగల కనులుగాని
మ్రోగుచున్నవి కాదు ముచ్చటల్ రచ్చలున్
చివుకక వినగల చెవులు గాని
చెప్ప చొప్పలు కాదు తప్పులునొప్పలు
మననము కెనయగు మనసుగాని
వీచుచున్నవి కాదు వేడిమి చలువలు
లోన సత్యములేని మేను గాని
గీ. తఱుముకొనిపోవు నేండ్లు వృద్ధతయె కాదు
మోసులారుచునున్న జిజ్ఞాస గాని,
ఎనుబదన్నదియే పెద్దతనముకాదు
మనసు హితమున కిరవుగ మనుట గాని.

చ. ఎనుబదియేండ్ల జీవితము నెట్టులొ నెట్టితి నన్న యట్టి తృ
ప్తిని గని సంతసింతున, తుదిన్ దరిచేరుచునుంటినన్న స
త్యనియతి జేసి విహ్వలత నందుదునా? అది సేయ నిద్దియున్
మనసొక కాచగోళము సమమ్ముగ నున్నది నాదు బుద్ధికిన్.

క. ఒకటికి ఎనుబది మార్లిం
కొకటి ప్రతిగ నతికి బ్రతుకు టొక వితమగు, దా
నికి గురుతరమొక్కట నీ
తికి చివురుల నేసి పయిది తీర్చుచు మనుటే.

ఉ. డెబ్బదియైదు నాటి వడిలో నిసుమంతగ తగ్గు జూతురో,
అబ్బిన అంతరంగ పథమందున కొంతగ శాంతి నెంతురో,
మబ్బులలోన లాస్యవశమైన మెఱుంగు పరుంగు భంగిమల్
పబ్బము మీఱ వాన పడుపైన రవంతగ పల్చనందవే!

చ. ప్రతిదినమున్ పురా ప్రథిత బంధువు తిర్మల వేంకటేశు స
న్నుతియును, నన్ను ముద్దులను నోమిన తల్లిని, సత్యబుద్ధియౌ
హిత వచనుండు తండ్రిని, న హీన దయాద్యుతి ఫుల్ల భారతిన్
మతి నలరింతు సర్వజన మంగళహారతి పళ్ళెరంబుగన్.

క. వయసున కందము నియమము,
నియతికి ధ్యేయమ్ము, ధ్యేయనిధికి హితార్థా
శయ, మా యాశయ సుమమున
కయత్న నైర్మల్య కోరకాశీర్జ్యోత్స్నల్.

చ. మనుజుని సాహచర్యముల మాన్యతమమ్ములు రెండు; పోరినన్
తనను విడన్ దలంచవు; అతండును వీడి తొలంగలేడు; లో
ననె గల ఆత్మ యొక్కటి, కనంబడనేరని కాలమొండు; నా
కెనుబది యేండ్లు పట్టినది యీ చిరుసత్తమె ఒంటినంటగన్.

సీ. ముదుసలి, పాపము, పొగడుదమించుక
నని తేటమాటల నల్లినారొ
సంఘనిర్వాహ కాసనమెన్నడును లేని
వాడని జాలితో పలికినారొ
ఆర్థిక శాస్త్రియై యల్లును పద్దెము
లని వింతతొ బాస నలరినారొ
నెల నెల 'మెఱుపులు' గొలిపి కవ్వించు వా
డని త్రిప్పి మెఱుగు మాటాడినారొ
గీ. ఏది యెటులున్న, మిత్రుల హృదయ జలజ
దళ వితానము మిత్రుపాదముల చిమ్ము
నిర్మలాంతర్య సౌభాగ్య నిరతివోలె
హర్షమే నేనుగా భ్రమ యగును నేడు.

క. కనబడక బ్రోచు భగవం
తుని చిర కరుణా ప్రసూన తోరణ రుచులై
ఘనులై వత్సలతా వృ
ష్టిని కురిసెడు సఖులకెల్ల చేతును ప్రణతిన్.

క. మీలో చూతును దుర్లభ
లీలా సంకలిత కలిత రేఖాంచలమౌ
నాలోకన తేజస్సులు,
నాలో కనుఱెప్ప విప్పినంతనె నిరతిన్.

క. వృద్ధతకున్న దనితర
శ్రద్ధ పరార్థోపలబ్ధ సంబోధనపై,
సిద్ధి ప్రాప్త్యున్ముఖమౌ
బుద్ధికె ఇంద్రియములంజ పొనరించినచో.

ఉ. పై బడుచున్న యొక్కొక్క దివమ్మునిశన్ కవితాక్షరాంతర
శ్రీ బహుళత్వ సంజనిత శీకరమందున మున్గుచుంటి, నా
లో బుసగొట్టు నాద్యహి విలోకన వత్సలతా విశేషమో,
యేబది పైన ముప్పదిగ నేండ్ల దృశాపరిపాకలేశమో!

గీ. ఏటికేటికి పొడవగు తాటి కన్న
చిన్నయన్నువు చిన్నియ మిన్న మల్లి;
వయసుకన్నను వాసన హొయలు నయము;
ఒకటి ఘటి వంతెకాని, వేఱొకటి మనది.

క. నావైపె మీరు వత్తురు,
నావడి మీకెంతొ ప్రేమ! మీ నా నడుమన్
త్రోవ యొకేవైపు గతిన్
గావించెను కాలపురుష నటశేఖరుడే!

క. ఎన్నేండ్ల పండుగైనను
'అన్నేండ్లు' ని దీవెనలనె అందుదు మెపుడున్,
తిన్నగ నవయువములు, మది
యున్న గడియ మీరి కోరనొక్క నిముసమున్.

క. ప్రకృతికి నా వందనములు,
సుకృతికి దర్పణములైన సోదర తతికిన్,
అకృతికి లోభించుమనో
వికృతికి నే దిగక బ్రోవవే పరమాత్మా! (మిగతా 35 వ పేజీలో)

# మెఱపులు : సాముదాయిక వ్యూహము

-వేమూరి వేంకట రామనాథం, **Piscataway, NJ**

ఈ వ్యాసం నన్ను గుఱించికాదు; నేను ఇతివృత్తంగా ఇతరులెందఱో- దగ్గఱి మిత్రులే- ఇటీవల పన్నిన వ్యూహం గుఱించి. ఆ వ్యూహంలోని రథసారథ్యం నా కుమారుడు కృష్ణ వహించినా, పదిమంది సహాయంతో తలపెట్టిన యజ్ఞం కొనసాగించ గలిగాడు.

కాలపురుషుని దయవలన నాకు ఎనుబదవయేడు నిండింది. ఆ సందర్భం తావలంగా తీసికొని మిత్రులొక చిన్న ఉత్సవం చేయతలపెట్టారు. అయితే, అది అందఱకు తెలిసి నాకు మాత్రం తెలియని- అంటే చివరదాక తెలియని- సన్నాహంగా వ్యూహం చేయాలని అందఱు తలపెట్టారు. ఇది సాధారణమే- "స"- సర్‌ప్రైజు- అంటూ సమావేశాలు జరుగుతూనే ఉంటాయి. అయితే, ఇందులో నన్ను ఆశ్చర్యపఱచిన విశేషాలెన్నో ఉన్నాయి. ముఖ్యంగా ఒక్క కృష్ణయే కాక మిగత యెందఱో సాయంచేసి మొత్తంమీద బ్రహ్మాండమైన "ఆశ్చర్యకరదృశ్యం" కలుగజేశారు నాకానాడు.

ఒకనాడు జనని(తె.క.స.కు అధ్యక్షురాలు) ఏదో సాదాగా ఫోను చేస్తూ నవంబరు 12న శ్రీ రఘునాథ్ యేదో "సారస్వత సామూహం" సభ చేస్తానంటున్నాడు. మీరాదినం ఖాళీగా ఉంచుకోండి అని చెప్పింది. "తప్పక" అన్నాను.

తరువాత ఏదో మాట వరుసన రఘునాథ్‌ను అడిగాను, "మీ ప్రయాణాలెలా ఉన్నాయి" అని. ఆయన వెంటనే అన్నారు, "బహుశా వచ్చేవారం ఆస్ట్రేలియా వెళ్ళవలసి ఉంటుంది. ఇంకా నిశ్చయంగా తెలియదండీ" అని. మఱి, ఈ "సమూహ" సభ!

రెండు మూడు దినాలలో తె.క.స. అధ్యక్షురాలి ఈ-మెయిల్ వచ్చింది, కృష్ణకు. "నవంబరు 11న మూవీ షూటింగుకు శ్రీ శాంతికుమార్ ఫలానా హాలు బాగుంటుందన్నాడు, అది ఒకే అంతస్తుమీద ఉంటుంది, పైకి క్రిందకి తిరగనక్కఱలేదు" అని. పైగా ఆనాటి పూర్తి కార్యక్రమం కూడ వివరంగా పంపింది. మొదట శ్రీ శాంతికుమార్ ఆమూవీని గుఱించి విశదీకరిస్తారు- "అటు అమెరికా, ఇటు ఇండియా" అనే చిత్రం గుఱించి. "ఆ మూవీ డైరెక్టరు శ్రీ మధు మొదలయినవారిని, నాయకనాయకీ పాత్రలను పరిచయం చేస్తారు."

అంతేకాదు ఆనాటి పూర్తి కార్యక్రమం వివరంగా వ్రాసిఉంది ఆ సందేశంలో: ఒకరి భరతనాట్యం, తరువాత నన్ను పరిచయం చేసి, నా 80వ జన్మదిన సందర్భంగా ఒక కేకు కోసి, కొందఱు మిత్రులు నన్ను గుఱించి కొద్దిగా మాట్లాడుతారు. తరువాత "దీపావళి" భోజనం. భోజనానంతరం ఒక నటుని "మిమిక్రీ", 2001 తానా సభలను గుఱించి శ్రీ మతి జానకి రంగారావు వివరిస్తారు, - ఆ సభలను ఏర్పఱచే డెలవేర్ తెలుగు సంఘంవారిని పరిచయం చేస్తారు. ఇవి చాలనట్లు, చివరి అంశం ఆంధ్రప్రదేశ్‌లోని వరదలను గూర్చి ఒక....... యం.పీ. గారు మాట్లాడుతారు.

ఈ సభ..... మూవీ కంపెనీవారు నిర్వహిస్తున్నారు. అన్ని అంశాలు షూట్ చేస్తారు, సందర్భానుసారంగా మూవీలో ఎక్కిస్తారు, అని కూడ ఉంది. అంతేకాదు, షూటింగు గదా, అందఱు మంచి దుస్తులలో రావాలి అని హెచ్చరిక కూడ ఉంది.

ఇలాంటి మూవీకి యేవో ప్రయత్నాలు కొంతకాలంగా జరుగుతున్నవని నేను విన్నాను. కాని ఇంత అయాచితంగా నేను కూడ- మిగత ఎందఱితోనో- వెండితెర మీద ఎక్కే భాగ్యం కల్గుతుందని మురిసిపోయినాను. ఏదో మెట్టులో డైరెక్టరు అది "కట్" చేయకపోతే, "అటు-ఇటు" అందఱు నన్ను చూస్తారు అనుకున్నాను.

కృష్ణ "పెన్‌సిల్‌వనియా వెడుతున్నాను" అని చెప్పి నన్ను మా అమ్మాయి లీల యింటిలో దింపాడు, జనని ఈ-మెయిల్ లో "కృష్ణా, నీవు పెన్సిల్‌వేనియా వెడుతున్నావు గదా, నీవు ఆనాడు తిరిగి వచ్చేసరికి ఆలస్యం కావచ్చు; కావాలంటే నేను మీ నాన్నగారిని సభకు తీసుకువచ్చే యేర్పాటు చేస్తాను" అని వ్రాసింది.

సరే నేను లీల యింట్లో సుమారు వారంరోజులు ఉన్నాను. బఫెలోనుండి మా బంధువులు- దంపతులు, చిన్న పిల్లవాడు- వచ్చారు. లీల చెప్పింది, "ఆయనకు న్యూజెర్సీలో ఏదో ఆఫీసుపని ఉందట. సరేనని ఆమె కూడ వెంట వచ్చింది, పిల్లవాడితో పాటు. రెండురోజులు ఇక్కడ ఉండి న్యూజెర్సీ వెడతారు." "ఆయన" కూడ- వచ్చిన తర్వాత- న్యూజెర్సీలోని తన "ఊహ" మిత్రునితో ఏవిధమైన ఆఫీసుపని ఉందో అని నాకు అర్థంకాని సాంకేతిక శబ్దాలతో పూసగ్రుచ్చినట్లు చెప్పారు.

నవంబరు 8,9 తేదీలలో కృష్ణ తనకిక్కడ ఆఫీసు మీటింగులు ఉండటంవల్ల పెన్‌సిల్‌వేనియాకు కొంత ఆలస్యంగా వెళ్లవలసివస్తున్నది, అని ఫోనులో చెప్పేశాడు. 10వ తేదీకి వెళ్ళి, 11 సాయంత్రానికి వస్తాడన్న ఉద్దేశ్యం నాకు కలిగించాడు.

నవంబరు 11న కొంత ముందుగానే బయలుదేరాము ఆసినింగ్‌లో(మా అమ్మాయిఉన్న చోటునుండి). సభకు ముందు నేను విశ్రాంతి తీసుకోవచ్చునని శ్రీ తోగా విశ్వం గారి యింట్లో నన్ను దించారు. ఆయన ఎంతో సత్కరిస్తూ, ఆనాటి సభలోని ఉదంతాలు మఱింత వివరంగా చెప్పారు. శ్రీ శాంతికుమార్ తీసే మూవీలో ఇక్కడ మనవారి జీవితక్రమంలోని కొన్ని కొన్ని ముఖ్య సన్నివేశాలను అక్కడక్కడ ఇరికించవలెనని ఆయన అనుకున్నారు." "మధ్య నేనెందుకండీ" అని నేను అనగానే, "ఆహా, ఇక్కడ పెద్దవయసువారిని ఎలా గౌరవిస్తారో అది కూడ చూపించాలని ఆయన ఉద్దేశ్యం" అని తోగా సత్యహరిశ్చంద్రునిలా వెంటనే అన్నారు. ఏమో, ఈ దర్శకుడు తప్పపుట్టిన సాత్వికుడేమో అని నేను మనసులో తలచాను.

"సరే వెడదాం పదండి, విశ్వంగారు, టైం అవుతోంది" నేను అనగానే ఆయన ఫోను దగ్గఱకు వెళ్ళివచ్చి, "ఇంకా ఆలస్యం ఉందిటండీ, ముఖ్య నాయకనాయకీ పాత్రలు ఇండియానుండి వస్తున్నారు, కొంత ఆలస్యం అవుతుంది. వారే మనకు ఫోను చేస్తారు" అని, "టైం" అంటే "టైం" అనుకునే నాకు కొంత మనశ్శాంతి కలిగించారు. కొంతసేపటికి రావాలసిన ఫోను మ్రోత వచ్చింది. సరే బయలుదేరాం వారి కుటుంబంతో సహా.

విశ్వం గారు ఆమూవీ కథ కూడ చూచాయగా చెప్పారు. ఒక యన్.ఆర్.ఐ. ఇండియా వెళ్ళి ముగ్గురు పిల్లలను చూస్తాడు, పెళ్ళి

చేసుకుందామని...... తను కూడ ఒక పిల్ల తండ్రిగా వేశారట..... హాలు సమీపించామో లేదో, ఎదురుగా ఫోటోలే ఫోటోలు. నేను తెల్లబోయి చూస్తూ ఉండగా, శ్రీ విశ్వంగారు, "ఇక్కడి సన్మానాలను చక్కగా మూవీలో చూపించాలని ఇలా చేస్తున్నారండీ" అన్నారు.

అదే చివరి అబద్ధంకాని అబద్ధం, ఆ ఉత్సవసందర్భంలో. తలుపు తెఱవగానే మా అమ్మాయి కలశం, అక్షతలు పళ్ళెంలో పెట్టుకుని ఎదురువచ్చింది. అందఱు-ఎందఱో-దాదాపు నా ఇక్కడి మిత్రులలో 80 శాతం- ఏకకంఠంగా "హేపీ బర్తుడే" అని మ్రోగారు.

హాలులోనికి ప్రవేశించగానే నాకు అర్థమయింది, ఇది "సర్‌ప్రైజ్" పార్టీ అని. శ్రీ శాంతికుమార్ ను అడిగాను, "ఏరండీ మీ మూవీ వారు?" ఆయన, అసలే "శాంతి" మనిషి, మెల్లగా నవ్వాడు.

ఆ తరువాతి కార్యక్రమం గుఱించి నేను వ్రాయను. అప్పుడు అది నన్ను గుఱించి వ్రాసికొన్నట్లవుతుంది.

ఇంతతో వ్యాసం ముగిస్తూ, ఎందఱు కలిసి అత్యంత సామరస్యంతో కౌశల్యంతో వ్యూహం పన్నారో- అది తెలియచేయటమే నా ఉద్దేశ్యం.

మా బఫెలో చుట్టాలు మఱునాటి ఉదయం తిరిగి వెళ్ళారు. ఆయనకు ఆఫీసుపని యేమీలేదు న్యూజెర్సీలో, రోచెస్టరు నుండి, వర్జీనియా నుండి, విల్మింగ్‌టన్ నుండి, బాల్టిమోర్ నుండి, బోస్టను నుండి, కాలిఫోర్నియా నుండి నా మిత్రులెందఱో వచ్చి ఉన్నారు. గోడలన్నీ నా బొమ్మలతో, రచనల ముఖపత్రాలతో నిండి ఉన్నాయి. కృష్ణ నన్ను చూసి నవ్వుతూ నిల్చున్నాడు. కృష్ణ సారథ్యంలోను, నిర్వాహకత్వంలోను, మిత్రులెందఱిదో సాముదాయిక వ్యూహంతో ఆ ఉత్సవం జరిపారు, ఎక్కడికక్కడ కథలకు అతుకులు పెట్టుకుంటూ వస్తూ. ఇంతకన్న కొడుకులను - కృష్ణ, శశాంకలను, కూతురు లీలను, కోడలు సుజాతలను పొగడటం ఆర్ష సంప్రదాయానికి అనుచితమని, ఇంతటితో ఆపుతాను.

ఈ వ్యాసం వ్రాయటం అయిన తర్వాత, మా అమ్మాయి "అసలు ఆనాటి ఆహ్వానపత్రం నీవు చూశావా, ఇదిగో" అని చూపించింది. కృష్ణ, శశాంక, తాను, సుజాత కలిసి నిర్వహించిన ఉత్సవం గుఱించినదా పత్రం. కంప్యూటర్ పుణ్యమా, అది ఎంతో అందంగా ఉంది, వారి హృదయాలలో ఉన్న వాత్సల్యం యంత్రానికి చేతనైనంతగా ప్రదర్శించింది............ *****

---

ఎనుబది ..... (33 వ పేజీ తరువాయి)

1. పాశములు - త్రాళ్ళు, 3. అంగు + అగు - అందమగు,
4. భువిజము - చెట్టు, 5. చిదుగులు - ఎండిన పుల్లలు
రచ్చలు - కలకలలు, కలహలములు, చివుకక - సారహీనముగాక
6. నియతి - నియమము, కాచ - గాజు, 8. పబ్బము - ఉత్సవము
9. పురా - పూర్వపు, ప్రథిత - పెద్ద, అహీన - అధికమైన
10. అయత్న - ప్రయత్నములేని, కోరక - మొగ్గ, జ్యోత్స్నల్ - కాంతులు
12. వితానము - సమూహము, మిత్రు - సూర్యుని, నిరతి - ఆసక్తి
15. పరా...ధన - పరలోకసంబంధమైన ఆయముల ప్రాప్తికొరకు ఉద్దేశించు సిద్ధి ప్రాప్తి ఉన్ముఖము, పానరించు - పొసగజేయు.
16. శీకరములు - తుంపర, ఆది, ఆహి - మొదటిపాము, శేషుడు దృశా - చూపు, 19. అన్నేండ్లు - అన్ని సంవత్సరములు
20. అకృతి - వెడువని.

## హైదరాబాదు లేఖ ... ఫిబ్రవరి - మార్చి 2001

అమెరికా తెలుగు ప్రజలకు తెలుగు కళాసమితి సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. పలువురు అమెరికా తెలుగు ప్రముఖప్రభృతులు ఆంధ్రదేశం వచ్చి రాబోయే పదమూడవ తానా సభలకు నాంది పలికారు. గుత్తి శ్రీ నివాసప్రసాద్ నృత్యకార్యక్రమం న్యూజెర్సీ సంక్రాంతి సౌరభాలను తెలుగువారికి అందించింది. శ్రీ మతి జమున 'తులాభారం' నాటకం అమెరికా రాబోతున్నది. డిసెంబరులో విశాఖపట్నంలో జరిగిన ప్రపంచ తెలుగు సమాఖ్య సభలు వ్యాపారపరంగా కొన్ని విజయాలను సాధించాయి. జనవరిలో అజో-విభో పురస్కారం శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావుగారికి ఇవ్వటం సముచితంగా వుంది.

రాజకీయంగా ఎన్.డి.ఏ ప్రభుత్వం కేంద్రంలో నిలద్రొక్కుకుంది. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు విద్యుత్‌చార్జీల పెంపువల్ల కొంత ప్రజాదరణ కోల్పోయినా ప్రత్యామ్నాయం లేకపోవటం వల్ల ప్రస్తుతానికి ఇబ్బందుల్లో పడే అవకాశంలేదు. శ్రీ పి.వి. నరసింహరావుగారి రాజకీయ యుగం ముగిసింది.

త్రిపురనేని రామస్వామిచౌదరి ఉత్సవాలు, తుమ్మల సీతారామమూర్తి, ఎన్. జి. రంగా శత జయంత్యుత్సవాలు జరిగాయి. విజ్ఞానదీపిక పెద్ద ఎత్తున నిర్వహించిన అయ్యదేవర కాళేశ్వరరావు జయంత్యుత్సవాల సందర్భంగా 'అయ్యదేవర దర్బారు' అనే సాహిత్య సాంస్కృతిక రూపక ప్రదర్శన నిర్వహించింది. మేధావి, స్వాతంత్ర్యసమరయోధుడు శ్రీ కాశీనాథుని పూర్ణమల్లికార్జునుడు చక్కని ఆరోగ్యంతో శతజయంతి జరుపుకున్నారు. వారికి శతజయంతి, వారి కుమారునికి షష్టిపూర్తి జరగటం ఒక విశేషం. ఈ సంవత్సరం సుశీలా నారాయణరెడ్డి పురస్కారం ప్రముఖ రచయిత్రి శ్రీ మతి శారదా అశోకవర్ధన్ అందుకున్నది.

ప్రముఖ రాజకీయనాయకులు శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీ జితేంద్రప్రసాద్, మాజీమంత్రి శ్రీ అక్కిరాజు వాసుదేవరావు, ప్రముఖ పత్రికా సంపాదకుడు సి. కనకాంబరరాజు, ప్రముఖ గాయకుడు శ్రీ మాధవపెద్ది సత్యం, రచయితలు ఓగేటి అచ్యుతరామశాస్త్రి, పరాశరం గోపాలకృష్ణమూర్తి ప్రభృతులు కన్నుమూశారు.

ఒకనాటి 'కృష్ణాపత్రిక' పిరాట్ల వేంకటేశ్వర్లు గారి చేతిలో దినపత్రికగామారి ఢిల్లీలో జయంత్యుత్సవాలు జరుపుకోవటం విశేషం. గత కొద్దివారాలలో మూడు నాలుగు తెలుగుపత్రికలు ప్రారంభమైనాయి. కిన్నెర సంస్థవారు శ్రీ మద్దాళి సుబ్బారావుగారు రమణమహర్షి జీవితంపై రచించిన ఆంగ్ల గ్రంథాన్ని ఆవిష్కరించారు. అక్కిరాజు సుందరరామకృష్ణ 'అమ్మతోడు' అనే వ్యంగ్య పద్య గ్రంథం వ్రాసి సంచలనం సృష్టించారు.

లక్షలాది భక్తుల సమక్షంలో శ్రీ సత్యసాయిబాబా 75వ జన్మదినం పుట్టపర్తిలో చాలా పెద్ద ఎత్తున జరిగింది.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రెండు పత్రికలు ఆయనను అశ్లీల పదజాలంతో విమర్శిస్తూ వ్యాసాలు ప్రచురించారు. శబరిమలై, తిరుపతి రెండు ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రాలు. అయితే, భక్తుల సంఖ్య కోట్లకు చేరటంతో ఇవి వ్యాపారకేంద్ర లక్షణాలను సంతరించుకుంటున్నాయి.

టి.వి. చానెల్స్ దెబ్బకు సినీపరిశ్రమ బాగా దెబ్బతిన్నది. ప్రముఖ నటులు తెరమరుగై, కొందరు టీ.వి. సీరియల్స్‌తో సరిపెట్టుకుంటున్నారు.

తిరుప్పావై ప్రవచనాలు, జనవరిలో ధనుర్మాస సంప్రదాయకంగా శ్రీ టి.వి.కె. రాఘవన్ ప్రభృతులు 'ఆండాళ్ నిలయం' వంటి చోట్ల నిర్వహించారు. కృష్ణనామ సంవత్సర నూతన తెలుగు ఉగాది విశేషాలతో మళ్ళీ కలుసుకుందాం......

మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్, 2-2-647/132 సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ,హైదరాబాదు, 500 013, ఫోను: (040) 761 4668.
sivamudigonda@rediffmail.com

# నమోనమః శంకరపార్వతీభ్యాం

-చల్లా సత్యవతి, మాటవాన్, న్యూజెర్సీ

*(మహాశివరాత్రి, ఫిబవరి 21, 2001 సందర్భంగా)*

*" మృత్యుంజయాయ రుద్రాయ నీలకంఠాయ శాంభవే*
*అమృతేశాయ శర్వాయ మహాదేవాయతేనమః*
*సౌరాష్ట్రే సోమనాథంచ శ్రీశైలే మల్లికార్జునం*
*ఉజ్జయిన్యాం మహాకాళం ఓంకారమమరేశ్వరం*
*ప్రజ్వల్యాం వైద్యనాథంచ ఢాకిన్యాం భీమశంకరం*
*సేతుబంధేతు రామేశం నాగేశం దారుకావనే*
*వారణాశ్యాంతు విశ్వేశం త్ర్యంబకం గౌతమీ తటే*
*హిమాలయేతు కేదారం ఘృష్ణేశం చ విశాలకే*
*ద్వాదశైతాని నామాని ప్రాతరుత్థాయయః పఠేతీ*
*సర్వపాప విముక్తః సర్వసిద్ధిఫలం లభేతీ"*

ఈ ద్వాదశ జ్యోతిర్లింగ స్తోత్రము శివపురాణంలోనిది. భారతదేశం వివిధ వేషభాషలు అనేక ఆచారములు కలిగి ఉన్నప్పటికి ధార్మికపరంగా ఆసేతు హిమాచలం ఒక్కటేనన్న సత్యాన్ని మన ప్రాచీన ఋషులు వెల్లడించారు. కనుకనే కన్యాకుమారి నుండి కాశ్మీరం వరకు అనేక పవిత్ర దేవాలయాలు వెలసినవి.

*"శివంకరోతి శివః శంకరోతి శంకరః"* అని నిర్వచనము. శుభం కలిగించువాడు శివుడు. శ్రేయస్సును ఇచ్చువాడు శంకరుడు. మన వేదములు ఈయనను అగ్నిమూర్తిగా, సూర్యమూర్తిగా వర్ణించాయి. అంతేకాక విశ్వేశ్వరునిగా, మహాదేవునిగా, రుద్రునిగా స్తుతించాయి. ప్రకృతి దేవతను "ఉమ"గా భావించి సోమునిగాను అర్ధనారీశ్వరునిగాను రమణీయంగా వర్ణించి కీర్తించాయి. వారిని వాక్కు, అర్థముల వలె సతతం కలిసి వుండే ఆది దంపతులుగా భావించి, అనేక కవిపుంగవులు ప్రణతులర్పించారు. ఈ భావమునే కాళీదాసు మహాకవి చక్కటి శ్లోకరూపంలో విశదపరచారు.

*వాగర్థావివ సంపృక్తౌ వాగర్థ ప్రతి పద్యతే*
*జగతః పితరౌ వందే పార్వతీ పరమేశ్వరౌ.*

*"శివాయ విష్ణురూపాయ శివరూపాయ విష్ణవే"* అనేది మన సనాతన ధర్మం. శ్రీ శంకర భగవత్పాదుల వంటి వేదపారంగతులు శివకేశవుల అబేధాన్ని గ్రహించి. "శివానందలహరి" మొదలైన శివ స్తోత్రములు, "భజగోవిందం" వంటి గోవిందస్తుతులు కూడా రచించారు.

శ్రీశైలము, శ్రీకాళహస్తి దక్షారామముల మధ్య ప్రదేశము. త్రిలింగ దేశమనే నామముంది. క్రమంగా తెలుగు దేశంగా స్థిరపడింది.

ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రములలోని శ్రీశైలం తెలుగు వారికి చాలా ముఖ్యమైన దర్శనీయ క్షేత్రం. అందలి భ్రమరాంబికా మల్లికార్జునులు ఆంధ్రుల ఆరాధ్య దైవములు. "శ్రీశైలశిఖరం దృష్ట్వా పునర్జన్మ నవిద్యతే" అని నానుడి. శ్రీశైల శిఖరం చూసినంత మాత్రమే మోక్ష సిద్ధి కలుగుతుందని నమ్మకం. దట్టమైన వెదురు అడవులు, ఇతర వృక్ష సంపద కలిగిన శ్రీపర్వత ప్రాంతము ప్రకృతి సౌదర్యంతో నిండి, ఆశ్చర్యానందములను కలిగిస్తాయి.

ఆంధ్రదేశంలోని శ్రీకాళహస్తి దక్షిణ కాశిగా కీర్తింపబడినది. ఆపేరులోనే ఒక విశిష్టత ఉన్నది. శ్రీ (సాలెపురుగు) కాళ (సర్పము) హస్తి (ఏనుగు) తమతమ శక్త్యానుసారంగా శివుని అర్చించి, మోక్షము పొందినట్లు స్థల పురాణము వలన తెలుస్తుంది. గర్భగుడిలోని శివలింగముపై ఆ ముగ్గురు భక్తుల రూపములను చూడవచ్చును. శ్రీకృష్ణదేవరాయుని ఆస్థానకవి ధూర్జటి గొప్ప శివభక్తుడు. "కాళహస్తీశ్వర మహత్మ్యం" అనే కావ్యాన్ని, శ్రీకాళహస్తీశ్వర శతకమును రచించిన ప్రసిద్ధకవి.

పృధివి, అపః, తేజః, వాయుః ఆకాశములనే పంచభూతముల సంకేతములుగా మన దేశంలో వివిధ రాష్ట్రములలో శివలింగములు పతిష్ఠింపబడినవి. కాంచీనగరంలో పృథ్వీలింగము, జంబుకేశ్వరంలో ఆపోలింగము, అరుణాచలంలో తేజోలింగము, శ్రీకాళహస్తిలో వాయులింగము, చిదంబరంలో ఆకాశలింగము వెలిసినవి.

ఆకాశలింగం తమిళనాడులోని చిదంబర దేవాలయంలో నున్నది. ఈ ఆలయంలోని నటరాజు విగ్రహం మిక్కిలి సుందరమే కాక ఆ నాట్య భంగిమలో సృష్టి, స్థితి, లయముల సంకేతార్థములు గలవని శిల్పకళావేదులు చెబుతారు. సాయంసంధ్యాసమయాలలో దేదీప్యమానమైన జ్యోతులతో గంటల గంభీర ధ్వనులతో ప్రకాశించే మహాహారతి చూడదగినది. ఒకసారి చూసిన ఆ మంగళకర దృశ్యం మరువరాని దివ్యానుభూతిని కలిగిస్తుంది.

ఆంధ్రదేశపు శివాలయములలో పంచారామములు ముఖ్యమైనవి. సతీదేవి (పార్వతి) దక్షయజ్ఞవాటికలో అవమానాగ్నిలో దగ్ధమైన సందర్భంలో దక్ష ప్రజాపతిశిరస్సు నరకబడినదని, అది అయిదు వ్రక్కలై అయిదు చోట్ల పడినదనీ, అవియే పంచారామములనీ స్థలపురాణం వలన తెలుస్తున్నది. అవి ద్రాక్షారామము, అమరారామము, క్షీరారామము, కుమారారామము, భీమారామములుగా ప్రసిద్దిని పొందాయి.

మహేశ్వరుడు దేవ, దానవ, మానవులందరికీ పూజనీయుడు. ధనాధిపతి కుబేరుని మిత్రుడు. సాక్షాత్తు అన్నపూర్ణాదేవి ప్రాణేశ్వరుడు. ఐనను భిక్షాటన చేస్తూ, చర్మాలను ధరించి, స్మశానంలో నివసించిన మహావైరాగ్యమూర్తి, ఆది భిక్షువు.

అనేక పర్యాయములు దుర్మార్గులైన రాక్షసులకు విపరీతమైన వరములిచ్చి, లోకమునకు, తనకు కూడా ప్రమాదములు తెచ్చుకున్న భోళా శంకరుడు శివుడు. రావణాసురుడు, కుంభకర్ణుడు శివుని వరములచే గర్వించి ప్రజలను హింసించారు. భస్మాసురుడు తన వరప్రదాతయైన మహేశ్వరునే భస్మంచేయ సంకల్పించిన ఘనుడు!. ఈ విధమైన గాథల వలన భక్తవధీనుడైన శంకరుని ఉదార స్వభావం తెలుస్తుంది.

పరమేశ్వరుని గురించిన అనేక అద్భుతగాథలున్నవి. పూర్వము భగీరథ మహారాజు సురగంగను భూలోకంలోనికి తెచ్చే ప్రయత్నంలో శివుని గూర్చి ఘోర తపమాచరించగా, ఆతడు అనుగ్రహించి మహా వేగము గల గంగను తన జటాఝూటంలో బంధించి, క్రమంగా భూమిమీదకు కూడా ప్రవహింపచేసి, మహోపకారము చేసెను. అప్పటినుండి గంగాధరునిగా కీర్తింపబడెను. ఆ గంగావతరణము మాఘ బహుళ చతుర్దశినాడు జరిగినదనీ, ఆ పవిత్ర దినమే శివరాత్రిగా గుర్తిచబడినదనీ తెలుస్తున్నది.

దేవదానవులు క్షీరసాగరమధనం చేయగా అనేక అద్భుత ద్రవ్యములు లభించాయి. ఐరావతము, ఉచ్చైశ్రవం, కల్పవృక్షం వంటి మంగళకర వస్తువులు ఇంద్రాది దేవతలు గ్రహించారు. పాలకడలిలో ఆవిరవించిన లక్ష్మీదేవి వరమాలను స్వయంగా మాధవుని మెడలో వేసినది.. తరువాత భయంకరమైన హాలాహలం జనించగా సురాసురులు భయభ్రాంతులై శంకరుని ఆశ్రయించారు. ఆయన, అర్ధాంగి ఉమ వైపు సాభిప్రాయంగా చూడగా, ఆ సర్వమంగళ తన పతి సమర్థతనెరిగినదై చిరునవ్వుతో సమ్మతిని తెలియచేసినది. పరమ శివుడు దారుణ హాలాహలమును తన కంఠంలో బంధించి, ప్రజలను రక్షించి లోకోపకారము చేసిన మహానుభావుడు. అప్పటినుండి ఆతడు నీలకంఠునిగా గరళకంఠునిగా కీర్తింపబడెను.

..... (మిగతా 37 వ పేజీలో చూడండి)

## Matrimonials................................ Feb '01/Mar '01

**Address for correspondence when the advertisers request to send to an address:** 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.

**New Procudures for Advertising in Matrimonials:**
For immediate family ( like brothers, sisters, daughters and sons) of members of of good standing TFAS the matrimonial ad appears 3 consecutive times free of charge. A written request is needed for continuation for another set of three issues. For others, the ad donation is $10 per insert per issue.

**Coding: 1st ltr: Male/Female; Next two digits : Year, Next two : Month of first ad. Next three: ID; Next digit: No. of times.**

**F00101293:** Request proposals from well-settled Hindu professionals for my sister, 34/5'4"/charming, a computer consultant on H1 status. Please contact Dr. Rao Ivaturi, at (812) 299-8646 or email: ivaturi@excite.com

**F01021301:** Telugu Brahmin parents invite correspondence for their pretty daughter, 24 yrs. old, Masters degree, from US-raised professionals. Please send biodata and photo to lkvr@hotmail.com.

**M00111032**: Enquiries invited from American raised working brides for american raised/educated MBA groom, 33 yrs., 5'3" tall. Brides should be from the east coast in the US and need not speak any Indian language. Parents are Telugu/Kannada speaking. Call evenings at (508) 881-3968 EST to reach groom's parents

**M01021041:** Seeking alliance from fiar and good-looking Arya Vysya brid for a 26 yrs. old, 5'8", fiar Telugu speaking Arya Vysya software professional. did his engineering in information systems in India and working on H1B Visa for a reputed telecom company in New Jersey. pleasae contact: (732) 979-3825 or (732) 516-9162 or ssunku@hotmail.com

**M01021051:** Requests proposals from good looking vysya girl for a 25 yrs, 5'10", B.E. in Electronics, working as a programmer analyst in the United States. Please all (732) 967-0578 or gajulapalle@yahoo.com.

శంకర ..... (36వ పేజీ తరువాయి)

శివుని సర్వ వ్యాప్తిగను, విశ్వమతములలో శైవం ప్రాచీనముగను భావించుట వలన అనేక దేశములలో శైవమతం ప్రాచుర్యం పొందింది. నేపాలు, గ్రీసు, ఈజిప్టు, మెక్సికో మొదలగు వివిధ దేశములలో కూడా శివాలయములు నిర్మించి, వారి వారి సాంప్రదాయానుసారంగా పూజాదులు ఉత్సవములు జరుపుతున్నారు.

తెలుగునాట పిల్లల విధ్యాభ్యాసం శైవ సంప్రదాయానుసారంగానే జరుగుట ఆచారమైనది. గురువులు ప్రప్రథమంగా శిష్యునిచే "ఓం నమః శివాయ" అనే అక్షరములను దిద్దిస్తూ శివుడిని స్మరిస్తారు. వైదిక విధ్యా ప్రారంభమైన "ఉపనయనం" లోని కార్యక్రమములైన జింక చర్మం, దండ కమండలములు ధరింపజేయుట భిక్షాటనము మొదలైనవి శివుని సంకేతార్థములే. అంతేగాక వటునికి "ఉపనయనం" అనగా జ్ఞాననేత్రమనే మూడవ నేత్రమును తెరిపించి, గురువులు జ్ఞానోపదేశం చేస్తారు.

మహాశివరాత్రినాడు ఉపవశించి భక్తితో పంచాక్షరీ మంత్రమును జపిస్తూ మారేడు దళములతో అర్చించిన వారు శివ సాయుజ్యాన్ని జేరుతారని హైందవుల విశ్వాసం.

యశ్శివో నామ రూపాభ్యాం యాదేవీ సర్వమంగళా
తయోః స్మరణా న్నిత్యం సర్వతో జయమంగళం.

**The Telugu Fine Arts Society,Inc.**
(A TAX EXEMPT & NOT FOR PROFIT CORPORATION)
10 TAYLOR RUN, HOLMDEL, NJ 07733
(732) 957-0404
తెలుగు కళా సమితి

### MEMBERSHIP APPLICATION FORM

From__________ To__________ (New/Renewal)
(Month/Year) (Month/Year)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Maiden Last Name __________ Maiden First Name

CHILDREN/ DATE OF BIRTH __________ __________

ADDRESS: __________ Number Street Apartment No.
__________ City State/Zipcode

PHONE: __________ Home (Member) __________ Office (Member)
__________ E-Mail __________ Office Phone (Spouse)

OCCUPATION: __________ Member __________ Spouse

I do not have any objection to publish my name/spouse's name/children's names/ children's ages/dates of birth/address/phone number/e-mail number/my occupation/spouse's occupationin TFAS annual directory.
(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE: __________ DATE: __________

MEMBERSHIP DUES: ( ) LIFE US $150 ( ) ANNUAL US $35/Year
CANADIAN MEMBERS: ADD US$50 FOR LIFE AND US$10 FOR ANNUAL

Please make check payable to Telugu Fine Arts Society and mail it along with duly completed application form to: TFAS, C/O Mr. Thoga Viswam, 826 Inman Ave., Edison, NJ 08820

Children of members automatically become members of TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

### MOVED?

Telugu Jyothi is sent on US Bulk Mail which normally takes about 2-3 weeks before it reaches the addressee. *US post office do not redirect bulk mail.* When it is returned to us, it costs $0.50 each time. *Please send us your new address everytime you move promptly.*

Effective Date:__________

Name:__________

**New Adress**: Street:__________

City, State, Zip:__________

Phone & E -Mail:__________

**Old Address**: Street:__________

City, State, Zip:__________

Mail to: TFAS C/O Dr.Ramakrishna Seethala, 17 West Kincaid Dr. West Windsor, NJ 08550. Your cooperation is well appreciated

OFFICE HOURS BY APPOINTMENT

## SRINIVAS S. VASIREDDI, M.D.

***Diplomate American Board of Gastroenterology***

179 Main Street
Wood Bridge, New Jersey 07095
Tel: (732) 634-5442
Fax: (732) 634-5441

2080 Route 35
Holmdel, New Jersey, 07733
Tel: (732) 796-0025
Fax: (732) 796-0024

**Web:** http://www.MyDoctor.com/vasireddi

**ADMITTING and CONSULTATIVE Privileges at**

JFK, Bayshore, Raritan Bay Medical Center (Perth Amboy and Old Bridge), Rahway and Robert Wood Johnson University Hospitals.

## Dr. Bala Jonnalagadda, M.D., F.A.A.P

(Female Doctor)

**Experienced Board Certified Pediatrician**



***Friendly, Caring Service for Newborns, infants, Children, and Adolescents***

Services Include:

*Free Prenatal Consult* *Well Visits* *Immunizations* *Sick Visits*
*School Physicals* *Sports Physicals* *Travel Vaccines*

*DAY, EVENING, & SATURDAY APPOINTMENT AVAILABLE*
*WALK-INS WELCOME, 24-HOUR EMERGENCY COVERAGE*
*MOST INSURANCE PLANS/HMO/MEDICAID ACCEPTED*

**Location :** 330 Livingston Avenue, New Brunswick, NJ 08901
**Phone:** (732) 545-9878
**AMPLE PARKING AVAILABLE**

గురుర్దేవో మహేశ్వరః

# శ్రీ రాజా-లక్ష్మీ రజతోత్సవ పురస్కార గురుపూజోత్సవం

సభనిండా భక్తిభావం. సభాసదుల మనసులనిండా ఆధ్యాత్మిక సంరంభం. శ్రీ రాజా-లక్ష్మీ ఫౌండేషను తమ రజతోత్సవ పురస్కారం, శ్రీ రాజాగారి గురుదేవులు సద్గురు కందుకూరి శివానందమూర్తిగారికి పూజాసుమంగా సమర్పించబడిన సుముహూర్తం.

విశాఖ కళాభారతిలో జరిగిన గురుపూజోత్సవంలో సీగాట్ న్యూఢిల్లీ Vice President శ్రీ ఐ.జె.రావు, IRS మాటాడుతూ the inner voice of the foundation which utters without tongue అనే జస్టిస్ రామప్రసాద్‌గారి అభిప్రాయాన్ని తన మాటలలో ఆవిష్కరించారు.

సద్గురు శివానందమూర్తిగారి ప్రథమశిష్యులు డా. రాఘవేంద్రరావు మాటాడుతూ "He is an absolute reality and embodiment of peace and perseverance అని గురువుగారిని ప్రస్తుతిస్తూ Wimbledon Champion beaten by a school boy లా కాకుండా Raja garu should get a peaceful retirement అనే అసలు విషయాన్ని సభకు నివేదించారు.

డా. పప్పు వేణుగోపాలరావుగారు 'రాజా సంపదలన్నిటినీ మించిన సంపద గురుచరణం. ఈ రజతోత్సవ గురుపూజా మహోత్సవం శ్రీ రాజా-లక్ష్మీ ఫౌండేషను ప్రయాణాలలో ఒక మైలురాయి మాత్రమే. శ్రీ రాజా విరమించదలచుకుంటే వారి కుమారులమైన మేమంతా శ్రీ రాజా-లక్ష్మీ సంస్కృతీ మహాయజ్ఞాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తాం." సభనుండి హర్షధ్వానాలు, అభినందనలు.

ప్రొ. దేవేళ్ళ చిన్నికృష్ణయ్య: 'అజ్ఞానం పోగొట్టడమే గురులక్షణం. తరుణేందుశేఖరుని చరణాలను ఆశ్రయించిన శ్రీ రాజాగారికి సర్వశుభాలు జరుగుతాయి.'

విశాఖ పార్లమెంటు సభ్యులు శ్రీ ఎం.వి.వి.యస్ మూర్తి మాటాడుతూ, 'శివానందమూర్తి మహామనీషి, పరిపూర్ణవ్యక్తి. ప్రశాంతవదనంతో వారు పలికేమాటలు అందరికీ శిరోధార్యం. వారు మన ఉత్తరాంధ్రలోని శ్రీ కాకుళంలో పుట్టడం మనందరికీ గర్వకారణం.' అన్నారు. తమ ప్రసంగం ముగిస్తూ 'శ్రీ రాజా-లక్ష్మీ ఫౌండేషన్ ఉండాలి. ఉండితీరాలి. ఉంటుంది. శ్రీ శివానందమూర్తి ఆశీస్సులతోనే ఈ సంస్థ నడుస్తుంది. ఎవరూ సందేహించనక్కరలేదు.' అన్నారు.

ప్రొ. ఏ. ప్రసన్నకుమార్ ప్రసంగం ఆధ్యాత్మిక విషయాలను స్పృశిస్తూ సాగింది. గురుపదంలోని ఔన్నత్యం వివరించి, గురుశిష్యులు శ్రీ గురువుగారు రాజాగారికి గల బాంధవ్యం గురించి వివరించారు. " Every Andhra, every Telugu speaking man owes thanks to Raja' అన్నారు. 'This is the greatest moment in the life of Raja. This is sublime holy occasion' అంటూ త్యాగరాజకీర్తన ప్రస్తుతిస్తూ భగవంతుడిని మనం భరించగలమా? అని ప్రశ్నించారు. ఇది award presentation కాదు. award offering అంటూ "Raja cannot sign off. It will continue for ever." అని ముగించారు.

హిందూపత్రిక రీజనల్ మేనేజరు శ్రీ టి.ఏ. వేంకటేశ్వరన్ మాటాడుతూ " without Sanatana Dharma, there is no India. Without India there is no world. Guru is his own successor. We don't want any thing from him. We want him. అంటూ " For children of Raja, this is the most auspicious beginning' అని ముగించారు.

విశాఖ జిల్లా కలెక్టరు శ్రీ J.S.V. ప్రసాద్ I.A.S. మాటాడారు. ' Guru is divine soul. He gives love to everybody. వారు చూపించే moral values కొంతైనా మనం imbibe చేసుకోవాలి ' అన్నారు.

గురుపూజోత్సవానికి ముందు శ్రీ రాజా మాటాడుతూ 'ఇది పదార్చన. అవార్డుకాదు. నా తృప్తి. వారు అంగీకరించడంకన్నా నాకు వేరే భాగ్యం ఏదీలేదు. మీ అందరికీ నమస్కరిస్తూ సెలవు తీసుకుంటున్నాను."

అమెరికా న్యూజెర్సీ తెలుగు కళా సమితి ప్రతినిధి కుమారి వి. జ్యోతిష్మతి Dr. K.V. Rao - Dr. Jyothi Rao ల రెండువేల డాలర్ల పురస్కారం స్వీకరించడానికి గురువుగారిని అమెరికాకు రమ్మని ఆహ్వానిస్తూ "It is an honor and special privilege for our organization. We eagerly await your arrival " అంటూ తెలుగు కళాసమితి అధ్యక్షురాలు డా. కొచ్చెర్లకోట జనసీకృష్ణ లేఖను చదివి వినిపించారు.

ఈ సభలో శలాక రఘునాథశర్మగారి 'శివానందలహరి హంస' ఆవిష్కరించబడింది. అక్షయ పుణ్యలోక నివాసిని శ్రీ మహాలక్ష్మి స్మృత్యర్థం ఈ గ్రంథం గురుచరణాలకు సమర్పించబడింది.

ఆ తరువాత శ్రీ గురువుగారు ' శ్రీ రాజా ఒక మహోన్నతమైన ఆదర్శంతో ఒక సంస్థను ప్రారంభించి రెండు దశాబ్దాలకు పైగా నిర్వహించారు. ప్రేమకంటే బలవంతపెట్ట గలిగినంతటి శక్తి మరొకటిలేదు. కాబట్టి నేను ఈ పురస్కారానికి విధేయుడనై ఒప్పుకున్నాను. ప్రతి సన్మానం వెనుక శివానుగ్రహం ఉంటుంది. దానిని తిరస్కరించే అధికారం మనకుండదు. Fulfilment అంటే సంపూర్ణత్వసిద్ధి అని అర్థం. శ్రీ రాజాకు సంపూర్ణమైన మనశ్శాంతి, తృప్తికలగాలని ఈశ్వరుని ప్రార్థించడం నా కర్తవ్యంగా భావిస్తున్నాను. శ్రీ రాజాగారు నాపై చూపిన ప్రేమ, భక్తి, గౌరవము ఇవన్నీ కృతజ్ఞతతో స్వీకరించి, ఈ ధనం లక్ష రూపాయలు, నా వంతు పదహారువేలు కలిపి విశాఖ కళాభారతికి సమర్పిస్తున్నాను. ఇంక నేను ఎప్పుడైనా అమెరికా వెళ్ళగలను. కృతజ్ఞతతో వారందరినీ చూడగలను. తెలుగు కళాసమితి వారు సమ్మతిస్తే ఈ అవకాశం అమెరికా చూడాలనుకునే సంగీత విద్వాంసులకు అందించమని కోరుతాను. శ్రీ రాజా-లక్ష్మీ ఫౌండేషను కొనసాగేతీరుతుంది. జనవాక్యం కర్తవ్యం. ఇతోధికమైన కీర్తి ప్రతిష్ఠలతో, రమణయ్యరాజాగారి కీర్తీ, పుణ్యఫలమూ, వారి వంశానికి సంపూర్ణంగా లభిస్తాయనీ వారి సంస్థ భారతీయసంస్కృతికి అద్దంపట్టి శాశ్వతంగా నిలబడుతుందని నేను నమ్ముతున్నాను."

సభానంతరం రాజాగారి కుమారులు శ్రీ వేంకటరావు, శ్రీ కృష్ణారావు సభలో అభిమానుల దగ్గరకు వచ్చి రాజా-లక్ష్మీ ఫౌండేషను ఎప్పటిలాగానే కొనసాగుతుంది. మనందరం కలిసి పనిచేస్తాం అన్నారు.

శ్రీరాజా ప్రారంభించిన ఒక సంస్కృతీ మహాయజ్ఞం కొనసాగుతుందనీ, సంస్కృతీవైభవం ఇతోధికంగా విస్తరిస్తుందనీ విని అందరి మనసులలో తృప్తి కలిగింది.

....... దూసి ధర్మారావు. తెలుగు జ్యోతి ప్రత్యేక విలేఖరి.

---

If you judge people you have no time to love them.
Mother Teresa

Memory is the recepticle and sheat of knowledge.
Cicero

Poor is the person who has too little but poorest is the person who craves more.
L.A.Seneca

# LIVINGSTON PEDIATRICS

## RAMALAKSHMI YERRAMILLI
## M.D., F.A.A.P.

*Child HealthCare You Can Trust*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

345 Livingston Ave.
New Brunswick, NJ 08901
(732)-246-7171

77 Brunswick Woods Dr.
East Brunswick, NJ 08816
(732)-238-6644

**Affiliated with:**
St. Peter's University Hospital
Robert Wood Johnson University Hospital

Evening, Daytime and Weekend hours available in both offices for your convenience

Over 20 Healthcare Insurance Plans accepted

Multi lingual staff
(hindi, tamil, telugu and spanish)

## సేవాదృక్పథం:

ప్రపంచ తెలుగు సమాఖ్య నాలుగవ మహాసభలకోసం అమెరికానుండి 25-30 మంది తెలుగువాళ్ళు విశాఖనగరం వచ్చారు. న్యూయార్క్ నుండి డా. కలశపూడి శ్రీనివాసరావు, డా. వసుంధర దంపతులు, న్యూజెర్సీనుండి డా. కొచ్చెర్లకోట కృష్ణ, డా. జనని దంపతులు ఓ రోజు సాయంత్రం స్థానిక డాల్ఫిన్స్ హోటల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో డా. కలశపూడి శ్రీనివాసరావు గారు ప్రపంచ బ్యాంక్ ఇండియాలో అక్షరాస్యతా కార్యక్రమాలలో అమలుచేస్తున్న బొంబాయి నగరంలోని మాధవ చవాన్, మధుకర్, ఉషారాణిలు నిర్వహించే ప్రథమ్ సంస్థను గుర్తించిందని చెప్పారు. పల్లెలలో ఈ కార్యక్రమం అమలుమహానగరాల మురికివాడల అభివృద్ధికోసం హ్యూస్టన్ ప్రథమ్ ధనం సమకూరుస్తున్నట్టు తెలిపారు. శ్రీ యోగి పటేల్, డా. గుంటుపల్లి కల్పలతగారు పదిహేడు లక్షలరూపాయలనిచ్చారు. మనందరం కూడా చేయూతనిస్తే అది ముందుకుపడుతుంది అని కూడా చెప్పారు.

ప్రథమ్ స్వచ్ఛంద సంస్థద్వారా అమలయ్యే అక్షరాస్యతావ్యాప్తికోసం విజయనగరం జిల్లా గజపతినగరం మండలంలో 161 గ్రామాలను ప్రాథమికంగా ఎంపిక చేసినట్టు చెప్పారు. గజపతినగరం వైద్యులు డా. బి.ఎస్.ఆర్. మూర్తి తమ సేవాపథకాలను గురించి వివరించారు. జనాభా నియంత్రణ, అంధత్వనివారణ, కాన్సర్ పరిశోధన, పౌష్టికాహారం, బాలకార్మికుల సముద్ధరణ, విద్య, ఆరోగ్యం, అక్షరాస్యతకోసం అమలవుతున్న బాలసఖి ఉద్యమం, ఎయిడ్స్ నిరోధంవంటి రంగాలలో తాము స్థానిక లయన్స్ క్లబ్ వంటి సంస్థల ద్వారా సాగిస్తున్న కృషిని తెలిపారు. డా. గవరసాన సత్యనారాయణ ఇండియాలో నిర్మించిన కాన్సర్ హాస్పిటల్ గురించి వివరించారు.

ఈ సమావేశంలో న్యూజెర్సీ తెలుగు కళా సమితి అధ్యక్షురాలు డా. జనని అభిప్రాయాలనన్నింటినీ క్రోడీకరిస్తూ తమ అభిప్రాయాలను మేళవిస్తూ 'డా. కలశపూడి బొబ్బిలి ప్రాంతంవారు. డా. వసుంధరగారు, డా. కృష్ణగారు ఈ ప్రాంతంవారే. అందువలన వెనుకబడిన శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలను అభివృద్ధి చేయాలని మా కోరిక. పుట్టిపెరిగిన ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం ఒకరకంగా బాధ్యతకూడా. అందరమూ కలిసి పనిచేస్తే చెయ్యడమేమీ అసాధ్యంకాదు. ప్రథమ్ వాలంటీర్ల కృషిమాసి ఒక అభినందన చాలును. ఇందులో పాల్గొనడం ఒక రకంగా ఆత్మతృప్తినిస్తుంది.' అన్నారు. అమెరికానుండి తరచు వస్తున్న వైద్యనిపుణులతో మెడికల్ క్యాంప్‌లను నిర్వహించమని సలహానిచ్చారు. డా. కృష్ణ విందునేర్పాటు చేశారు.

ప్రపంచంలోని సంపన్నులు తమ సొంతప్రాంతాలను అభివృద్ధి చేయాలనుకోవడం గొప్ప విషయం. ఇందుకోసం ప్రపంచంలోని అన్ని వదాన్యసంస్థలను గుర్తించడం మరీ గొప్పవిషయం.

## కృతజ్ఞతా పరిమళం: - మాన్ - మాప్ అవార్డు

శ్రీ రాజా-లక్ష్మి ఫౌండేషన్ రజతోత్సవ సందర్భంగా నవంబరు 18 సాయంత్రం దసపల్లా త్రివేణీప్రాంగణంలో జరిగిన ఆత్మీయాభివాదన సభలో శ్రీ రాజాగారు గత 22 ఏళ్ళలో తమకు సహకరించిన మిత్రులందరికీ కృతజ్ఞత చెప్పడం ఆత్మీయతా స్ఫోరకంగా సాగింది. శ్రీ ఐ.జె.రావు ముఖ్యఅతిథి. ప్రొ. ప్రసన్నకుమార్, శ్రీ బియస్సార్ కృష్ణ, ప్రొ. దేవెళ్ళ చినికృష్ణయ్య, డా. పప్పు వేణుగోపాలరావు, శ్రీ దూసి ధర్మారావు ఫౌండేషన్ ఔన్నత్యాన్నీ, తమకుగల అనుబంధాన్ని బహుముఖాలుగా తెలియజేశారు. ఈ సందర్భంలో ఏటేటా బహుకరిస్తున్న మాన్-మాప్ పురస్కారం (యుఎస్సేలోని డా. ఎం.డి.ఎన్. రావు గారు తమ తలిదండ్రుల జ్ఞాపకార్థం ప్రారంభించిన మిత్తింటి అప్పలనరసయ్య, మిత్తింటి అన్నపూర్ణమ్మ అవార్డు) ప్రఖ్యాత మిమిక్రీ కళాకారులు శ్రీ ఆర్.కే. రావు (రావి కామేశ్వరరావు) గారికి బహుకరించబడింది. ఈ అవార్డు నగదు పురస్కారం పదివేలరూపాయలు, శాలువ, పూలదండ, సన్మానపత్రం శ్రీ ఆర్కేరావుగారు స్వీకరించారు. శ్రీ ప్రభాకర్ వ్యాఖ్యానంతో, శ్రీ రాజేష్ స్వాగతవచనాలతో, శ్రీ యుగేష్ వందనసమర్పణతో ఈ సభ ముగిసింది. మిమ్మల్నందరినీ ఇలా కలుసుకుని మీనుండి సెలవు తీసుకోవాలనుకుంటున్నాను అన్న రాజామాటలు సభ అంతరంగాన్ని ఆవిష్కరించాయి. ఏటేటా ఈ సభలకు నిండుదనాన్ని, తన పలకరింపులతో ఆప్యాయతని పంచిపెట్టే పవిత్రస్త్రీ మూర్తి శ్రీ రాజా-లక్ష్మి ఫౌండేషన్ సగభాగం శ్రీమతి మహలక్ష్మిగారు ఈ సభలో లేకపోవడం అందరి మనసులనూ ఆర్ద్రం చేసింది.

## రాజతరంగిణి:

శ్రీ రాజాలక్ష్మీ ఫౌండేషన్ రజతోత్సవ సందర్భంగా ప్రచురించబడ్డ రాజతరంగిణి పుస్తకాన్ని సీషెల్స్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీ రాజాగారి చిరకాల మిత్రులు, సీనియర్ జర్నలిస్టు, శ్రీ బియస్సార్ కృష్ణ గారిని ప్రపంచ తెలుగు సమాఖ్య విశాఖ మహాసభలు కోఆర్డినేటర్ శ్రీ వి. సీతారామయ్యగారి చేతులమీదుగా శ్రీ రాజాగారు సత్కరించారు. తె.క.స. అధ్యక్షురాలు డా. కొచ్చెర్లకోట జనని గారిని, ప్రముఖనటి శ్రీమతి రావి రాధాకుమారి చేతులమీదుగా సత్కరించారు. రజతోత్సవ జ్ఞాపికను తెలుగు కళాసమితి తరఫున శ్రీమతి జనని స్వీకరించారు. 'సౌమ్యత అనే ఒక్కమాట శ్రీ రాజాగారికి పర్యాయపదంగా చెప్పుకోవచ్చు. వారంటే అందుకే నాకు అమిత గౌరవం అన్నారు డా. కలశపూడి. డా. జనని మాటాడుతూ 'న్యూజెర్సీ తె.క.స. అభ్యున్నతికి డా. కేవి రావు, డా. జ్యోతీ రావు, చలికొండ, దామా వేంకయ్య, డా. కిడాంబి రఘునాథ్, డా. శ్రీనివాసరావు అమెరికాలో ఎలాంటివారో, ఆంధ్రదేశంలో శ్రీ పి.వి. రమణయ్య రాజాగారు ఒక్కరే అలాంటివారు. తెలుగు కళాసమితి వారి తరఫున కృతజ్ఞతతో ఈ జ్ఞాపికను స్వీకరిస్తున్నాను అన్నారు. ఈ సభలో అర్థశాస్త్రవేత్త ప్రొ. డి.ఎన్. రావు, విద్యావేత్త ప్రొ. ప్రసన్నకుమార్, పేరాల భరతశర్మ, పేరాల బాలమురళి, దూర్వాసుల దక్షిణామూర్తి, రావి ధర్మారావు, రంగారావు, రాంబాబులాంటి ఎందరో రాజా మిత్రులు పాల్గొన్నారు. శ్రీ రావి కొండలరావు కొన్ని హాస్యభరిత ప్రహసనాలను వివరించి అందర్నీ కడుపుబ్బ నవ్వించారు. శ్రీ బాటారామారావు 'కూర్చుండ మాయింట కురిసీలు లేవు' వంటి కరుణశ్రీ పద్యాలను కొన్నింటిని పాడారు . తీపిగా ఉండే పదార్థాలు వర్ణిస్తూ వాటన్నిటికన్నా 'తేనెకన్నా తీపి తెలుగు భాష' అని పద్యం చెప్పినవెంటనే రావికొండలరావు గారు లేచి "అందుకే తెలుగుంటే గొప్పకోపం. నేను డయాబెటిక్ ని" అన్న చమత్కారానికి సభ హాయిగా నవ్వుకుంది.

నివేదికలు: **దూసి ధర్మారావు**, తెలుగు కళాసమితి ప్రత్యేక విలేఖరి.

---

Large parts of virtue consists in good habits. Virtue is compliment of a good life. Virtue dwells in the heart but not in the tongue. Vice stings us in our pleasures. But virtue consoles us even in our pains.

Colten

# S. V. Tech Inc.

**SOFTWARE DEVELOPMENT & CONSULTING SERVICES**
**143-02 45 Avenue, Flushing, NY 11355-3536**
**Tel: (718) 886 4077 Fax: (718) 886-7007**
**E-mail: svt2001@aol.com**

♦ **Hiring Skilled & Experienced Software Consultants**
with more than one year Project experience in:

- Oracle/ SQL Server/ Solaris DBAs and NT Administrators.
- C ++/ VC ++, Oracle, PB and VB.
- Web Logic, Web Sphere, ATG Dynamo, and Cold Fusion.
- Java, EJB, CORBA, Beans, and JSP Servelets.
- XML, ASP, MTS, IIS, COM and DCOM.

♦ We also Conduct Review / Fresh up Classes for **Interview Preparation and Placement** in some of the Technologies above.
♦ Competitive compensation with broad range of benefits **Including in-house training and continuing education.**

♦ H 1B - Visa processing.
♦ H 1B transfers / conversion to H 1 B for the qualified.
♦ **Green card** processing for right candidates.
♦ Attractive referral fee.
♦ **Self-starters** may earn over 70% of the billing.

This is a two year-old growing company, established by Mr. Venkaiah Dama B.E. Hons., P.E., CLU, ChFC, Professional Engineer & Financial Consultant for over 30 years together with some highly qualified Software professionals in New York.

**Contact: 718-886-4077, e-mail: resume@svtechinc.com**

Looking for Part time Instructors.



Sekhar Vemparala MBA, CFP, ChFC, CLU


# American Express Financial Advisors Inc.

Personal Financial Advice offered in the area of:

1. Estate Planning
2. Asset Management
3. Tax Management

Call today to arrange for a complimentary consultation to discuss your situation.
*Financial advice for changing times.*

**Sekhar Vemparala MBA, CFP, ChFC, CLU**
61 South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652

**(800) 437-8526**

AMERICAN EXPRESS FINANCIAL ADVISORS

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

Member ASTA American Society of Travel Agents

**Phone: (973) 423-4444**
**Fax: (973) 423-4459**
**Email: shanthitravel@hotmail.com**

**Hyderabad Office Relocation**
U.S. Tours & Travels, Street No. 5, 2nd Floor
Himayatnagar, Hyderabad - 500 029, India
P: (040) 658-9002, F: 9112, email: ustt1@aol.com
Shashidhar Sirkonda, Managing Director

AUTHORIZED AGENT FOR AIR INDIA,
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY, COURTEOUS & FULLY COMPUTERIZED SERVICE

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**Hours**
Mon - Fri: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS Travel Agency Representative